WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం, జూన్ 9, 2025 | సంపుటి - 21 | సంచిక 263 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## 'ద అమెరికా పార్టీ'?

- ఎలన్ మస్క్ పార్టీ..
- ఎక్స్‌లో సూచన ప్రాయంగా వెల్లడి
- మస్క్.. మా దేశానికి రండి : రష్యా



TV3 CHANNEL

### ఏపీ ఈఏపీసెట్ ఫలితాల్లో సత్తా చాటిన తెలంగాణ విద్యార్థి..

### హైదరాబాద్‌కు చెందిన అనిరుధ్‌కు తొలి ర్యాంకు

2లో..



# నాలుగు క్వారీలు మూడు కంపెనీలు



## ఆరు కోట్ల దొంగ బ్యాంకు గ్యారెంటీలు • పకడ్బందీ కుంభకోణం

- టీజీఎండీసీ అధికారుల సహకారం
- పోలీసు విచారణ పైనా విమర్శలు
- కేటీఆర్ కోటరీ బందీగా రేవంత్ సొంత శాఖ !
- నినాదం పరిశోధనలో విస్తుపోయే నిజాలు

**గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలు, అక్రమాలకు సీఎం రేవంత్ రెడ్డి తన ఏడాదిన్నర పాలనలో దాదాపుగా చెక్ పెట్టారు.ఈ క్రమంలో ఆయన సొంత శాఖ టీజీఎండీసీ మాత్రం కొలిక్కి రావటంలేదు. మళ్లీ వస్తుందనే ధీమానో ఏమోగాని, మారిన ప్రభుత్వంపై సదరు శాఖలోని ఇద్దరు అధికారులకు ఇంకా ప్రేమ తగ్గటంలేదు. ప్రస్తుత ప్రభుత్వంలో వేతనాలు తీసుకుంటూ కేటీఆర్ కోటరీ కోసమే పనిచేస్తున్నారు.ఇటీవలి కొన్ని పరిణామాలు పై అంశానికి అద్దం పడుతున్నాయి.**







**హైదరాబాద్ బ్యూరో, జూన్ 08(నినాదం):**

వందల కోట్ల ప్రాజెక్టుల్లో దొంగ బ్యాంక్ గ్యారెంటీలు" అనే శీర్శికన రెండు రోజుల క్రితం నినాదం దినపత్రిక ప్రధాన సంచికలో ప్రచురితమైన కథనం కలకలం రేపింది. ఈ రాకెట్ కు చెందిన ముఠాలో ఈ కథనం కలవరం లేపగా,ఇంటలిజెన్స్ వర్గాలను ఒక్కసారిగా అలర్ట్ చేసింది. ఈ ముఠా పూర్తివివరాలపై అధికారులు కూపీలాగుతున్నట్లు తెలిసింది. పరిశోధనలో భాగంగా నినాదం కు అందిన తాజా అప్ డేట్స్ ఇలా ఉన్నాయి.

### జరిగింది ఇది..

పెద్దపల్లి జిల్లాలోని ఓ నాలుగు ఇసుక క్వారీలను గత ప్రభుత్వంలోని కెటీఆర్ కోటరీ ప్రముఖులు 2022 వ సంవత్సరంలో దక్కించుకున్నారు. అందుకు ఒక్కో క్వారీకి సుమారు రెండు కోట్ల రూపాయల చొప్పున మొత్తం రూ ఆరు కోట్ల విలువగల బ్యాంకు గ్యారెంటీలు టీజీఎండీసీకి ఇవ్వాల్సి ఉండగా,నఖిలీవి తయారు చేసి సమర్పించినట్లు తేలింది.తదనంతరం క్వారీలు మొదలై నడుస్తుండగా బండారం బయటపడింది. ఈ నేపథ్యంలో టీజీఎండీసీ అధికారులు చేసిన ఫిర్యాధు మేరకు స్థానిక సైఫాబాద్ ఠాణాలో ఆయా కంపెనీలపై పలు సెక్షన్ల కింద క్రిమినల్ కేసు నమోదైంది. ఇదిలా ఉండగా అసలు కాంట్రాక్టర్ల దగ్గర నుండి సబ్ కాంట్రాక్టు తీసుకున్న కొంతమంది ప్రముఖులు కేటీఆర్ అండదండలతో ఈ వ్యవహారాలన్నీ నడిపించినట్లు సమాచారం.

### టిజిఎండిసి లలిత కళలు..

ఇక్కడి వరకు అంతా బాగానే అనిపించినా కేటీఆర్ కోటరీకి చెందిన సదరు ఈ కంపెనీల బాధ్యులను కాపాడేందుకు ,టీజీఎండీసీ అధికారులు ప్రదర్శించిన లలితకళలు ఇప్పుడే అవి ష్పుతమవుతున్నాయి. ఇందులో భాగంగా ఠాణాలో ఓ ఫిర్యాధుచేసి చేతులుదులుపుకున్నారు. సదరు కేసులో మూడేళ్లుగా ఏ పురోగతీ లేకున్నా నోరు మెదపట్లేదు.

### చేయాల్సిందేంటి..

దొంగ బ్యాంకు గ్యారెంటీల బాగోతం బయటపడగానే నిబంధనల ప్రకారం పని ఆర్డర్లు తక్షణమే రద్దుచేసి ఆయా కంపెనీలను బ్లాక్ లిస్టులో పెట్టాలి. వారు ముందుగా చెల్లించిన డిపాజిట్లు సైతం జప్తుచేయాలి. దానికి భిన్నంగా సంబంధిత అధికారులు అక్రమార్కులకే అండగా నిలిచారు.దొంగలకు సరికొత్త సలహాలిచ్చి ఈ స్కామ్ లోని అసలు కోణం దిశ మార్చారు. వారి సేఫ్టీలో భాగంగా ఠాణాలో ఓ ఫిర్యాధుచేసి ఎఫ్ ఐ ఆర్ చేయించుకున్నారు. ఆపై సదరు కంపెనీల బాధ్యులతో మరో గ్యారెంటీ తెప్పించుకుని పనులు కొనసాగించుకునేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసారు. ఆ కంపెనీలు చెల్లించిన డిపాజిట్లు సైతం రిటర్న్ చేయించారు. అదీ చాలదన్నట్లుగా పెండింగ్ లో ఉన్న కోట్లాది రూపాయల బిల్లులు సైతం ఇప్పించటానికి రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. కాగా ఇక్కడ ఇంత తంతు జరుగుతున్నా ప్రభుత్వ నిఘా విభాగం ఏంచేస్తోందని పలువురు ప్రశ్నిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రక్షాళన యజ్ఞానికి యంత్రాంగమే తూట్లు పొడుస్తున్నారని వారు విచారం వ్యక్తం చేస్తున్నారు.

**ఇక ... ఆ నాలుగు క్వారీలకు చెందిన మూడు కంపనీల వివరాలు..**

**ఈ విషయంలో నమోదైన ఎఫ్ఐఆర్ లో నాన్ బెయిలబుల్ సెక్షన్లు ఉన్నా మూడేళ్లుగా నిందితులు అరెస్టుకాక పోవటం,దీంట్లో అసలు నేరస్తుల ప్రస్తావన ఇప్పటికీ గోప్యంగా ఉండటం మొదలగు నాటకీయ వ్యవహారాలు,ఎవరెవరికి ఎన్ని లక్షలు చేతులు మారాయి..? అనే మరిన్ని వివరాలు నినాదం తర్వాతి సంచికలో...!**



## తెలంగాణకు వర్ష సూచన

**హైదరాబాద్, (నినాదం):**

తెలంగాణలో నేడు, రేపు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. సోమవారం పలుచోట్ల ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది.

2లో..



## చెరువులో ఈతకు వెళ్లి ముగ్గురు చిన్నారులు మృతి

**అమరావతి, నినాదం:**

ఏపీలోని అల్లూరి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. చెరువులో ఈతకు వెళ్లిన ముగ్గురు చిన్నారులు మృతి చెందారు. జిల్లాలోని డుంబ్రిగూడ మండలం గుంటసీమ గ్రామానికి చెందిన ముగ్గురు ఆది bవారం ఉదయం చెరువులో ఈతకు వెళ్లారు. ప్రమాదవశాత్తు చెరువులో మునిగి ఊపిరాడక మృతి చెందారు.









## కొలువుదీరిన కొత్త మంత్రులు

- రాజ్‌భవన్‌లో ప్రమాణస్వీకారం చేసిన జి.వివేక్, అడ్లూరి లక్ష్మణ్ , వాకిటి శ్రీహరి
- కేబినెట్‌లో కొత్తగా ఇద్దరు ఎస్సీ, ఒక బీసీ
- డిప్యూటీ స్పీకర్‌గా రామచంద్రు నాయక్(ఎస్టీ)
- నలుగురు తొలిసారి శాసనసభ్యులే..

తెలంగాణ రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణపై 17 నెలలుగా కొనసాగుతున్న ఊహాగానాలకు తెర పడింది. కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో కొత్తగా ముగ్గురు మంత్రులు ప్రమాణస్వీకారం చేశారు. రాజ్ భవన్‌లో ఆదివారం నాడు జి.వివేక్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి ప్రమాణస్వీకారం చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వారితో ప్రమాణం చేయించారు. ప్రస్తుత మంత్రివర్గంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు 12 మంది మంత్రులుగా కొనసాగుతున్నారు. మరో ఆరు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. వీటిలో ముగ్గురిని భర్తీ చేశారు.

**హైదరాబాద్, జూన్ 08(నినాదం):**

మార్పు చేర్పులతో ఐదు బెర్తులు పూరించాలని తొలుత భావించినా, సామాజిక వర్గ సమీకరణాల నేపథ్యంలో ఇప్పుడు ముగ్గురి పేర్లకు ఆమోదం లభించినట్టు తెలిసింది. మంత్రివర్గ విస్తరణలో మొదట్నుంచి జి.వివేక్ వెంకటస్వామి పేరు వినిపిస్తూనే ఉంది. అయితే శనివారం ఉదయం అనూహ్యంగా శాసనసభాపతి గడ్డం ప్రసాద్ పేరు తెరపైకి వచ్చింది. వివేక్ కుటుంబం నుంచి ఇప్పటికే ముగ్గురికి పదవులు ఇవ్వడంతో మళ్లీ వారికే ఇస్తే ప్రజల్లోకి ప్రతికూల సంకేతాలు వెళ్తాయని పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షినటరాజన్ అభ్యంతరం వ్యక్తంచేసినట్టు తెలిసింది. దీంతో గడ్డం ప్రసాద్ పేరు తెరపైకి వచ్చింది. తనకు అవకాశం ఇవ్వకుంటే ప్రత్యామ్నాయం చూసుకోవాల్సి వస్తుందని వివేక్ హెచ్చరించినట్టు తెలిసింది. మీడియాతోపాటు ఆర్థికంగా బలంగా ఉన్న ఆయన కుటుంబాన్ని వదులుకోవడం ఇష్టంలేని అధిష్ఠానం మధ్యేమార్గంగా వివేక్‌కు స్పీకర్ పదవి ఆఫర్ చేసినట్టు సమాచారం. అయితే, తనకు మంత్రి పదవి తప్ప మరేమీ వద్దని ఆయన కరాఖండిగా చెప్పినట్టు తెలిసింది. దీంతో ఆయనే మంత్రి పదవిని ఖరారు చేశారు. బీసీ కోటాలో వాకిటి.. మాదిగ సామాజికవర్గం నుంచి అడ్లూరి లక్ష్మణ్ బీసీ సామాజిక వర్గం నుంచి ఒకరికి అవకాశం ఉన్న నేపథ్యంలో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దాదాపు ఖరారైనట్టు తెలిసింది. అసలైన మాదిగలకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని మాదిగ సామాజిక వర్గం ఎమ్మెల్యేలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే.

▸▸తరువాయి 2లో..

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కన్నుమూత



- ఈ నెల 5న తీవ్రమైన ఛాతి నొప్పితో ఆస్పత్రిలో చేరిక
- ఆదివారం ఉదయం మృతి
- మాగంటి పార్థివదేహానికి కేసీఆర్ నివాళులు
- ఉద్వేగానికి లోనైన బీఆర్ఎస్ అధినేత

**హైదరాబాద్, నినాదం:**

జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కన్నుమూశారు. గత కొన్ని రోలుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆదివారం ఉదయం 5.45 నిమిషాలకు తుదిశ్వాస విడిచారు. గురువారం సాయంత్రం (ఈ నెల 5న) తీవ్రమైన ఛాతీనొప్పితో బాధపడిన గోపీనాథ్‌ను కుటుంబ సభ్యులు గచ్చిబౌలిలోని ఏఐజీ దవాఖానకు తరలించారు.

2లో..



## కేబినెట్ విస్తరణతో కాంగ్రెస్‌కు కొత్త తలనొప్పి

### అసంతృప్తిలో ఆశావాహులు

**హైదరాబాద్, నినాదం:**

కేబినెట్ విస్తరణ తెలంగాణ కాంగ్రెస్‌కు మరో తలనొప్పి తెచ్చింది. మంత్రి పదవి దక్కిన వాళ్లు ఆనందం వ్యక్తం చేస్తుండగా.. పదవి ఆశించి భంగపడ్డ నేతలు అలకపూనారు.



2లో..



### మేడిగడ్డ బ్యారేజీలో గల్లంతైనవిద్యార్థుల మృతదేహాలు లభ్యం

- ప్రాణాలు తీసిన ఈత
- ఐదు కుటుంబాలకు తీరని దుఃఖం
- రెండు మండలాల్లో విషాదఛాయలు

3

### అనంతపురం విద్యార్థిని తన్మయి మర్డర్ మిస్టరీ

**అమరావతి, నినాదం :**

ఇంటర్ విద్యార్థిని తన్మయి మర్డర్ మిస్టరీ అనంతపురంలో సంచలనం రేకెత్తించింది. ఈ కేసుకు సంబంధించి సిఐ రాజేంద్రనాథ్ యాధవ్ పలు వివరాలు అందించారు.

02

### 2026లో తమిళనాట బీజేపీ గెలుపు తథ్యం

బీజేపీ కార్యకర్తలతో మధురైలో జరిగిన సమావేశంలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా

చెన్నై: వచ్చే ఏడాది జరిగే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని కూటమి విజయం సాధించడం తథ్యమని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు.

02



# 2026లో తమిళనాట బీజేపీ గెలుపు తథ్యం



చెన్నై: వచ్చే ఏడాది జరిగే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని కూటమి విజయం సాధించడం తథ్యమని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. అవినీతి డీఎంకే పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారని చెప్పారు. తమిళనాడులోనే కాకుండా పశ్చిమబెంగాల్‌లో కూడా బీజేపీ సత్తా చాటుతుందన్నారు. తమిళనాడు బీజేపీ రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి కార్యకర్తలతో మధురైలో ఆదివారంనాడు జరిగిన సమావేశంలో అమిత్‌షా ప్రసంగించారు.

**మోదీ నిధులు ప్రజలకు చేరడం లేదు**

అధికార డీఎంకే అవినీతి, ప్రభుత్వ వైఫల్యాలను అమిత్‌షా విమర్శలు గుప్పిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 10 శాతం హామీలను కూడా అమలు చేయలేదని అన్నారు. ఎన్ని వాగ్దానాలు అమలు చేసారో జాబితా ఇవ్వాలని ముఖ్యమంత్రి స్టాలిన్‌ను సవాలు చేసారు. తమిళంలో ఇంజనీరింగ్ విద్యతో సహా హైయర్ ఎడ్యుకేషన్‌ను పట్టించుకోవడం లేదన్నారు. కల్తీ మద్యం మరణాల నుంచి టీఏఎస్ఎంఏసీలో రూ.39,000 కోట్ల స్కామ్ వరకూ డీఎంకే 100 శాతం విఫల ప్రభుత్వంగా నిలిచిందని ఆరోపించారు. స్టాలిన్ ప్రభుత్వం కేంద్ర నిధులను దుర్వినియోగం చేసిందని, కీలకమైన అభివృద్ధి పథకాలను అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. మోదీ నిధులు తమిళనాడు ప్రజలకు చేరడం లేదని, వాటిని డీఎంకే దారిమళ్లిస్తోందని ఆరోపించారు. రాబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు బీజేపీ కార్యకర్తలందరికీ చాలా కీలకమని, ప్రతి ఒక్కరూ చేతులు పైకెత్తి విజయ సంకల్పం చేయాలని అమిత్‌షా ఉత్తేజపరిచారు. బీజేపీ ఇటీవల సాధించిన విజయాలను ప్రస్తావిస్తూ, ఒడిశాలో గెలిచామని, హర్యానాలో అధికారాన్ని నిలుపుకొన్నామని, 26 ఏళ్ల తర్వాత ఢిల్లీలో తిరిగి అధికారంలోకి వచ్చామని చెప్పారు. జనాభా ఆధారిత నియోజకవర్గాల పునర్విభజన వల్ల తమిళనాడుకు పార్లమెంటులో ప్రాతినిధ్యం తగ్గిపోతుందంటూ డీఎంకే ఆందోళనపై మాత్రం అమిత్‌షా ఎలాంటి ప్రస్తావన చేయలేదు.

## కొలువుదీరిన కొత్త మంత్రులు

ప్రస్తుతం మాదిగ సామాజిక వర్గం నుంచి దామోదర రాజనర్సింహ మంత్రి వర్గంలో ఉన్నారు. మాదిగ ఎమ్మెల్యేలంతా శనివారం మరోసారి సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. మీనాక్షి నటరాజన్‌తోనూ మాట్లాడినట్టు తెలిసింది. నాలుగో బెర్తు నింపితే కచ్చితంగా మాదిగలకు అవకాశం ఇస్తామని వారు హామీ ఇచ్చినట్టు తెలిసింది. ఈ క్రమంలోనే ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కు మంత్రివర్గంలో స్థానం కల్పించారు.

## కేబినెట్ విస్తరణతో కాంగ్రెస్‌కు కొత్త తలనొప్పి..

**హైదరాబాద్, నినాదం:**

కేబినెట్ విస్తరణ తెలంగాణ కాంగ్రెస్‌కు మరో తలనొప్పి తెచ్చింది. మంత్రి పదవి దక్కిన వాళ్లు ఆనందం వ్యక్తం చేస్తుండగా.. పదవి ఆశించి భంగపడ్డ నేతలు అలకపూనారు. దీంతో వారిని బుజ్జగించేందుకు హైకమాండ్ సిద్ధమైంది. నిజామాబాద్ జిల్లాకు చెందిన సీనియర్ నేత, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్‌లు తమకు తప్పకుండా మంత్రి పదవి వస్తుందని ఆశించారు. మొదట్నుంచి వచ్చిన ఊహాగానాల్లోనూ వీరి పేర్లే ప్రముఖంగా వినిపించాయి. కానీ చివరకు అనూహ్యంగా కాంగ్రెస్ అధిష్టానం వారికి మొండి చేయి చూపింది. దీంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. ఈ క్రమంలో వారిని బుజ్జగించేందుకు హైకమాండ్ సిద్ధమైంది. మంత్రివర్గంలో తనకు స్థానం లభించకపోవడంతో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సుదర్శన్ రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం ఆయన నివాసానికి ఏఐసీసీ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ అనిల్ యాదవ్ వెళ్లారు. ఆయనతో సంప్రదింపులు జరిపారు.




## అనంతపురం విద్యార్థిని తన్మయి మర్డర్ మిస్టరీ

విద్యార్థిని కనపడటం లేదని బుధవారం 4వ తేదీన ఆమె తల్లితండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారని తెలిపారు. అదే రోజు మిస్సింగ్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని అన్నారు. విద్యార్థిని మంగళవారం (ఈనెల 3న) ఒక యువకుడితో రాత్రి 9 గంటల సమయంలో బైక్ పై వెళ్లినట్లు ఆధారాలు సేకరించామని చెప్పారు. అనుమానితున్ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామని, విద్యార్థినికి ముగ్గురు యువకులతో పరిచయం ఉన్నట్లు సమాచారం ఉందని సీఐ చెప్పారు. మరో ఇద్దరి కోసం గాలిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థినిని మంగళవారం రాత్రి కూడేరు లిమిట్స్‌లోని మణిపాల్ స్కూల్ వెనుక బీర్ బాటిల్‌తో తల పగలగొట్టి హత్య చేశారని సీఐ వెల్లడించారు. విద్యార్థిని హత్య ఒకరే చేశారా లేక ఎంతమంది ఉన్నారన్నది విచారణ పూర్తి అయిన తరువాత తెలుస్తుందని సీఐ చెప్పారు.

## రాజీవ్ స్వగృహ ఫ్లాట్ల వేలం

హైదరాబాద్ : రాష్ట్రంలో రాజీవ్ స్వగృహ హౌసింగ్ బోర్డు ఫ్లాట్లు–, స్థలాలు విక్రయంపై సర్కారు ప్రత్యేక దృష్టి సారించింది. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి అవసరమైన నిధుల సమీకరణలో భాగంగా పలు ప్రాంతాల్లో ఉన్న ఖాళీ స్థలాలు, ఫ్లాట్లు బహిరంగ వేలం వేయాలని హౌసింగ్ బోర్డు, రాజీవ్ స్వగృహ సంస్థలు నిర్ణయించాయి. ఇందుకు సంబంధించి గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాశ్, హౌసింగ్ బోర్డు కమిషనర్ వీపీ గౌతం సిద్ధం చేసిన ప్రతిపాదనలకు వనరుల సమీకరణపై ఏర్పాటైన మంత్రి వర్గ ఉపసంఘం ఆమోదం తెలిపింది. ఈనెల 20వ తేదీ నాటికి ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేయాలని, అందుకు తగ్గ ఏర్పాట్లు–చేయాలని నిర్ణయం తీసుకున్నారు. రాజీవ్ స్వగృహ ఆధ్వర్యంలో పలు జిల్లాల్లోని 11 ప్రాంతాల్లో ఇప్పటికే పూర్తయి, పాక్షికంగా పూర్తయిన అపార్ట్‌మెంట్ల ఫ్లాట్లతో పాటు, ఓపెన్ ప్లాట్లు, హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో నాలుగు ప్రాంతాల్లోని ఓపెన్ ప్లాట్లు–, ఖాళీ స్థలాలు బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నారు. ఎటువంటి వివాదాలు లేని భూములు, మంచి అందుబాటులో ఉండే సరసమైన ధరలతో నిర్మించిన అపార్ట్‌మెంట్లు–, ఫ్లాట్లు–కొనుగోలు చేసుకునేందుకు ఆసక్తి ఉన్నవారు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని గృహ నిర్మాణ సంస్థ కమిషనర్ గౌతం విజ్ఞప్తి చేశారు.

## బీహార్ ఎన్నికల్లో పోటీ చేస్తా: చిరాగ్

న్యూఢిల్లీ: ఈ ఏడాది చివర్లో జరుగనున్న బీహార్ ఆసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనున్నట్టు వస్తున్న ఊహాగానాలకు కేంద్ర మంత్రి, లోక్ జనశక్తి పార్టీ (రామ్‌విలాస్) చీఫ్ చిరాగ్ పాశ్వాన్ తెరదించారు. బీహార్ ఎన్నికల్లో తాను పోటీ చేస్తున్నట్టు ప్రకటించారు. 'బీహార్ ఎన్నికల్లో నేను పోటీ చేస్తున్నాను. నేను రామ్ విలాస్ పాశ్వాన్ కుమారుడిని. ఆయన కలలను సాకారం చేసేందుకు పాటుపడతాను. బీహార్, బీహార్ ప్రజల అభివృద్ధికే నా తొలి ప్రాధాన్యం' అని చిరాగ్ పాశ్వాన్ తెలిపారు. ఎక్కడ్నించి పోటీ చేయాలనేది ప్రజలే నిర్ణయిస్తారని, ఏ రాజకీయ నిర్ణయం తీసుకున్నా అది రాష్ట్రం, రాష్ట్ర ప్రజలను దృష్టిపెట్టుకునే తీసుకుంటానని చెప్పారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే భారీ విజయం సాధించేందుకు తమ పార్టీ కృషి చేస్తుందని పాశ్వాన్ తెలిపారు. కేంద్ర రాజకీయాల్లో కొనసాగడంపై మాట్లాడుతూ, ఎక్కువ కాలం కేంద్ర రాజకీయాల్లో కొనసాగుతానని తాను అనుకోవడం లేదని స్పష్టం చేశారు.

## ఈవెంట్ మేం నిర్వహించలేదు, నన్ను ఆహ్వానించారు: సిద్ధరామయ్య

బెంగళూరు: చిన్నస్వామి స్టేడియం వద్ద జూన్ 4న జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతిచెందిన ఘటనపై ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆదివారంనాడు మీడియాతో మాట్లాడారు. తనను ఈవెంట్‌కు ఆహ్వానించడం వల్లే వెళ్లానని, గవర్నర్ కూడా ఈ ఈవెంట్‌కు వస్తున్నట్టు వారు తెలియజేశారని అన్నారు. 'కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ (కేఎస్‌సీఏ) కార్యదర్శి, కోశాధికారి నన్ను కలిసి ఈవెంట్‌కు రావాలని ఆహ్వానించారు. ఈ ఫంక్షన్‌ను మేము నిర్వహించలేదు, కేఎస్‌సీఏనే నిర్వహించింది. ఈ ఈవెంట్‌కు గవర్నర్ కూడా వస్తున్నట్టు వారు తెలియజేశారు. అందుకే వెళ్లాను' అని సీఎం తెలిపారు. కాగా, రాష్ట్ర పోలీసులు స్టేడియం వద్ద తగిన ఏర్పాట్లు చేయకపోవడం వల్లే తొక్కిసలాట జరిగిందని విమర్శలు రావడంతో సిటీ పోలీస్ చీఫ్ సహా ఆశాఖలోని పలువురు ఉన్నతాదికారులను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఈ ఘటనపై దర్యాప్తు చేయాల్సిందిగా సిట్‌ను ఆదేశించింది. దీనికి ముందు హైకోర్టు రిటైర్డ్ జడ్జి మైఖేల్ కన్హాతో దర్యాప్తునకు ఏకసభ్య కమిషన్‌ను కూడా నియమించింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) మార్కెటింగ్ హెడ్, డీఎన్ఏ ఈవెంట్ మేనేజిమెంట్ కంపెనీ స్టాఫర్స్ సహా నలుగురిని గత శుక్రవారంనాడు అరెస్టు చేయగా 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీకి కోర్టు ఆదేశించింది.



## తెలుగు కళా సమితి ఒమన్ ఆధ్వర్యంలో మస్కట్ సంగీత స్వరాలు

మస్కట్: తెలుగు కళా సమితి ఒమన్ ఆధ్వర్యంలో, ఇండియన్ సోషల్ క్లబ్ (ISC) తెలుగు వింగ్ నిర్వహించిన 'మస్కట్ సంగీత స్వరాలు – ఎ మెగా మ్యూజికల్ అండ్ మ్యాజికల్ కచేరీ' కార్యక్రమం మే 31న బావ్‌షర్‌లోని సీబీఎఫ్ఎస్ కళాశాలలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి భారత రాయబారి గౌరవనీయులు హెచ్.ఇ.జి.వి. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. సినీ గాయకులు దీపు, లిప్సిక, కిరణ్ తమ గానంతో ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేయగా, ప్రముఖ మెజీషియన్ బి.ఎస్. రెడ్డి తన మ్యాజిక్ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి సుమారు 1000 మంది తెలుగు అభిమానులు హాజరై విజయవంతం చేశారు. తెలుగు వింగ్ కమిటీ సభ్యులు చిన్నారావు (కన్వీనర్), రాజశేఖర్ సూరపనేని (కో–కన్వీనర్), పవన్ ట్రెజరర్, అనిల్ జాయింట్ ట్రెజరర్, రాణి, చైతన్య, హరి, సంధ్య, అరుణ్, శ్రీకాంత్ ఈ కార్యక్రమం విజయవంతానికి కృషి చేశారు.




## మృగశిరకార్తెలో చేప మందును పంపిణీ

హైదరాబాద్ : బత్తిన సోదరుల ఆధ్వర్యంలో చేప మందును పంపిణీ మృగశిరకార్తె సందర్భంగా ఏటా కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఉదయం తొమ్మిది గంటల నుంచి చేప ప్రసాదాన్ని పంపిణీ చేసేందుకు 32 కౌంటర్లను ఏర్పాటు చేశారు. మృగశిర కార్తె సందర్భంగా ఉబ్బసం వ్యాధిగ్రస్తుల కోసం ప్రతి యేటా బత్తిని కుటుంబం ఆధ్వర్యంలో నిర్వహించే చేప మందు పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల 8, 9 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించేందుకు జిహెచ్ఎంసి, మత్యశాఖ, ఆర్ అండ్ బి, వాటర్ వర్క్, విద్యుత్, పోలీస్, ట్రాఫిక్, రెవెన్యూ తదితర శాఖ ల అధికారులు సమన్వయంతో చేప మందు కోసం వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు– పూర్తిచేశారు. చేపమందు కోసం వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చే అస్తమా రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. చేప మందు కోసం లక్షలాది గా తరలివచ్చే అవకాశం ఉన్నందున లా అండ్ ఆర్డర్ పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. చేప మందు పంపిణీ కోసం లక్షన్నర చేప పిల్లలను అందుబాటులో ఉంచనున్నట్లు– మత్యశాఖ అధికారులు పేర్కొన్నారు.అయితే, ఐదు లక్షల మంది చేపమందు చేసుకునేందుకు రావచ్చని, ఇందుకోసం అవసరమైన ఏర్పాట్లు– చేస్తున్నట్లు– బత్తిన సోదరులు,అధికారవర్గాలు పేర్కొంటున్నారు. వందలాది మంది ఉత్తర భారతీయులు చేప మందు కోసం 2 రోజుల ముందుగానే ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు చేరుకుని, చేపమందు కోసం ఏర్పాటు– చేసిన షెడ్లలో సేద తీరుతున్నారు. దీంతో వివిధ స్వచ్ఛంధ సంస్థలు ఇతర రాష్ట్రాల నుండి చేప మందు కోసం ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు తరలివచ్చిన అస్తమా రోగులు, వారి సహాయకులకు భోజన సదుపాయం కల్పిస్తున్నాయి. మొత్తం 32 కౌంటర్ల ద్వారా చేపమందు పంపిణీకి సన్నాహాలు చేస్తుండగా, మహిళలు, పురుషులకు వేర్వేరుగా క్యూ లైన్‌లు ఏర్పాటు– చేసి, వృద్దులు, వికలాంగులు, చిన్నారులతో పాటు– విఐపిలకు ప్రత్యేక కౌంటర్ల ద్వారా చేపమందు పంపిణీకి ఏర్పాట్లు– చేస్తున్నారు. చేపమందు పంపిణీ సందర్భంగా ప్రజల సౌకర్యార్థం మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు– చేయడంతో పాటు– పారిశుద్ధ నిర్వహణ కోసం 3 షిఫ్టుల్లో 300 మంది పారిశుద్ధ సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి షిఫ్టుకు 100 మంది పారిశుద్ధ సిబ్బందితో నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించనుండగా, జల మండలి అ ధికారులు లక్షలాది మంచినీటి ప్యాకెట్ల పంపిణీ కోసం ఏర్పాట్లు– చేశారు. అన్ని ప్రధాన ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సులను నడిపేందుకు ఆర్టీసీ అధికారులు చర్యలు చేపట్టారు.




## 'ద అమెరికా పార్టీ'?

వాషింగ్టన్ :

అమెరికా అధ్యక్షుడు ట్రంప్, టెస్లా అధినేత, ప్రపంచ బిలియనీర్ ఎలాన్ మస్క్ మధ్య తీవ్ర విభేదాలు చోటుచేసుకుని మిత్రులిద్దరూ శత్రువులుగా మారిన క్రమంలో మస్క్ కొత్త పార్టీకి శ్రీకారం చుడతారనే ప్రచారం జరుగుతున్నది. ఇదే విషయాన్ని మస్క్ 'ద అమెరికా పార్టీ' అనే పార్టీ ఏర్పాటు గురించి ఎక్స్‌లో సూచనప్రాయంగా వెల్లడించారు. దీనిపై ఆయన ఇప్పటికే సామాజిక మాధ్యమంలో అభిప్రాయ సేకరణ కూడా జరిపారు. దీంతో ఈ మిలియనీర్ కొత్త పార్టీ పెట్టడం ఖాయమన్న ప్రచారం జోరుగా సాగుతున్నది.

**మస్క్.. మా దేశానికి రండి**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో తీవ్ర విభేదాలు ఏర్పడిన క్రమంలో ఎలాన్ మస్క్‌కు రష్యా ఒక ఆఫర్ ఇచ్చింది. కావాలనుకుంటే మస్క్ తమ దేశంలో రాజకీయ ఆశ్రయం పొందవచ్చునని రష్యన్ చట్టసభ సభ్యుడు, అంతర్జాతీయ వ్యవహారాలపై స్టేట్ డుమా కమిటీ (రష్యన్ ఫెడరేషన్ కమ్యూనిస్ట్ పార్టీ( మొదటి డిప్యూటీ చైర్మన్ డిమిత్రి నోవికోవ్ ఆహ్వానించారని రష్యాన్ వార్తా సంస్థ టాస్ వెల్లడించింది.

## ఏపీ ఈఏపీసెట్ ఫలితాల్లో సత్తా చాటిన తెలంగాణ విద్యార్థి

హైదరాబాద్, నినాదం:

ఏపీ ఈఏపీసెట్ ఫలితాల్లో తెలంగాణ విద్యార్థి సత్తా చాటాడు. ఇంజినీరింగ్ విభాగంలో హైదరాబాద్‌లోని వనస్థలిపురం విద్యార్థి అనిరుధ్ రెడ్డి తొలి ర్యాంకు సాధించాడు. ఇక శ్రీకాళహస్తి విద్యార్థి భానుచరణ్ రెడ్డి రెండో ర్యాంకు.. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన విద్యార్థి యశ్వంత్ మూడో ర్యాంక్ సాధించారు. నంద్యాల జిల్లా విద్యార్థి రామ్‌చరణ్ రెడ్డికి నాలుగో ర్యాంకు, అనంతపురం విద్యార్థి నితిన్‌కు ఐదో ర్యాంకు వచ్చాయి. ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఏపీ ఈఏపీసెట్ ఫలితాలను జేఎన్‌టీయూ కాకినాడ వీసీ ఆచార్య సీఎస్ఆర్‌కే ప్రసాద్ ఆదివారం సాయంత్రం విడుదల చేశారు. జేఎన్‌టీయూ కాకినాడ ఆధ్వర్యంలో మే 19వ తేదీ నుంచి 27వ తేదీ వరకు ఈఏపీసెట్ పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షలు నిర్వహించిన కేవలం 12 రోజుల్లోనే ఫలితాలను విడుదల చేయడం విశేషం. కాగా ఈ పరీక్షల్లో ఇంజినీరింగ్ విభాగంలో 1.89 లక్షల మంది ఉత్తీర్ణత సాధించారు. అగ్రి, ఫార్మసీ విభాగంలో 67,761 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఈ ఫలితాలను https://cets.apsche.ap.gov.in/EAPCET వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చు.

## చెరువులో ఈతకు వెళ్లి ముగ్గురు చిన్నారులు మృతి

మృతులు కొర్ర సుశాంత్, కోతంగి పంచాయతీ బిల్లాపుట్ గ్రామానికి చెందిన గుంట భానుతేజ, సాయికిరణ్‌గా గుర్తించారు. సాయికిరణ్ వేసవి సెలవుల కారణంగా వారం క్రితం మేనమామ ఇంటికి రాగా ఈ దుర్ఘటన జరిగింది. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

## తెలంగాణకు వర్ష సూచన

మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వానలు కురిసే సూచనలున్నాయని తెలిపింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, వనపర్తి, జోగులాంబ, వరంగల్‌తో పాటు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయని టీజీడీపీఎస్ పేర్కొంది.



# బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కన్నుమూత



అప్పటి నుంచి హాస్పిటల్‌లోనే చికిత్స పొందుతున్నారు. కార్డియాక్ అరెస్టు కావడం.. సీపీఆర్‌తో తిరిగి గుండె కొట్టుకోవడంతోపాటు నాడి సాధారణ స్థితికి వచ్చినా.. అపస్మారక స్థితి నుంచి ఆయన బయటపడలేదు. పరిస్థితి విషమించడంతో ఆదివారం ఉదయం కన్నుమూశారు. గోపీనాథ్‌కు భార్య సునీత, కుమారుడు వాత్సల్యానాథ్, కుమార్తె అక్షరనాగ ఉన్నారు.

### మూడుసార్లు ఎమ్మెల్యేగా..

మాగంటి గోపీనాథ్ 1963 జూన్ 2న హైదరాబాద్‌లోని హైదర్‌గూడలో జన్మించారు. 1980లో వెంకటేశ్వర ట్యుటోరియల్స్ నుంచి ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. 1983లో ఉస్మానియా యూనివర్సిటీలో బీఏ పూర్తిచేశారు. 2014, 2018, 2023 శాసనసభ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి వరుసగా గెలుపొందారు. 1985 నుంచి 1992 వరకు తెలుగు యవత అధ్యక్షుడిగా పనిచేసిన మాగంటి 2014 ఎన్నికల్లో టీడీపీ తరపున బరిలోకి దిగారు. తన సమీప మజ్లిస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌పై 9 వేలకుపైగా ఓట్ల ఆధిక్యంతో తొలిసారే విజయాన్ని రుచిచూశారు. ఆ తర్వాత బీఆర్ఎస్‌లో చేరి 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పీ విష్ణువర్ధన్‌రెడ్డిపై విజయం సాధించారు. గత ఎన్నికల్లోనూ మరోసారి జూబ్లీహిల్స్ నుంచే పోటీచేసి కాంగ్రెస్ అభ్యర్థి అజారుద్దీన్‌పై గెలిచి హ్యాట్రిక్ సాధించారు. నియోజకవర్గంలో మాగంటి గోపీనాథ్ తెలంగాణే శ్వాసగా పనిచేసే బీఆర్ఎస్ జెండాను రెపరెపలాడించారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ నగరంలో కీలక నేతగా ఎదిగారు

**ఉద్వేగానికి లోనైన బీఆర్ఎస్ అధినేత**

సీనియర్ నేత, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పార్థివ దేహానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాళులర్పించారు. హైదరాబాద్ మాదాపూర్‌లోని ఎమ్మెల్యే నివాసానికి చేరుకుని శ్రద్ధాంజలి ఘటించారు. మాగంటి గోపీనాథ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం గోపీనాథ్ భార్య, పిల్లలను ఓదార్చారు. వారికి ధైర్యం చెప్పారు. గోపీనాథ్ కుమారుడు వాత్యల్సనాథ్‌ను దగ్గరకు తీసుకుని ఓదార్చారు. కష్టకాలంలో వారికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మాగంటి గోపీనాథ్ పార్థివదేహాన్ని చూసి కేసీఆర్ ఉద్వేగానికి గురయ్యారు. మాగంటి కుమారుడిని పట్టుకుని కన్నీళ్లు పెట్టుకున్నారు. కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రి హరీశ్ రావు, ఎంపీలు కే ఆర్ సురేశ్ రెడ్డి, దామోదర్ రావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యేలు వేముల ప్రశాంత్ రెడ్డి, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, కాలేరు వెంకటేశ్, కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు దాసోజు శ్రవణ్, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీ జోగిన పల్లి సంతోష్ కుమార్, పువ్వాడ అజయ్, భాస్కర్ రావు, పద్మారావు గౌడ్, ఆశన్నగారి జీవన్ రెడ్డి, మర్రి జనార్ధన్ రెడ్డి, శేరి సుభాష్ రెడ్డి, నరేందర్ రెడ్డి, పార్టీ నేతలు రావుల చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, శ్రీధర్ రెడ్డి తదితర పార్టీ నేతలు మాగంటి గోపీనాథ్ పార్థివదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు.



# నాటి సర్పంచి.. నేడు జిల్లా తొలి మంత్రి

- వాకిటి శ్రీహరిని వరించిన మంత్రి పదవి

**నారాయణపేట జిల్లా లోని మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొందిన డాక్టర్ వాకిటి శ్రీహరిని తొలిగెలుపే మంత్రిని చేసింది. ఆదివారం హైదరాబాద్ రాజ్ భవన్ లో రాష్ట్ర మంత్రిగా ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామపంచాయతీ నుంచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించి అసెంబ్లీ వరకు చేరుకుని మంత్రి అయ్యారు. ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని కుటుంబం నుంచి వచ్చిన ఆయన తొలి ప్రయత్నం లోనే ప్రతీఎన్నికలో విజయాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీహరి రాజకీయ ప్రస్థానంపై నినాదం ప్రత్యేక కథనం..**

నారాయణపేట ప్రతినిధి, జూన్8 (నినాదం) : నియోజకవర్గ కేంద్రం మక్తల్ పట్టణంలోని నేతాజీ నగర్ కు చెందిన వాకిటి శ్రీహరికి ఎలాంటి రాజకీయ నేపథ్యం లేదు. సామాన్య మధ్య తరగతి వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన ఆయన రాజకీయాల్లోకి అడుగుపెట్టి ప్రతిసారి విజయాన్ని సొంతం చేసుకున్నారు. ప్రజల మన్ననలు పొందుతూ ఈ క్రమంలో చేసిన తొలి ప్రయత్నంలోనే ఎమ్మెల్యేగా గెలుపొంది రికార్డు సృష్టించారు. తల్లి రాములమ్మ స్టాఫ్ నర్స్ గా పనిచేసి స్థానికంగా వేలాదిమంది నిరుపేద మహిళలకు కాన్పులు చేసి రాములమ్మ సిస్టర్ గా ఎంతో ప్రఖ్యాతిగాంచారు .ఏ మారుమూలనైనా మహిళ పురటి నొప్పులతో బాధపడిందంటే అక్కడ రాములమ్మ సిస్టర్ ఉండాల్సిందే అంతటి స్థాయిలో తన సేవలను అందించారు. తండ్రి వాకిటి నరసింహులు (పహిల్వాన్) వ్యవసాయం చేస్తూ చిన్నపాటి గుత్తేదార్. విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు కలిగిన వాకిటి శ్రీహరి డిగ్రీ దాకా తన విద్యభ్యాసం కొనసాగించారు. అనంతరం 1996 లో రాజకీయ రంగ ప్రవేశం చేసి 1996 నుంచి 2001 వరకు మక్తల్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2001లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో మొదటిసారి మక్తల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా పోటీ చేసి పాలమూరు ఉమ్మడి జిల్లాలోని అత్యధిక భారీ మెజారిటీతో గెలుపొంది రికార్డు సృష్టించారు .అదే సమయంలో ఆయన డిసిసి ఉపాధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టారు. 2006- 2011 ప్రాంతంలో ఆయన సతీమణి వాకిటి లలితా శ్రీహరి మండల పరిధిలోని దాసరి దొడ్డి నుంచి ఎంపిటిసి సభ్యురాలుగా ఎంపికయ్యారు .అదే సమయంలో 2006 నుండి 2012 వరకు ఆయన సోదరుడు వాకిటి శేషగిరి మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యుడుగా ఎన్నికై ఉపసర్పంచిగా ఎంపికయ్యారు. యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా పని చేశారు. 2014 లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మక్తల్ నుంచి జడ్పిటిసిగా పోటీ చేసి తెలంగాణ రాష్ట్రంలోనే రెండవ భారీ మెజారిటీ సాధించి రికార్డు సృష్టించారు. 2014 నుండి 18 వరకు ఉమ్మడి పాలమూరు జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ గా పనిచేశారు. అదే సమయంలో డిసిసి ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. అదేవిధంగా కృష్ణా జిల్లాల పరిరక్షణ సమితి సభ్యుడిగా మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి, అప్పటి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తో కలిసి పని చేశారు. 2018 ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ కోసం ప్రయత్నించారు. అయితే కాంగ్రెస్ తెదేపా పొత్తులో భాగంగా మక్తల్ స్థానాన్ని తెదేపాకు కేటాయించడంతో పోటీ చేసే అవకాశాన్ని




చేజార్చుకున్నారు. అయినా పార్టీని నమ్ముకుని గత 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో పని చేస్తూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్న ఆయనకు 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధిష్టానం మక్తల్ అభ్యర్థిగా టికెట్ ఖరారు చేసింది. ఎమ్మెల్యే టికెట్ కోసం వాకిటి శ్రీహరితో పాటు పోటీ పడిన మరో ఏడుగురు సైతం వాకిటి శ్రీహరి గెలుపు కోసం పనిచేశారు. అందరినీ కలుపుకు పోయే మనస్తత్వం కలిగిన వాకిటి శ్రీహరి ఈ ఎన్నికల్లో ప్రజల మద్దతు



కూరగాని రెండుసార్లు వరుసగా మొత్తం మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది మధ్యలో ఒకసారి ఓటమి చెందిన సిట్టింగ్ ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి పై 17 525 ఓట్ల మెజారిటీతో విజయం సాధించి అసెంబ్లీలో అడుగు పెట్టారు. సామాన్య మధ్యతరగతి రైతు కుటుంబానికి చెందిన వాకిటి శ్రీహరి నియోజకవర్గంలో సమస్యల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండడం మంత్రి గా బాధ్యతలు చేపట్టడంతో రాబోయే రోజుల్లో నియోజకవర్గ అభివృద్ధికి కలిసి వచ్చే అవకాశంగా చెప్పవచ్చు. గత పదేళ్లుగా నియోజకవర్గ అభివృద్ధికి నోచుకోకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం లో మంత్రి కావడంతో పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసే అవకాశం ఉందని నియోజకవర్గ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## పేదల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరం

- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- డాక్టర్ పాపన్న రాజ్ కుమార్



మల్లాపూర్, జూన్ 08 (నినాదం న్యూస్): గ్రామీణ ప్రాంతాల పేదల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు డాక్టర్ పాపన్న రాజ్ కుమార్ అన్నారు. ఆరోగ్యం పట్ల గ్రామీణ ప్రజలు నిర్లక్ష్యం, అజాగ్రత్తగా వ్యవహరిస్తారని ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మెట్‌పల్లి పట్టణంలోని మాతృశ్రీ మల్టీస్పెషాలిటి (మెటర్నటి, పిల్లల) హాస్పిటల్ ఆధ్వర్యంలో మల్లాపూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డా. పాపన్న భారతి రాణి స్త్రీల వైద్య నిపుణురాలు, డా. పాపన్న రాజ్ కుమార్ పిల్లల వైద్య నిపుణులు సుమారు 150 మందికి పైగా వైద్య సేవలు అందించారు.

IN THE COURT OF THE HON'BLE VI ADDL JUNIOR CIVIL JUDGE CUM VI ADDL M.M.COURT R.R.DISTRICT AT: L.B.NAGAR
O.S.No. 395 OF 2025

Between:
1.Kotakonda Gnaneshwar S/o.Kotakonda Raghupathi Aged about 55yrs., Occ: Pvt. Employee R/o 16-1-159, Saidabad , Saidabad , Hyderabad
2 Kotakonda Babu Rao S/o K.Raghupathi Aged about 60 years , Occ: Pvt employee R/o R/o 16-1-59, Harijanabasthi, Saidabad , Hyderabad
3.K.Anuradha W/o Suresh Babu D/o K.Raghupathi Aged about 48 years Occ: House wife R/o 16-1-159, Jeevana Jyothi Sangam , Saidabad, Hyderabad ....PLAINTIFFS

AND

The Tahasildar(MRO)Balapur mandal office Balapur mandal , R.R.District
2.All Concerned ....DEFENDANTS
To
All Concerned ....DEFENDANTS

NOTICE

Please take notice that the above petition is posted to for declare them as legal heirs of Late Kotakonda Rathnmma @ Lalitha and the said case is posted to 26-06-2025 for your appearance and filing counter before the Hon'ble VI Addl Junior Civil Judge CUM VI ADDL M.M.COURT R.R.District: at L.B.Nagar, Hyderabad , Date 26-06-2025 at 10-30 A.M. either in person or through an advocate , in case if you fail to appear before the above Hon'ble Court on the said date and time , the matter will be heard exparty .

SCHEDULE OF PROPERTY

All that the Plot bearing Plot No.1366,inSy.No.371,383,385,386,388,390,394 ,407,408,412and 413 admeasuring 200 Sq.Yds. or 167.23 Sq.Mtrs ., situated at Nadergul Village, Balapur Mandal, (Saroornagar Old) R.R.District and bounded by:NORTH: Plot No.1367; SOUTH:plot No.1365,EAST:30'wide road; WEST : open land ;

//BY ORDER OF THE COURT//
D.Jagdeesh goud
M,Yugandher Reddy
H.No9-9-118/504,Road.1
Jitta Anji Reddy Residency Reddy Colony Champapet(v), Saroornagar(M)
R.R.District - 500 058
Cell Nos. 93482 24426



## మేడిగడ్డ బ్యారేజీలో గల్లంతైన విద్యార్థుల మృతదేహాలు లభ్యం

- ప్రాణాలు తీసిన ఈత
- ఐదు కుటుంబాలకు తీరని దుఃఖం
- రెండు మండలాలలో విషాదఛాయలు
- మృతుల కుటుంబాల రోదనలు





మహాదేవపూర్ జూన్8 (నినాదం న్యూస్) : శనివారం సాయంత్రం మేడిగడ్డ బ్యారేజీ లో స్నానానికని వెళ్లి గల్లంతయిన ఆరుగురి విద్యార్థుల మృతదేహాలు ఆదివారం మధ్యాహ్నం లభ్యమయ్యాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామానికి చెందిన నలుగురు, మహా ముత్తారం మండలం కొర్లకుంట గ్రామానికి చెందిన ఇద్దరి మృతదేహాలను ఎస్ డి ఆర్ ఎఫ్, సింగరేణి రిస్క్యూ టీమ్ సభ్యులు సుమారు 15 గంటల పాటు కష్టపడి వెలికి తీశారు. శనివారం సాయం త్రం నుండి మేడిగడ్డ బ్యారేజ్ వద్ద మృతి చెందిన విద్యార్థుల కోసం కాటారం సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్, ఎస్పీ నరేష్ ఆధ్వ ర్యంలో అధికారులు ముమ్మర గాలింపు చర్య లు చేపట్టారు. మహాదేవపూర్, మహా ముత్తా రం మండలాలకు చెందిన ఆరుగురు విద్యా ర్థులు పట్టి మధుసూదన్, పట్టి శివకుమార్, తోకరి రక్షిత్, కర్నాల సాగర్, పండు, రాహుల్, లు మృతి చెందడంతో ఆయా మండలాలలో విషాదఛాయలు నెలకొన్నాయి.

**ప్రాణాలు తీసిన ఈత**

మహదేవపూర్ మండలంలోని అంబటిపల్లి లో గురువారం జరిగిన వివాహ వేడుకలో పాల్గొన్న బంధుమిత్రులంతా శనివారం సాయంత్రం మేడిగడ్డ బ్యారేజ్ లో స్నానానికని వెళ్లి ఈత కొడుతుండగా ఈ విషాదం చోటు చేసుకున్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. చేతికొచ్చిన తమ పిల్లలు కుటుంబాలకు అండగా ఉంటారన్న ఆశతో బతుకుతున్న కుటుంబాలకు బ్యారేజీలో ఒకేసారి ఆరుగురిని బలి తీసుకోవడం తో తీవ్ర విషాదం నెలకొంది.కాగా అంబటిపల్లి గ్రామానికి చెందిన ఒకే కుటుంబంలో ఇద్దరు కొడుకులు, మరో రెండు కుటుంబాలలో ఒక్కొక్క కుమారుడు, మహాముత్తారం కొర్లకుంట గ్రామంలో మరో రెండు కుటుంబాలలో ఒక్కొక్క కుమారులు మృతి చెందడంతో మేడిగడ్డ బ్యారేజ్ వద్ద వారి కుటుంబ సభ్యుల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి.

**మృతదేహాల కోసం అధికారుల శ్రమ**

ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు ఆదేశాలతో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, భూపాలపల్లి ఏఎస్పీ నరేష్ ఆధ్వర్యంలో అధికారులు ఎస్ డి ఆర్ ఎఫ్, సింగరేణి రెస్క్యూటిమ్ సభ్యులు సుమారు 15 గంటల పాటు నదిని జల్లెడ పట్టి మృతదేహాలను వెతికి తీశారు. అనంతరం మహాదేవపూర్ ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అందజేశారు.

## 'హై రిస్క్ ప్రెగ్నెన్సీ'పై జాతీయ కాన్ఫరెన్స్ లైవ్ వర్క్‌షాప్

హైదరాబాద్, జూన్8 (నినాదం న్యూస్) : యశోద హాస్పిటల్స్-హైటెక సిటీ, ప్రసూతి, గైనకాలజీ విభాగం ఆధ్వర్యంలో "హై రిస్క్ గర్భధారణ"పై జాతీయ కాన్ఫరెన్స్, లైవ్ వర్క్ షాప్" నిర్వహించారు. ఈ జాతీయ కాన్ఫరెన్స్ , లైవ్ వర్క్‌షాప్‌లో 'హై రిస్క్ ప్రెగ్నెన్సీ', గైనకాలజీ వైద్య రంగంలో అందుబాటులోకి వచ్చిన అత్యాధునిక వైద్య విధానాలను దేశంలోనే ప్రసిద్ధ జాతీయ గైనకాలజీ వైద్య నిపుణులతో ప్రత్యక్ష వర్క్‌షాప్, ఇంటరాక్టివ్ శిక్షణ సెషన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 500 మందికి పైగా గైనకాలజిస్టులు, సర్జన్లు పాల్గొన్నారు. యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ డైరెక్టర్, డా.పవన్ గోరుకంటి, మాట్లా డుతూ.. విభిన్న వైద్య విభాగాల నుండి అనుభవజ్ఞులైన ప్రముఖ వైద్య నిపుణులు పాల్గొని, హై రిస్క్ ప్రెగ్నెన్సీ నిర్వహణలో ఇబ్బందులను అధిగమిస్తూ, నూతన మార్గదర్శకాలు ఆధునిక సాంకేతికతలను ఉపయోగించి సంక్లిష్టమైన శస్త్రచికిత్సలను కూడా మరింత సులభంగా ఖచ్చితత్వంతో ఎలా నిర్వహించాలో వారి అనుభవాలను ఈ జాతీయ సదస్సులో పంచుకున్నారన్నారు. "ప్రసూతి సవాళ్లను విజయగాథలుగా మార్చ డం" అనే అంశంపై జరిగిన ఈ వర్క్ షాప్, ప్రసూతి ఫలితాలను ఆప్టిమైజ్ చేయడంలో ఐసియు మద్దతు, పెరిపార్టమ్ అనస్థీషియా పాత్ర కీలకం అని డాక్టర్. పవన్ గోరుకంటి తెలిపారు. సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్. కృష్ణవేణి నాయిని మాట్లాడుతూ... హై రిస్క్ ప్రెగ్నెన్సీపై ఈ వర్క్ షాప్" లో హైరిస్క్ ప్రెగ్నెన్సీలో క్లిష్టమైన అంశాలపై లోతైన చర్చ జరిగిందన్నారు. ప్రసూతి సమయంలో అత్యంత క్లిష్టమైన గర్భధారణలో కూడా విజయవంతంగా తల్లీ బిడ్డలను క్షేమంగా కాపడం ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం. కార్యక్రమంలో ప్రముఖ గైనకాలజీ వైద్య నిపుణులు గర్భధారణ ట్రోఫోబ్లాస్టిక వ్యాధి, గర్భధారణలో రుమటలాజికల్,ఎండోక్రైన్ రుగ్మతలు, ప్రసూతి సమయంలో అత్యవసర పరిస్థితులు, గుండె సమస్యలు మరిన్నింటితో సహా విస్తృతశ్రేణి క్లిష్టమైన అంశాలపై తల్లీబిడ్డలను సురక్షితంగా ఎలా కాపాడాలో లోతైన సెషన్‌లను నిర్వహించామన్నారు. "అత్యంత క్లిష్టమైన, చాలా-ప్రమాదకర గర్భధారణలను నిర్వహించడం ప్రసూతి వైద్య నైపుణ్యానికి అసలైన సవాలుగా ఉంటుందని, దీన్ని అన్ని మల్టీ స్పెషలిటీ విభాగాలతో సమగ్రమైన సహకారం-సమన్వయం చాలా అవసరమన్నారు. పెరుగుతున్న ప్రసూతి మరణాలు, హై రిస్క్ ప్రెగ్నెన్సీ కోవెరీర్బిడిటీలతో, మల్టీ స్పెషలిటి హాస్పిటల్స్‌లో అన్ని విభాగాల అత్యంత మెరుగైన సమన్వయంతో ఫలితాలను మరింత మెరుగుపరిచే అవకాశం ఎక్కువగా ఉంటుందని, అత్యంత క్లిష్టమైన గర్భధారణ సమయాల్లో తల్లీ-బిడ్డలను క్షేమంగా కాపాడటంలో ఇవి ఎంతో తోడ్పడుతాయనీ డాక్టర్. కృష్ణవేణి నాయిని తెలిపారు.

## ప్రభుత్వం ప్లాస్టిక్‌కు ప్రత్యాన్మయ ఏర్పాట్లు చేయాలి

- ప్లాస్టిక్ వాడకం తోనే పర్యావరణానికి హాని
- తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్



భీమదేవరపల్లి జూన్8 (నినాదం న్యూస్): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ఆదివారం రోజు అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ మాట్లాడుతూ ,మనదేశంలో ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వ్యర్థాలు కనిపిస్తున్నాయి ప్రపంచవ్యాప్తంగా పోగుపడుతున్న ఈ వ్యర్థాల్లో ఐదో వంతు ఇండియా ఏటా ఒక్కో భారతీయుడు సగటున 11 కిలోల ప్లాస్టిక్ ను వినియోగిస్తున్నట్లు అంచనం అలా దేశంలో సంవత్సర కాలంలో 93 లక్షల టన్నుల వ్యర్థాలు పోగుపడుతుంటే అందులో సుమారు 30 లక్షల టన్నులను పర్యావరణంలోకి వదిలేస్తున్నారు .ప్లాస్టిక్ సంచులు, స్ట్రాలు, ప్యాకేజింగ్ సామాగ్రి, జెండాలు, ఇయర్ బర్డ్స్ వంటి వస్తువుల వాడటం తగ్గించాలని లేకపోతే మనుషులు ప్లాస్టిక్ వాడకం వలన క్యాన్సర్ మరియు సంతాన అభివృద్ధి కలగడం లేదని సంస్థలు చెపుతున్న తరుణంలో ఈ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ఇప్పటికే ప్రమాదకర ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల నేలతో పాటు జల ,వాయు కాలుష్యం మితిరిపోయింది ప్లాస్టిక్ ను ప్రభుత్వాలు అరికట్టలేవు ఇది అందరి బాధ్యతగా భావించాలని ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు ,వ్యాపారులు ప్రజలు కలిసికట్టుగా కృషిచేసినప్పుడే ఇది సాధ్యమవుతుంది . ప్లాస్టిక్ కు బదులుగా వస్త్ర సంచులు, జనపనార వినియోగం పెరిగిన చోటల్లా ప్లాస్టిక్ వినియోగం గణనీయంగా తగ్గడం జరుగుతుంది కావున ఈ స్ఫూర్తిని అంతట కనబరిచవలసిన అవసరం ఉందని అన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- 18 ఏళ్ల తర్వాత కలుసుకుని జ్ఞాపకాలు పంచుకున్న స్నేహితులు

హుజూర్ నగర్,గరిడేపల్లి జూన్ 08 ( నినాదం న్యూస్) : మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-07 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం గడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. 18 ఏళ్ల తర్వాత కలుసుకున్న నాటి విద్యార్థులంతా ఒకే చోట చేరి జ్ఞాపకాలను పంచుకున్నారు. నేటి తమ స్థితిగతులను ఒకరినొకరు అడిగి తెలుసుకొని ఆనందంగా గడిపారు. ఎన్నో సంవత్సరాల తర్వాత తమందరం ఒకే చోట కలుసుకోవడం ఆనందంగా ఉంది అన్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పి నేడు సమాజంలో ఉన్నతంగా ఎదిగేలా తీర్చి దిద్దిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ నాటి విద్యార్థులంతా వివిధ



రంగాల్లో ఉన్నత స్థితిలో ఉండడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాటి అధ్యాపకులు వెంకటప్పయ్య, పూర్ణచంద్రారెడ్డి, మధుసూదన్, బుచ్చిరెడ్డి, శ్రీను, మంగళ, అనిత, బిక్షపతి, వెంకట్ రెడ్డి, మరియు ఆనాటి విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.

## కెనాల్ నీళ్లు చివరి వరకు వచ్చేలా చూడాలి



- కాలువ చివరి వరకు మరమ్మతులు చేయాలి
- కిసాన్ మోర్చా నాయకులు తీగల రాజు

భీమదేవరపల్లి జూన్ 8 (నినాదం న్యూస్): దేవాదుల ప్రాజెక్టులో భాగమైన ధర్మసాగర్ రిజర్వాయర్ నుండి భీమదేవరపల్లి మండలం వైపు వస్తున్న నార్త్ కెనాల్ దేవునూర్ దామెర ముల్కనూర్ కొప్పూరు మాణిక్యపూర్ కాట్రపల్లి పెంచికల్పేట వరకు వెళ్తుంది. ఈ కాల్వకు ఇరిగేషన్ అధికారులు కాలువలోని చెట్లు మరియు కురుకు పోయిన మట్టిని తీస్తూ కాలువలు మరమ్మత్తు పనులు చేస్తున్నారు. ప్రతి సంవత్సరం భీమదేవరపల్లి మండలంలోని రైతాంగం యాసంగి పంటకు నీరు అందక పంటలు ఎండుతున్నాయని, దానికి ప్రధాన కారణం ఈ కాలువ మరమ్మత్తులు చివరి వరకు




చేయకపోవడం వలన ఇలాంటి దుస్థితి నెలకొంటుందని, ఇప్పుడు కూడా 12 కిలోమీటర్ల వరకే ఈ మరమ్మత్తు పనులు చేసి ఆపడం జరిగిందని అన్నారు. ఈ పనులు 18 నుండి 23 కిలోమీటర్ల వరకు చేస్తే మండలంలోని వ్యవసాయ భూములకు సాగునీరు అందుతుంది అని తెలుపుతూ ఇప్పటికైనా కాలువ చివరి వరకు ఈ పనులు కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మంత్రి అడ్లూరిని కలిసిన సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి



కరీంనగర్, జూన్ 8(నినాదం న్యూస్) : రాష్ట్ర నూతన మంత్రిగా ఆదివారం రోజున ప్రమాణ స్వీకారం చేసిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను మినిస్టర్స్ క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి.


## పేదల సొంతింటి కల తీరుతున్న వేళ

- ఇందిరమ్మ ఇల్లు మంజూరు తో పేదల కళ్ళల్లో ఆనందం
- అర్హులైన లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది
- ఇందిరమ్మ ఇండ్ల కమిటీ అధ్యక్షురాలు ఎగ్గని కవిత శ్రీనివాస్



జమ్మికుంట, జూన్ 8 (నినాదం న్యూస్) : ఇందిరమ్మ ఇల్లు ప్రతి పేదవాడి ఆశ గత దశాబ్ద కాలంగా ఎంతో మంది అడవులు నిలువ నీడ లేక ప్రభుత్వ మంజూరు చేస్తుందని ఆశతో ఎదురుచూసి విసిగి పోయారని 8 వ వార్డు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ అధ్యక్షురాలు ఎగ్గని కవిత శ్రీనివాస్ అన్నారు. ఆదివారం కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణా నికి ఏర్పాటు చేసుకున్న శోభ అనే లబ్ధి దారురాలు ఇంటి నిర్మాణ పూజా కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు కవితా శ్రీనివాస్ వారికి నూతన బట్టలు పెట్టి నిర్మాణం పనులు మొదలుపె ట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీ లతోపాటు మరెన్నో సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందిస్తు న్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతున్నాయని తెలిపారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు వారికి అందిస్తూ పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో హిందీ రమ్య కమిటీ మెంబర్ ఎండి లల్లు తదితరులు ఉన్నారు.

# డిజిటల్ దర్బార్.. నిజమా..మోసమా?



మన అరచేతిలో ఇమిడిపోయిన డిజిటల్ ప్రపంచం అపారమైన సౌలభ్యాన్ని అందిస్తుంది. ఇంటి పట్టునే కూర్చుని, వర్చువల్ దుకాణాలను సందర్శించవచ్చు, ధరలు పోల్చవచ్చు, వస్తువులు క్షణాల్లో గుమ్మం ముందుకు వచ్చి వాలిపోతాయి. ఈ-కామర్స్ మన జీవితాలను ఊహించనంతగా మార్చేసింది. అయితే, ఈ తక్షణ సంతృప్తి, అనంతమైన ఎంపికల వెనుక ఒక క్లిష్టమైన కథనం దాగి ఉంది. ఇక్కడ నిజమైన విలువకు, మోసపూరిత వంచనకు మధ్య తేడా అస్పష్టంగా మారుతుంది. ఈ సవాలును దృష్టిలో ఉంచుకునే సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ (సిసిపిఎ) ఒక ముఖ్యమైన ఆదేశాన్ని జారీ చేసింది. అన్ని ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు మూడు నెలల్లోపు తమ ప్రకటనలను, వెబ్‌సైట్ డిజైన్లను స్వయంగా తనిఖీ చేసుకుని, అందులో ఉన్న మోసపూరిత "డార్క్ ప్యాటర్న్‌లను" తొలగించాలని స్పష్టంగా సూచించింది. మన డిజిటల్ కొనుగోలు అనుభవంలో పారదర్శకత, విశ్వసనీయత ఎంత అవసరమో ఈ చర్య కళ్ళకు కట్టినట్లు చూపిస్తుంది.

**● మాయాజాలం : భ్రమా? లేదా పాశం?**

మన తెరపైకి మెరిసే వ్యక్తిగతీకరించిన ప్రకటనలు మొదట చూసినప్పుడు ఏదో మాయలా అనిపిస్తాయి. "నేను ఇప్పుడే కొత్త గ్యాడ్జెట్ గురించి ఆలోచిస్తున్నానని వీళ్లకెలా తెలిసింది?" అనిపిస్తుంది. ఈ కచ్చితత్వం వెనుక, మన బ్రౌజింగ్ అలవాట్లను, కొనుగోళ్లను, కనీసం మనం వెతికిన పదాలను కూడా నిశితంగా విశ్లేషించే అధునాతన అల్గారిథమ్‌ల క్రమ దాగి ఉంది. ఈ వ్యక్తిగతీకరణ నిజంగా సౌకర్యవంతం, నైతికంగా జరిగినప్పుడు, ఇది మన కొనుగోలు అనుభవాన్ని మెరుగుపరుస్తుంది. అయితే, ఈ అల్గారిథమ్‌ల నృత్యం ఒక్కోసారి మోసపూరిత వ్యూహాల లోతులకు నెట్టివేయగలదు. ఉదాహరణకు, మనం చూసే "పరిమిత కాల ఆఫర్లు" ఎప్పటికీ ముగియవు, లేదా ఐదు నక్షత్రాల రేటింగ్‌లతో మెరిసిపోయే వస్తువులు సహజత్వం లేకుండా కనిపిస్తాయి. ఇక్కడే డిజిటల్ దుకాణ వీధి తన మోసపూరిత కోణాన్ని బయటపెడుతుంది. నిపుణులు "డార్క్ ప్యాటర్న్‌లు" అని పిలిచే సూక్ష్మమైన, తరచూ నమ్మశక్యం కాని డిజైన్ ఎంపికలను ఉపయోగించి మనల్ని తెలియకుండానే కొన్ని చర్యలు తీసుకునేలా ప్రోత్సహిస్తాయి.

**● చీకటి తెర - అదృశ్య వేట, మోసాల మాయ**

డిజిటల్ ప్రపంచం ఎంత సౌలభ్యవంతమైనదో, అది అదృశ్యాలకు, మోసపూరిత పద్ధతులకు నిలయం. ఇవి తరచూగా "డార్క్ ప్యాటర్న్‌లు" లేదా తప్పుదోవ పట్టించే ప్రకటనల రూపంలో వస్తుంటాయి. ఉదాహరణకు, మీరు చూడకుండానే కార్ట్‌లో అదనపు వస్తువులు చేర్చడం (బాస్కెట్ స్నీకింగ్), లేదా మీ నిర్ణయాన్ని మార్చుకుంటే అపరాధభావంతో కూడిన భాషను ఉపయోగించడం (కన్ఫర్మ్ షేమింగ్) వంటివి సర్వసాధారణం. ఉత్పత్తుల లక్షణాలను అతిశయోక్తి చేయడం లేదా మార్కులేని ప్రశ్నలను ఉపయోగించి తప్పుదోవ పట్టించే ఉత్పత్తి క్లెయిమ్‌లు కూడా మనం తరచుగా చూస్తుంటాం. అలాగే, కృత్రిమంగా సానుకూల అభిప్రాయాలను సృష్టించి, నకిలీ సమీక్షలు, టెస్టిమోనియల్స్ ద్వారా కొనుగోలుదారులను మోసగించడం జరుగుతుంది. మరో సాధారణ పద్ధతి దాగి ఉన్న రుసుములు లేదా డ్రిప్ ప్రైసింగ్, ఇక్కడ ప్రారంభ ధర తక్కువగా చూపించి చెల్లింపు దశలో షిప్పింగ్ లేదా ప్రాసెసింగ్ ఛార్జీల వంటి అదనపు రుసుములను జోడిస్తారు. "చివరికి 2 వస్తువులు మాత్రమే!" లేదా "పరిమిత కాల ఆఫర్!" వంటి ప్రకటనలతో తప్పుడు అవసరత లేదా కొరతను సృష్టించి వినియోగదారులను తొందరపాటు కొనుగోళ్లకు ప్రేరేపిస్తారు. సబ్‌స్క్రిప్షన్ ట్రాప్‌లు కూడా ఒక పెద్ద సమస్య. ఇక్కడ ఉచిత ట్రయల్ తర్వాత సబ్‌స్క్రిప్షన్‌ను రద్దు చేయడం కష్టం.

**● కాపలా కాసే చేతులు- నిబంధనల బాట, రక్షణకు తోడు**

ఈ పెరుగుతున్న ఆందోళనలను గుర్తించి, భారతదేశంలో నియంత్రణ సంస్థలు తప్పుదోవ పట్టించే ఈ-కామర్స్ ప్రకటనలు, డార్క్ ప్యాటర్న్‌లను అరికట్టడానికి తమ ప్రయత్నాలను తీవ్రతరం చేశాయి. ఈ దిశగా అనేక చట్టాలు, మార్గదర్శకాలు అమలులో ఉన్నాయి. కన్స్యూమర్ ప్రొటెక్షన్ యాక్ట్, 2019ని సిసిపిఎ రూపొందించింది. ఇది వినియోగదారుల హక్కులకు ప్రధాన రక్షణగా నిలుస్తుంది. సిసిపిఎ "డార్క్ ప్యాటర్న్‌ల నివారణ నియంత్రణకు మార్గదర్శకాలు, 2023" వంటి చారిత్రాత్మక ఆదేశాలను జారీ చేసి 13 నిర్దిష్ట డార్క్ ప్యాటర్న్‌లను నిషేధించింది. ముఖ్యంగా, జూన్ 2025లో సిసిపిఎ జారీ చేసిన సలహా ప్రకారం, ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు మూడు నెలల్లోపు స్వీయ-ఆడిట్‌లు నిర్వహించి, మోసపూరిత పద్ధతులను తొలగించాలని ఆదేశించారు. ఇది ప్లాట్‌ఫామ్‌లు తమ డిజిటల్ స్టోర్‌లను శుభ్రపరచుకోవడానికి బాధ్యత వహించేలా చేస్తుంది. సిసిపిఎ తన చర్యలను, అంచనాలను క్రమం తప్పకుండా వివరిస్తూ నివేదికలు, సలహాలు, ప్రత్యేక ప్రకటనలను జారీ చేస్తుంది. కన్స్యూమర్ ప్రొటెక్షన్ (ఈ-కామర్స్) రూల్స్, 2020 ప్రత్యేకంగా ఈ-కామర్స్ సంస్థలు, విక్రేతలను పాలిస్తాయి. ఈ నియమాలు, ప్రకటనలు వాస్తవ ఉత్పత్తి లక్షణాలు, అందుబాటు, వినియోగానికి అనుగుణంగా ఉండాలని నిర్దేశిస్తాయి. ఉత్పత్తి ధర, వాపసు విధానాలు, ఫిర్యాదుల పరిష్కార విధానాలలో పారదర్శకతను నిర్ధారిస్తాయి. నకిలీ సమీక్షలను, తప్పుదోవ పట్టించే ప్రకటనలను స్పష్టంగా నిషేధిస్తాయి. ముఖ్యంగా, కొనుగోళ్ల కోసం వినియోగదారుల స్పష్టమైన సమ్మతిని ఇవి తప్పనిసరి చేస్తాయి. ప్రభుత్వ సంస్థ కానప్పటికీ, అడ్వర్టైజింగ్ స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కీలకమైన స్వీయ-నియంత్రణ పాత్రను పోషిస్తుంది. ఇది ప్రకటనదారుల కోసం ఒక నియమావళిని అమలు చేస్తుంది. తప్పుదోవ పట్టించే ప్రకటనలపై వినియోగదారుల ఫిర్యాదులను పరిష్కరిస్తుంది. దీని మార్గదర్శకాలు తరచూగా ప్రకటనల పద్ధతులను ప్రభావితం చేస్తాయి. ఈ అన్నిటికీ మూలంగా, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్, 2000 ఆన్‌లైన్ లావాదేవీలు సైబర్ సెక్యూరిటీని నియంత్రిస్తుంది. అలాగే, నూతనమైన డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్ట్ 2023 చాలా కీలకమైనది. ఇది వ్యక్తిగత డేటా సేకరణ, ప్రాసెసింగ్ నిల్వను నియంత్రించే ఒక చారిత్రాత్మక చట్టం.

**● రేపటి బాట : అప్రమత్తత, జవాబుదారీతనం - రెండూ ముఖ్యం!**

ఈ పటిష్టమైన నియంత్రణలు ఉన్నప్పటికీ సవాళ్లు కొనసాగుతూనే ఉన్నాయి. లెక్కలేనన్ని ప్లాట్‌ఫామ్‌లు, విక్రేతలతో కూడిన డిజిటల్ ప్రపంచం అపారమైన పరిధి, వేగం, నియంత్రణ సంస్థలకు అమలు ఒక నిరంతర పోరాటంగా మారుస్తుంది. సాంకేతిక పరిజ్ఞానంలో వేగవంతమైన పురోగతులు, ముఖ్యంగా కృత్రిమ మేధ, డీప్‌ఫేక్ టెక్నాలజీ వంటి రంగాలలో, మోసపూరిత పద్ధతులకు కొత్త మార్గాలను సృష్టిస్తాయి. దీనికి అనుగుణంగా నిబంధనలను నిరంతరం మార్చుకోవాల్సిన అవసరం ఉంది.

**● మన జాగరూకతే మన బలమైన కవచం**

ఈ-కామర్స్ ప్రకటనల ప్రపంచం ఒక రెండు అంచుల కత్తి లాంటిది. ఇది అపారమైన ప్రయోజనాలను, సౌలభ్యాన్ని అందిస్తున్నప్పటికీ, మోసపూరిత పద్ధతులకు కూడా ఒక నిలయం. సిసిపిఎ క్రియాశీల వైఖరి, ఇటీవలి సలహా వంటి వాటితో భారతదేశం లోని నియంత్రణ సంస్థలు సమగ్రమైన నిబంధనలను ఏర్పాటు చేయడానికి, కఠినమైన చర్యలు తీసుకోవడానికి చురుకుగా కృషి చేస్తున్నాయి. వారి లక్ష్యం మరింత పారదర్శకమైన, నమ్మదగిన డిజిటల్ మార్కెట్‌ప్లేస్‌ను ప్రోత్సహించడం, ప్లాట్‌ఫామ్‌లను జవాబుదారీగా చేయడం, స్వీయ-నియంత్రణను ప్రోత్సహించడంపై దృష్టి ఎక్కువగా ఉంది. వినియోగదారులుగా, ఈ నిరంతరం మారుతున్న డిజిటల్ దుకాణ వీధిలో మన జాగరుకతే మన బలమైన కవచం.



- జనక మోహనరావు దుంగ, 8247045230

# తిరుమల జ్యేష్ఠాభిషేక మహోత్సవాలు

## మూడు రోజుల సాంప్రదాయక కార్యక్రమాలు

ఏడాది పొడవునా 365 రోజుల్లో 470కి పైగా ఉత్సవాలు తిరుమలలో జరుగుతాయి. వీటిలో సింహ భాగం సేవలు మలయప్ప స్వామికే. మూలవిరాట్టు ప్రతినిధిగా, ఉత్సవ మూర్తిగా ఎన్నో అభిషేకాలు, స్నపన తిరుమంజనాలు ఆయనకే. అంగాలు (నేత్రాలు, ముక్కు, చెవులు వంటివి), మహాంగాలు (శిరస్సు, కంఠం, ఉదరం, బాహువులు వంటివి), ఉపాంగాలు (కేశాలు, నఖం వంటివి), ప్రత్యంగాలు (శంఖు చక్రాలు, మకుటం, పీఠం వంటివి) తరుగులకు గురయ్యే అవకాశం ఉంది. ఈ విధంగా జరగకుండా చూసేందుకు ఉత్సవ మూర్తిని రక్షించే ప్రక్రియను భృగువు క్రియాధికారంలో వివరించారు. ఆ రక్షించే ప్రక్రియే జ్యేష్ఠాభిషేకం. దీన్ని సుగంధ తైల సమర్పణోత్సవం, అభిధేయక అభిషేకం అని కూడా పిలుస్తారు. నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లే ఆనంద నిలయంలో జ్యేష్ఠాభిషేకానిది ప్రత్యేక స్థానం. ఏటా జ్యేష్ఠ మాసంలో జ్యేష్ఠా నక్షత్రానికి ముగిసేలా మూడు రోజులపాటు జరిగేదే ఈ ఉత్సవం. చంద్రుడు జ్యేష్ఠ నక్షత్రంతో కలిసి ఉన్న మాసంలో విశేషమైన సుగంధతైల సమర్పణం చేయాలని భృగువు వివరించారు. దీనివల్ల విష్ణుమూర్తి దివ్య తేజస్సుతో వెలుగొందుతారని చెప్పారు. దీని ప్రకారమే తిరుమలలో జ్యేష్ఠా భిషేకం జరుగుతోంది. జ్యేష్ఠాభిషేకం ప్రారంభం నాడు యథావిధిగా సుప్రభాతం, తోమాలసేవ, సహస్ర నామార్చన, నైవేద్యం, రెండో అర్చన, రెండో నివేదన జరిగిన అనంతరం మలయప్ప స్వామివారు ఆనంద నిలయం గర్భాలయం నుంచి నిత్య కల్యాణం జరిగే వేంకటరమణ కళ్యాణ మంటపానికి చేరు




కుంటారు. స్వామివారి సన్నిధిలో యాగశాలలో శాంతిహోమం చేస్తారు. శత కలశ ప్రతిష్ఠ, ఆవాహన, నవకలశ ప్రతిష్ఠ, ఆవాహన పూజలు నిర్వహిస్తారు. తర్వాత నివేదనలు, హారతులు సమర్పించి కంకణ ప్రతిష్ఠ చేస్తారు. అనంతరం స్వామి వారికి అర్చకస్వామి ఆచమనీయం సమర్పించి కంకణ ధారణ చేస్తారు. తర్వాత హోమాన్ని పూర్తి చేసి హోమ తిలకాన్ని స్వామివారికి దిద్దుతారు. వేద పండితులు శ్రీసూక్తం, పురుష సూక్తం, భూ సూక్తం వంటివి పఠిస్తుండగా శుద్ధ జలాలలో అభిషేకం చేస్తారు. తర్వాత పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్లు, పసుపు నీళ్లతో, శత కలశాల్లోని జలాలతో స్వామికి స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. చివర్లో స్వామి, అమ్మవార్లను చందనంతో అలంకరిస్తారు. తర్వాత నవ కలశాల్లోని జలాలతో అభిషేకిస్తారు. ఆ జలాలను అర్చక స్వామి శిరస్సుపై చల్లుకుని భక్తులందరిపై పురోభవ అని చిలకరిస్తారు. తర్వాత స్వామికి వస్త్రాలంకరణ, నివేదన జరుగుతాయి. ఇలా రెండో, మూడో రోజు కూడా జరుగుతుంది. జ్యేష్ఠాభిషేకం చివరిరోజు స్వామివారికి స్వర్ణ కవచం ధరింపజేస్తారు. వివిధ సేవలు, ఉత్సవాలను జరిపించు కుంటూ భక్తులకు దర్శనమిచ్చే శ్రీదేవి, భూదేవి సమేత మలయప్ప స్వామివారు ఎప్పుడూ కవచాన్ని ధరించి ఉంటారు. కేవలం జ్యేష్ఠాభిషేక సమయంలోనే స్వర్ణ కవచాన్ని తొలగిస్తారు. ఈ ఒక్క సందర్భంలోనే మలయప్ప నిజరూపంలో దర్శనమిస్తారు. ఏడాది పొడవునా కేవలం శుద్ధజలంతో మాత్రమే మలయప్ప స్వామికి శిరస్సుపై నుంచి అభిషేకం జరుగుతుంది. ఈ జ్యేష్ఠాభిషేకంలో మాత్రమే స్వామిని అన్ని ద్రవ్యాలతో అభిషేకిస్తారు. దీనిని 'అభిధేయక అభిషేకం' అని కూడా అంటారు. ఈ ఏడు తిరుమల శ్రీవారి ఆలయంలో జూన్ 9 నుండి 11వ తేదీ వరకు మూడు రోజుల పాటు జ్యేష్ఠాభిషేకం జరుగనుంది. మొదటిరోజు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామికి హోమాలు, అభిషేకాలు, పంచామృత స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. తర్వాత స్వామి, అమ్మవార్లకు వజ్రకవచం అలంకరించి పురవీధుల్లో ఊరేగిస్తారు. రెండో రోజు ముత్యాల కవచ సమర్పణ చేసి ఊరేగిస్తారు. మూడో రోజు కూడా తిరుమంజనాదులు పూర్తిచేసి బంగారు కవచాన్ని సమర్పించి ఊరేగింపు నిర్వహిస్తారు. ఈ బంగారు కవచాన్ని మళ్లీ జ్యేష్ఠాభిషేకంలోనే తీస్తారు. అంతవరకు సంవత్సరం పొడవునా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు బంగారు కవచంతోనే ఉంటారు.

- రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

# ఒంటరితనం వద్దు.. ఏకాంతవాసమే ముద్దు !

(9 - 15 జూన్ "ఒంటరితనం అవగాహన వారోత్సవాలు" సందర్భంగా..)



ఒంటరితనం ఓ మానసిక భావోద్వేగ ప్రక్రియ. కొందరికి ఒంటరితనం లేదా ఏకాంతం ఓ అద్భుత అవకాశంగా నిలిస్తే మరి కొందరిలో ఒంటరితనం ఓ అవాంఛనీయ అనారోగ్యకర సమస్యగా నిలుస్తున్నది. దాదాపు 50 శాతం జనాభా అంతర్ముఖులుగా ఒంటరితనాన్ని కోరుకుంటారు, అనారోగ్యాల బారిన పడతారు. కొందరికి ఒంటరితనం వరమయితే మరి కొందరికి అది శాపంగా మారుతోంది. పరిమిత ఒంటరితనం శారీరక, మానసిక వికాసానికి, సానుకూల భావనలు జనించడానికి దోహదపడుతుంది. మితి మీరిన ఒంటరితనం ప్రమాదకరంగా మారి చివరికి ప్రాణాంతకం కూడా అవుతుంది. ఒంటరితనా న్ని మనకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నాలు చేస్తే అది వ్యక్తి సంపూర్ణ శ్రేయస్సుకు ఉపకరిస్తుంది. ఒంటరితనానికి, ఏకాంతవాసానికి తేడా ఉన్నది. ఒంటరితనం అనేది ఒక భావోద్వేగ ప్రతికూల స్థితి. తాను ఇతరులతో కనెక్ట్ కావాలని కోరుకున్నప్పటికీ, వారి చుట్టు ఎవరూ లేరని భావించడాన్ని ఒంటరితనం అనవచ్చు. ఏకాంతం అనేది ఒక వ్యక్తి కావాలని ఒంటరిగా ఉండడం, తమ చుట్టు పక్కలకు దూరంగా ఉంటూ ఆలోచనలు చేయడం అని అర్థం చేసుకోవాలి. ఏకాంతం అనేది ఒక ఆశావహ ప్రయోజనకర మానసిక స్థితి.

**ఒంటరితనం అవగాహన వారోత్సవాలు :**

ఒంటరితనం అనేది రుగ్మతగా మారితే అత్యంత ప్రమాదకరం అవుతుందని, దాని పట్ల ప్రజలకు కనీస పరిజ్ఞానం అందించడానికి ప్రతి ఏట 09 నుంచి 15 జూన్ వరకు "ఒంటరితనం అవగాహన వారోత్సవాలు లేదా లోన్లీనెస్ అవేర్‌నెస్ వీక్" పాటించడం జరుగుతోంది. 2025 ఒంటరితనం అవగాహన వారం ఇతివృత్తంగా "ఒంటరితనాన్ని ఐక్యతతో ఎదుర్కొందాం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తారు. సహజమైన మానవ భావోద్వేగ ఒంటరితనం పట్ల ప్రజల్లో కళంకంగా భావించబడుతున్న వేళ దానిని అధిగమించడానికి పౌర సమాజం కూడా కృషి చేయాలి. ఒంటరితనం పట్ల నిర్భయంగా, బహిరంగంగా చర్చలు చేయాలి. ఒంటరితనం వలయంలో చిక్కిన అభాగ్యులతో మాట్లాడుతూ వారితో మానవ సంబంధాలు, సంభాషణలు పెరిగే విధంగా చూద్దాం.

**ఒంటరితనం దుష్ప్రభావాలు:**

నిశ్శబ్ద రుగ్మతగా సమాజంలో వ్యాపిస్తున్న ఒంటరితనాన్ని ఒక దురాచారంగా లేదా ప్రతిష్టకు మచ్చగా నిలుస్తున్న వేళ దాని పట్ల అవగాహన కల్పించడం జరగాలి. దీర్ఘకాలం పాటు ఒంటరితనాన్ని అనుభవించిన వారిలో తీవ్రమైన అనారోగ్యాలు కలుగుతాయి. ఒంటరితనం హద్దులు మీరితే మతిమరుపు, హృదయనాళ అనారోగ్య సమస్యలు, స్ట్రోక్, నిరాశ, ఆందోళన, అకాల మరణాలు, అలసట, ఆత్మన్యూనత భావం, మానసి క ఒత్తిడి లాంటి అనారోగ్యాలు కలుగుతాయి. ఒంటరితనం ఫలితంగా శారీర క, మానసిక, భావోద్వేగ, సామాజిక ప్రతికూలతలతో పాటు మానవ సంబంధాల సమస్యలు ఉత్పన్నం అవుతాయి.

**ఏకాంతవాసం వల్ల ప్రయోజనాలు**

కొందరు వ్యక్తుల్లో ఒంటరితనం లేదా ఏకాంతవాసం పలు ప్రయోజనాలను కూడా కలిగిస్తుంది. వ్యక్తిగత ఎదుగుదల, ఆత్మ విమర్శ చేసుకునే అవకాశం, గత లోపాలను సరిదిద్దు కునే ఆలోచనలు, రేపటి ప్రణాళికల రచనలు, తనలోని బలాలు/ బలహీనతలను విశ్లేషించుకునే సదవకాశం, లక్ష్యాసాధన మార్గాల అన్వేషణలు, తన గూర్చి తాను ఆలోచించుకోవడం, సృజనశీల ఆలోచనలు, ఉత్పత్తికి ఊతం, ఏకాగ్రత పెరుగుదల, ఇతరుల ప్రభావాలకు దూరంగా స్వతంత్ర భావాలకు పట్టం కట్టడం, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, సమతుల సామాజిక సంబంధాల్లో ప్రగతి, ఆత్మ విమర్శకు అవకాశం, విశ్రాంతి దొరకడంతో రేపటికి శక్తిని కూడగట్టుకోవడం లాంటి అనేక ప్రయోజనాలు ఒంటరితనానికి లేదా ఏతడకాంత వాసానికి ఉంటాయి.

**ఒంటరితనాన్ని ఓడించడం ఎలా ?**

ఒంటరితనాన్ని ఓడించి చురుకుగా, సరదాగా సమాజంతో మమేకం అవుతూ జీవితాన్ని ఆస్వాదించడానికి కొని చిట్కాలను తెలుసుకుందాం. మిత్రులు, బంధువులు, కుటుంబ సభ్యులతో కలివిడిగా ఉండడం, చొరవ తీసుకొని ఇతరులతో మాట్లాడడం, మన అభిరుచులకు తగిన బంధువులు/మిత్రులతో ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ వేదికల్లో గడపడం, మనకు ఇష్టమైన పనులను చేసి ఆలడనందాన్ని పొందడం, మన భావాలను దగ్గరి వారితో పంచుకోవడం/పరిష్కార మార్గాలను తెలుసుకోవడం, ఒంటరిగా, ముభావంగా ఉండే వారికి దగ్గర కావడం లాంటి చర్యలు ఒంటరితనమనే రుగ్మతను దూరం చేస్తాయి. ఒంటరితనాన్ని పరిమితం చేస్తూ, పౌర సమాజంతో దగ్గరవుతూ, సంతోష సాగరంలో మునుగుతూ, జీవితాన్ని సుసంపన్నం చేసుకుంటూ, ఎంపిక చేసుకున్న లక్ష్యాలను అధిగమిస్తూ, అందరి మన్ననలు పొందుతూ, చలాకీగా ప్రవర్తిస్తూ ఆయుకారోగ్యాలతో జీవితాంతం ఆనందంగా ఉందాం, ఆనందాన్ని పంచుదాం.

- డా: బుర్ర మధుసూదన్ రెడ్డి, 9949700037

# ఓటమి ఎరుగని నాయకురాలు 'నందిని సత్పతి'

**జూన్ 9న నందిని సత్పతి జయంతి**

ఆమె ఒక రాష్ట్రపు తొలి మహిళా ముఖ్యమంత్రి. దేశంలో ముఖ్య మంత్రి పదవిని చేపట్టిన ద్వితీయ మహిళ. ఐదున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో ఓటమి ఎరుగని ప్రజా విశ్వాసాన్ని చూరగొన్న నాయకురాలు. భారత దేశాన్ని అప్రతి హతంగా కొంతకాలం ఏలిన దేశ తొలి తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ కి అత్యంత సన్నిహితురాలు, విశ్వస నీయురాలు. ఆమెనే ఐరన్ లేడీ ఆఫ్ ఒడిశాగా పేరెన్నిక గన్న నందిని సత్పతి. నందిని సత్పతీ (1931 జూన్ 9 - 2006 ఆగస్టు 4), జూన్ 1972 నుంచి డిసెంబరు 1976 వరకు ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేశారు. 1931 జూన్ 9న ఆమె జన్మించారు. ఆమె తండ్రి పద్మభూషణ్ కలాంది చరణ్ పాణిగ్రాహి ఒడిశాకు చెందిన సుప్రసిద్ధ వ్యక్తి. ఆమె తాత స్వనేశ్వర్ పాణిగ్రాహి గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు. ఆమె మామ భగవతి చరణ్ పాణిగ్రాహి ఒడిశాలో కమ్యూనిస్ట్ పార్టీ స్థాపకులు. ఆమె రెండుసార్లు ధెంకనల్ నుండి ఎంపీగా ఎన్నికయ్యారు. 1972 లో, సార్వత్రిక ఎన్నికల్లో ఒడిశాలోని నలుగురు మాజీ ముఖ్య మంత్రులతో ఆమె ఒంటరి పోరాటం చేసి విజయం సాధించారు. రావెన్షా కళాశాలలో ఒడియాలో ఆర్ట్స్ లో మాస్టర్స్ డిగ్రీ చదివేటప్పుడు, ఆమె కమ్యూనిస్ట్ పార్టీ విద్యార్థి శాఖ అయిన స్టూడెంట్ ఫెడరేషన్ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనేవారు. 1951లో కళాశాల విద్యకు రుసుములు పెరిగిన నేపథ్యంలో ఒడిశాలో విద్యార్థులు నిరసన ఉద్యమం ప్రారంభించారు. ఆ తరువాత అది దేశవ్యాప్త ఉద్యమంగా రూపుదాల్చింది. ఆ ఉద్యమానికి నందిని నాయకత్వం వహించారు. ఆ సమయంలో ఆమెపై లాఠీ చార్జి కూడా



జరిగింది. మిగిలిన ఆందోళన కారులతో పాటు నందినిని కూడా జైలులో పెట్టారు. అక్కడే మరో విద్యార్థి నాయకుడు దేవేంద్ర సత్పతీని కలిశారు ఆమె. తరువాత వారిద్దరూ వివాహం చేసుకున్నారు. దేవేంద్ర ధేన్కనల్ నియోజకవర్గం నుంచి లోక్ సభకు ఎంపిగా రెండు సార్లు ఎన్నికయ్యారు. నందిని సత్పతి 1962 లో రాజ్యసభలో ప్రవేశించారు. 1966 లో ఇందిరా గాంధీ ప్రధాని అయిన తరువాత, నందిని సత్పతిని తన మంత్రివర్గంలో సమాచార, ప్రసార ఉప మంత్రిగా, తదుపరి మంత్రిగా నియమించు కున్నారు. నందిని సత్పతిని ప్రధానమంత్రి ఇందిరా గాంధీ రాజకీయములో కుడి భుజంగా భావించే వారు. బిజు పట్నాయక్ మరికొంత మంది కాంగ్రెస్ పార్టీ నుండి నిష్క్రమించిన కారణంగా 1972 లో నందిని సత్పతి ఒడిశాకు తిరిగి వచ్చి, ముఖ్యమంత్రి (జూన్ 1972 నుండి 1976 డిసెంబర్వ) అయ్యారు. అలా ఒడిశా మొదటి మహిళా ముఖ్యమంత్రిగా ఉన్నారు. భారత దేశంలో ముఖ్యమంత్రి అయిన రెండవ మహిళగా చరిత్రలో నిలిచారు. ఆమె వ్యక్తిత్వంలో ఫైర్ బ్రాండ్ నాయకత్వాన్ని గుర్తించిన ఇందిరా గాంధీ ఆశీస్సులతో నందిని ముఖ్యమంత్రిగా తొలి సారిగా జూన్ 14, 1972 లో బాధ్యతలు స్వీకరించారు. భారత దేశంలో ఎమర్జెన్సీ విధించినప్పుడు ఆమె పదవీకాలం ఒక సంవత్సరంలో ముగిసింది. మార్చి 6, 1973 నుండి డిసెంబర్ 16, 1976 వరకు ఆమె రెండవసారి తిరిగి ఎన్నికయ్యారు. నందిని సత్పతిని 'ఐరన్ లేడీ ఆఫ్ ఒడిశా' అని పిలిచేవారు. నందిని సత్పతి రాజకీయాలలోనే గాక ఒక రచయితగా గుర్తింపు పొందారు. ఆమె తస్లిమా నస్రీన్ నవల లజ్జాను ఒడియాలోకి అనువదించారు. అది ఆమె చేసిన ప్రధాన సాహిత్య రచన. నందిని సత్పతి సాహిత్య రచనలు ఇతర భాషల లోకి అనువదించబడి ప్రచురించ బడ్డాయి. ఒడియా సాహిత్యానికి ఆమె చేసిన కృషికి, ఆమె 1998 లో సాహిత్య భారతి సమ్మాన్ అవార్డును అందుకుంది. నందిని సత్పతి ముఖ్యమంత్రిగా ఒడిశా రాష్ట్ర అభివృ ద్ధికి ఎనలేని కృషి చేశారు. ఆమె ముఖ్య మంత్రిగా పనిచేసినప్పుడు, ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ ప్రకటించిన జాతీయ అత్యవసర పరిస్థితి ఆమె రాజకీయ జీవితంలో కష్టతరమైన సవాలు. కొందరు రాజకీయ నాయకులను అరెస్టు చేయడంతో ఆమె విమర్శలు ఎదుర్కొన్నారు. అల్లకల్లోల సమయంలో ఆమె చేసిన మితిమీరిన చర్యలకు ఆమె ఎప్పుడూ మద్దతు ఇవ్వలేదు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆమె చేసిన పనితీరు దాదాపు ప్రతి రంగంలోనూ వృద్ధిని సాధించింది. ముఖ్యంగా, మహిళల సాధికారత, గ్రామీణ వృద్ధి, కళ ,సంస్కృతి , విద్య వంటి రంగాలలో, ఆమె విశేషమైన చర్యలు తీసుకున్నారు. ఆ కార్యక్రమాలు నేటి వరకు ప్రజల జ్ఞాపకాలలో మరవలేనిది రాజకీయ పరిశీకులు పేర్కొంటారు. రైతులు లేదా వ్యవసాయ దారులు కాని భూములను తమ ఆధీనంలో ఉంచిన కొద్దిమంది వ్యక్తుల చేతుల నుండి భూములను విడిపించే ప్రత్యేకమైన భూ సంస్కరణల చట్టాన్ని తీసుకురావడం ఒక చరిత్రగా ఒడిశా రాష్ట్ర ప్రజలలో మిగిలి పోతుంది. తన యాభై-ఐదు సంవత్సరాల రాజకీయ జీవితంలో, ఆమె ఎన్నికలలో ఒక్క ఓటమిని కూడా ఎదుర్కోలేదు. ఎన్నికలలో ఆమె నలుగురు మాజీ ముఖ్యమంత్రులతో పోరాడి వారందరినీ ఓడించిన రికార్డును సొంతం చేసుకున్నారు. నందిని సత్పతి 2006 ఆగస్టు 4న భువనేశ్వర్‌లోని తన నివాసంలో అనారోగ్యంతో మరణించారు.

- రామ కిష్టయ్య సంగన భట్ల : 9440595494

# 63 వసంతాల గుండమ్మ కథ చిత్రరాజం

## గుండమ్మ కథ చిత్ర నిర్మాణ నేపథ్యం

తెలుగు ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసి, నాటి, నేటి తరాల సినిమా ప్రేక్షకుల ఆదరాన్ని చూరగొన్న అలనాటి చిత్రరాజం గుండమ్మ కథ. తెలుగు చిత్ర సీమలో క్షణం తీరిక దొరకని అగ్రశ్రేణి నటులతో నిర్మించిన మల్టీ స్టారర్ సినిమా అది. 1962 జూన్ 7న విడుదలై 62 వసంతాలు పూర్తి చేసుకున్న ఆ చిత్రం నిర్మాణం వెనక విశేషాలు ఎన్నో... ఎన్నెన్నో... ఎన్టీఆర్, ఏఎన్నార్ లాంటి హీరోలు ఉన్నా, "గుండమ్మ కథ" అని సూర్యకాంతం పాత్ర పేరుమీద సినిమా పేరు పెట్టడమే గొప్ప వైవిధ్యం. జానపద బ్రహ్మగా పేరొందిన విఠలాచార్య కన్నడంలో "మనె తుంబిద హెణ్ణు" పేరిట కుటుంబ కథాచిత్రాన్ని ముందుగా తీశారు. నిర్మాత అయిన విఠలాచార్య, చిత్ర నిర్మాణానికి వాహినీ స్టూడియోస్ అధినేత బి.నాగిరెడ్డి సహకారం తీసుకున్నారు. ఆ కృతజ్ఞతతో నాగిరెడ్డి అడగగానే సినిమా హక్కులను విఠలాచార్య ఆయనకి ఇచ్చేశారు.. అయితే ఇందులో గుండమ్మ కుటుంబ వ్యవహారాలు నాటకీయంగా సాగుతూ, నాగిరెడ్డికి తమాషాగా అనిపించాయి. దాంతో విజయా ప్రొడక్షన్స్ చరిత్రలోనే "తొలిసారి ఓ రీమేక్" చేసేందుకు సిద్ధపడ్డారు. కథలో చిన్న చిన్న మార్పులు చేసి డి.వి.నరసరాజుతో ట్రీట్మెంట్, మాటలు రాయించారు నాగిరెడ్డి. సినిమాకు దర్శకునిగా నాగిరెడ్డి సోదరుడు బి.ఎన్.రెడ్డిని అనుకున్నారు. అయితే బి.ఎన్.రెడ్డి కళాత్మక చిత్రాల తరహా దర్శకుడు కావడమూ, ఇది ఆయన తరహా సినిమా కాకపోవడంతో పాటు బి.ఎన్.రెడ్డి లాంటి అగ్ర దర్శకుడు ఓ రీమేక్ సినిమా చేస్తే బాగుండ దన్న ఆలోచనతో, నాగిరెడ్డే ఇతర దర్శకునితో చేద్దామని నిర్ణయించు కున్నారు. పి.పుల్లయ్య దర్శకత్వం వహిస్తే బావుంటుందని, ఆయనకు నరసరాజు సిద్ధం చేసిన డైలాగ్ వెర్షన్ పంపారు. అది చదివిన పుల్లయ్య ఈ కథ, ట్రీట్మెంట్ నాకు నచ్చలేదు అని ప్రాజెక్టు నుంచి తప్పుకున్నారు. దాంతో సినిమా నిర్మాణం మళ్ళీ వెనుక బడింది. ఈ స్క్రిప్ట్ తన సన్నిహితుడు, సహ నిర్మాత, రచయిత అయిన చక్రపాణికి ఇచ్చారు నాగిరెడ్డి. అయితే చక్రపాణికి గుండమ్మ కుటుంబ వ్యవహారాలు, ఆ పాత్రలు బాగా నచ్చిన నాగిరెడ్డి మాత్రం ఎలాగైనా సినిమా తీయాల్సిందేనన్న పట్టుదలతో ఉండిరి. ఇక చక్రపాణి



మొత్తం స్క్రిప్టును తిరగరాసే పనిలో, "విలియం షేక్స్పియర్ రాసిన ద టేమింగ్ ఆఫ్ ద ష్రూ" నాటకంలో కథానాయికల పాత్రలను, వారి స్వభావాలను ఆధారం చేసుకుని కథను తిరగ రాశారు. సినిమాకు దర్శకునిగా చివరకు కమలాకర కామేశ్వరరావుని ఎంచుకున్నారు నాగిరెడ్డి. తర్వాత చక్రపాణి తిరగ రాసిన కథకు ట్రీట్మెంట్, సీనిక్ ఆర్డర్ కోసం చక్రపాణితో, కమలాకర కామేశ్వరరావు, డి.వి.నరసరాజు కథా పర చర్చలు జరిపారు. ఆ చర్చల్లో భాగంగా అప్పటివరకూ ఉన్న గుండమ్మ భర్త పాత్రను తొలగించి, గుండమ్మను వితంతువుగా చూపిద్దామని చక్రపాణి నిర్ణయించారు. మిగతా గుండమ్మ కుటుంబాన్నంతా యధాతథంగా వాడుకున్నారు. సినిమా అనుకున్ననాడే గుండమ్మ పాత్రకు సూర్యకాంతం అయితేనే సరిపోతారని భావించారు. గుండమ్మ నిజానికి తెలుగుపేరు కాదు కన్నడ పేరు. కన్నడంలోని ఈ సినిమా మాతృకలో ఓ పాత్ర పేరు గుండమ్మ. కథను తిరగరాసే క్రమంలో ఆ గుండమ్మ పాత్రను ప్రధానపాత్రగా చేసుకుని, అదే పేరు పెట్టాలని నిర్ణయించారు చక్రపాణి. , "ఇందులో ఏముంది, పెడితే అదే తెలుగు పేరు అవుతుంది" అని గుండమ్మ అన్న పేరే ఖాయం చేశారు. సినిమాలో నటించిన ఇద్దరు కథానాయకులు ఎన్టీఆర్, ఏఎన్నార్ అప్పటికే తెలుగు సినిమా పరిశ్రమలో టాప్ హీరోలు. సినిమా విడుదల సమయంలో టైటిల్స్ లో ఎవరి పేరు ముందు వేయాలి, ఎవరిది తర్వాత వేయాలి వంటి సందేహాలు వచ్చాయి. అయితే పరిష్కార మార్గంగా అసలు తెరపై పేర్లే వేయకుండా ఫోటోలు చూపించాలని నిర్ణయించు కున్నారు. మొదట ఎన్టీ రామారావు, నాగేశ్వరరావు, సావిత్రి, జమున, ఎస్వీ రంగారావుల ఫోటోలు ఒకేసారి తెరపై వేసి, తర్వాత ఒకేసారి సూర్యకాంతం, ఛాయాదేవి, రమణారెడ్డి, హరనాథ్, ఎల్.విజయలక్ష్మిల ఫోటోలు వేశారు. సినిమాలో ముఖ్యపాత్రలు వేసిన ఎన్టీ రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, సావిత్రి, ఎస్.వి. రంగారావు, సూర్యకాంతం తదితరులు పరిశ్రమలో చాలా బిజీ ఆర్టిస్టులు. వీళ్ళందరిపై ఒకేసారి షూటింగ్ చేయాలంటే వాళ్ళ డేట్స్ కలిసేవి కాదు. విజయా వారికి చెందిన వాహినీ స్టూడియోలో గుండమ్మ ఇంటి సెట్ వేసి ఉంచారు. రోజూ ఉదయం చక్రపాణి ఆఫీసుకు వెళ్లి, రామారావు, సావిత్రి, నాగేశ్వరరావు, ఎస్వీఆర్ మొదలైన నటులకు ఫోన్ చేసేవారు. ఫోన్లో ఆరోజు వాళ్ళ షెడ్యూల్ ఏమిటో కనుక్కునే వారు. వచ్చిన వాళ్ళలో స్క్రిప్ట్ ని బట్టి వాళ్ళ మధ్య కాంబినేషన్ సీన్లు చూసుకుని షూటింగ్ చేసేవారు. సినిమాలో "కోలో కోలోయన్న" పాట ఎన్టీఆర్ - సావిత్రి, ఏఎన్నార్ - జమున జంటలు పక్కపక్కనే ఉండి పాడుకుంటున్నట్టు చూపించారు. కానీ నలుగురు ఒకేసారి కలిసి చేయనే లేదు. ఎవరికి ఎప్పుడు ఖాళీవుంటే వారితో అప్పుడు పాటను తీసేశారు. ఎడిటింగ్ లో ఆ తేడాలు తెలియ కుండా బహు జాగ్రత్తపడ్డారు. సినిమా విడుదలకు ఇంకా పదిరోజుల సమయం ఉందనగానే, ఎల్వీ ప్రసాద్ ఇంట్లో జరిగిన పెళ్ళి వేడుకల్లో గుండమ్మ కథ సినిమాను ప్రదర్శించగా సినీ రంగ ప్రముఖులు పలువురు విమర్శనాస్త్రాలు సంధించారు. నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, సావిత్రి, జమున, ఎస్.వి.రంగారావు, సూర్యకాంతం, ఛాయాదేవి , రమణారెడ్డి , హేమలత , హరనాథ్ , ఎల్ విజయలక్ష్మి , ముక్కామల, ఋష్యేంద్ర మణి, రాజనాల తదితర అగ్ర నేతల మేలు కలయిక కూర్పుతో, గుండమ్మకథ సినిమా జూన్ 7, 1962న రాష్ట్ర వ్యాప్తంగా విడుదలై హౌస్ ఫుల్ కలెక్షన్లతో నడిచి సదరు విమర్శలను త్రిప్పి కొట్టి, రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే. ఎంత హాయి ఈ రేయి, ఎంత మధుర మీ హాయిబీ కోలోకోలో యన్నకోలో నాసామి కోమ్మలిద్దరు మాంచిజోడుబీ ప్రేమయాత్రలకు బృందావనము నందనవనము ఏలనోబీ మౌనముగా నీ మనసు పాడిన వేణుగానమును వింటిలేబీ లేచింది నిద్ర లేచింది మహిళాలోకం దద్దరిల్లింది పురుష ప్రపంచంబీ వేషము మార్చెనూ భాషను మార్చెను మోసము నేర్చెను అసలు తానే మారెనుబీ సన్నగవీచే చల్లగాలికి కనులు మూసినా కలలాయేబీ అలిగిన వేళనే చూడాలి గోకుల కృష్ణుని అందాలూ లాంటి పాటలు చిరస్థాయిగా నిలిచాయి.

# అమరావతిలో గూగుల్ క్యాంపస్..!

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో గూగుల్ సంస్థ అడుగుపెట్టబోతోంది. ఈ భారీ ప్రాజెక్ట్ రాష్ట్ర అభివృద్ధిలో కీలకం కానుంది. అమరావతి రీజియన్ పునర్నిర్మాణానికి ఈ ప్రాజెక్ట్ గేమ్ చేంజర్ అవుతుందనే ఆశలు వ్యక్తమవుతున్నాయి. అమరావతి రాజధాని వేగంగా అభివృద్ధి చెందాలంటే గూగుల్, క్వాంటమ్ వ్యాలీ లాంటి కీలక ప్రాజెక్టుల్ని త్వరగా స్థాపించాలన్నది చంద్రబాబు సర్కార్ ఉద్దేశం. ఇందులో భాగంగా ఏకంగా గూగుల్ కంపెనీని మెప్పించి ఒప్పించి అమరావతిలో ఏర్పాటు చేయించేలా పెద్ద ఎత్తున ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆ ప్రయత్నాలు దాదాపుగా సత్ఫలితాలు ఇస్తున్నాయనే చెప్పాలి. ఈ క్రమంలో అనంతవరం నెక్కల్లు మధ్యలో అమరావతి ప్రధాన రహదారి ఈ-8 పక్కన సర్వే నెంబర్లు 10, 12, 13, 15, 16ల్లో ఉన్న సుమారు 143 ఎకరాల స్థలాన్ని గూగుల్‌కు కేటాయించేందుకు ముందు కొచ్చింది.

**ఎయిర్‌పోర్టు, రైల్వే జంక్షన్‌కు దగ్గరగా ఈ ప్రాంతం...**



ఈ ప్రాంతం అటు విమానాశ్రయం, రైల్వే జంక్షన్, గుంటూరు - విజయవాడ హైవే, అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్‌కు సమీపంలో ఉండటంతో వ్యూహాత్మకంగా చాలా ముఖ్యమైన ప్రదేశంగా భావిస్తున్నారు. ఇప్పటికే గూగుల్ సంస్థ ప్రతినిధులు సీఆర్డీఏ అధికారులతో కలిసి నెక్కల్లు ప్రాంతంలో భూమిని పరిశీలించారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఈ స్థలం అనుకూలంగా ఉంటుందా అన్న దానిపై మౌలిక సదుపాయాలను అధ్యయనం చేసినట్టు సమాచారం. మొదటి విడతగా డేటా సెంటర్, ఐటి సర్వీసుల కేంద్రం, ఆఫీసు క్యాంపస్ నిర్మాణానికి గూగుల్ ఆసక్తి చూపినట్టు తెలుస్తోంది.

**అమరావతిని ప్రపంచ స్థాయి టెక్నాలజీ నగరంగా అభివృద్ధి చేసే ప్లాన్...**

అమరావతిని ప్రపంచ స్థాయి టెక్నాలజీ, ఆర్థిక, పాలనాపరమైన కేంద్రంగా అభివృద్ధి చేయాలని స్పష్టమైన సంకల్పం తీసుకుంది కూటమి ప్రభుత్వం. ఈ క్రమంలో గూగుల్ వంటి దిగ్గజ సంస్థలను రాష్ట్రానికి ఆకర్షించడం ద్వారా అంతర్జాతీయ పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు, నూతన మౌలిక వసతులు ఆవిర్భవించనున్నాయి. గూగుల్ రాకతో రాష్ట్రాన్ని మరింత ప్రముఖ కంపెనీలు తరలివస్తాయని.. అమరావతి బ్రాండ్ వాల్యూ కూడా పెరుగుతోందని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. క్వాంటమ్ వ్యాలీకి ఇది కలిసొచ్చే అంశమని యోచిస్తోంది. గూగుల్ క్యాంపస్‌లో డేటా సెంటర్‌లు, ఆపరేషన్ టవర్లు, ఇన్నొవేషన్ లాబ్స్, రీసెర్చ్ హబ్‌లు ఏర్పాటవుతాయి. ఈ ప్రాజెక్టు పూర్తి స్థాయిలో అమలైతే దాదాపు 8 వేల మందికి ప్రత్యక్షంగా, మరో 20 వేల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుంది.

# పెళ్లింట పిడుగు లాంటి విషాదం..

## ఊరుఊరంతా శోకసంద్రమే!

**విజయనగరం, జూన్ 8:** విజయనగరం జిల్లాలో జరిగిన ఓ హృదయ విదారక ఘటన అందరినీ కలిచివేస్తుంది. తెర్లాం మండలం మండలం విజయరాంపురం గ్రామానికి చెందిన రామిశెట్టి అనే దుస్తుల వ్యాపారి జీవనోపాధి కోసం బట్టలు వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆయన భార్య పి వెంకటమ్మ (42) ఇంట్లోనే ఉంటూ, ఇద్దరు ఆడపిల్లలు, పశువుల సంరక్షణ బాధ్యతలు నిర్వర్తిస్తూ కుటుంబాన్ని నడిపిస్తుంది. ఎంతో కష్టపడి, పైసా పైసా కూడ పెట్టి పిల్లల భవిష్యత్తు కోసం భార్యాభర్తలు ఇద్దరు పని చేస్తున్నారు. అందులో భాగంగా రెండో కుమార్తె గౌరి పెళ్లి మే 20న ఘనంగా జరిగింది. వీరి ఇంట్లో పెళ్లి లాంఛనాలు, పెళ్లి సందడి ముగియక ముందే విషాదం వీరి కుటుంబాన్ని చుట్టుముట్టింది. శుక్రవారం రోజు వెంకటమ్మ ఇంటికి సమీపంలోని పశువులశాలలో ఉన్న పశువులకు దాణా పెడుతుండగా, అకాల వానలో పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందారు. ఇది చూసిన చుట్టుపక్కలవారు ఒక్కసారిగా షాక్‌కు



గురయ్యారు. వెంటనే అధికారులకు సమాచారం అందించారు. పిడుగు ప్రమాదంతో ఒక సామాన్య కుటుంబానికి తీరని నష్టాన్ని మిగిల్చింది. రెండో కుమార్తె వివాహం జరిగిన కుటుంబంలో తల్లి మరణం కుటుంబ సభ్యులను కుంగదీసింది. పచ్చని పందిరి వేసిన అదే ప్రాంగణంలో పిడుగుపాటుతో ప్రాణాలు కోల్పోవడంతో గ్రామమంతా విషాదంలో మునిగింది. ప్రభుత్వం కుటుంబానికి ఆర్థికంగా ఆదుకుని అండగా నిలవాలని గ్రామస్థులు కోరుతున్నారు. అధికారులు స్పందించి వెంకట లక్ష్మి కుటుంబానికి నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఆ గ్రామానికి కాపలాగా ముత్యాలమ్మ

**తాటిచెట్టులోనే వెలసిన అమ్మవారు**

గ్రామ దేవతలకు భిన్న రూపాలు కనిపిస్తుంటాయి. కానీ పశ్చిమగోదావరిజిల్లా మొగల్తూరు ప్రాంతం లోని ముత్యాలపల్లి గ్రామంలో శ్రీ బండి ముత్యాలమ్మ కు విగ్రహం, రూపం ఉండదు. తాటి చెట్టు మొదలును అమ్మవారిగా భక్తులు కొలుస్తారు. ఘనంగా జరుగుతున్న ఉత్సవాలని నిర్వహిస్తారు. తీర ప్రాంత ప్రజల ఆరాధ్య దేవతగా వెలుగొందుతున్న శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారు కు విగ్రహం గానీ రూపం గానీ లేదు తాడిచెట్టు మొదలు నీ అమ్మవారిగా పూజలు చేస్తూ ఉంటారు. తాడి చెట్టు చుట్టూ నిర్మించిన ప్రాకారమే ఆలయముగా విరాజిల్లుతుంది. భక్తులు కోరిన కోరికలు తీరుతుండటంతో తీర ప్రాంత వాసులే కాక రాష్ట్రవ్యాప్తంగా అమ్మవారిని భక్తులు కొలుస్తున్నారు . ఈ అమ్మవారి జాతర మూడు సంవత్సరాల ఒకసారి ఘనంగా నెల రోజులు పాటు నిర్వహిస్తారు . ఈ జాతరలో అన్ని వర్గాల ప్రజలు మమేకమవుతారు. ఈ జాతరలో ఉభయ గోదావరి జిల్లాల నుండే కాక తెలంగాణ రాష్ట్రం నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చి అమ్మవారికి మొక్కుబడులు చెల్లించుకుని వెళ్తారు. ఆలయ నిర్మాణం ఎలా జరిగింది: బ్రిటిష్ పాలనలో ముత్యాలపల్లి గ్రామానికి చెందిన కరణం, మునసబులుగా చెన్నాప్రగడ, దాసరి వంశీ యలు ఉండేవారు. ముత్యాలపల్లి ప్రాంతంలో వసూలు చేసిన నాణాల రూపంలో ఉండే పన్నుల మొత్తాన్ని బ్రిటిష్ ప్రభుత్వానికి జమ చేసేందుకు జలమార్గం ద్వారా మద్రాసు వెళ్ళారు. వీరు అక్కడ ఒక సత్రంలో బసచేసి శిస్తు చెల్లిం చాల్సిన నాణాలు లెక్కించగా నాలుగు నాణాలు తగ్గాయి. నాణాలు తక్కువ కావడంతో వారు వాటిని ఎలా సమకూర్చాలంటూ ఆలోచిస్తూ నిద్రలోకి జారుకోగా బండి ముత్యాలమ్మ వీరికి కలలోకి వచ్చి నా పేరు బండి ముత్యాలమ్మను మీరు పడుకున్న సత్రం ఎదురుగా ఉన్నాను. నన్ను మీతో తీసుకువెళ్ళండి





అని అమ్మవారు ఆదేశించారు. నిద్రలేచిన కరణం, మునసబులు తిరిగి నాణాలు లెక్కించుకోగా అవి సరిపోయాయి. ఇది అమ్మవారి మహిమగా వారు గుర్తించారు. అయితే అమ్మవారి రూపం ఎలా గుర్తించాలో తెలియలేదు. వారు తిరుగు ప్రయాణంలో మద్రాసు నుండి విజయవాడకు చేరుకొని అక్కడ పడవ ప్రయాణంతో ముత్యాలపల్లి కి బయలుదేరగా పడవ నిండా మట్టిరాళ్ళు కనిపించాయి. వాటిలో మూడు రాళ్ళు ప్రత్యేకంగా ఉండటంతో వాటిని అమ్మవారి రూపంగా భావించారు. మరలా అమ్మవారు కనిపించి వీటిని ముత్యాలపల్లి గ్రామంలో ఈశాన్యం మూలగా ఉన్న పొన్నాలవారి తోటలోని తాడిచెట్టుకింద ప్రతిష్టించమని ఆదేశించడంతో మొదటి రాయిని ముత్యా లమ్మగా, రెండవ రాయి మారెమ్మ గానూ, మూడవ రాయి పోతు రాజుగా బావించి ప్రతిష్టించారు.


అప్పటి నుండి తాడి చెట్టు రూపంలో అమ్మవారు పూజలందుకుంటున్నారు. తీర ప్రాంత ప్రజ లు తమ ఇంట్లో జరిగే శుభకార్యములు ముందుగా అమ్మవారి కి పూజ చేయడం అమ్మ వారీ పాదాలు వద్ద పెళ్ళి, గృహప్రవేశాలు, ఇతర ఆహ్వాన పత్రాలు పెట్టి పూజించి తర్వాత వాటిని బంధువులకు పంపిణీ చేస్తారు. అలాగే ముత్యాలపల్లి ప్రాంతంలో ఎక్కువగా తమ పిల్లలకు ముత్యాలమ్మ, లేదా ముత్యారావు, మత్యాలరాజు ఇలా అమ్మవారి పేరు వచ్చేలా తమ బిడ్డలకు నామకరణం చేస్తుంటారు. ముత్యాలపల్లి బండి ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహో త్సవాలు ప్రతీ మూడు సంవత్సరాలకు ఒకసారి నాలుగవ సంవత్సరం రాకుండా నిర్వహించడం ఆనవాయితీ. జాతర కు ముందు అమ్మవారిని నిలబెట్టే పూరి గుడిసే, పందిర రాడ్డులు, తోరణాలు కట్టడం, అఖండ జ్యోతి వెలిగించడం, అమ్మవారిని సాగనంపడం, మొదటి మొక్కుబడి తీర్చడం తదితర విషయాల్లో కుల భేదం లేకుండా పలు సామాజిక వర్గాలు తమ తమ విధులు నిర్వహించడం ఆనవాయితీ. మే 13న మొదలైన జాతర మహోత్సవాలు, 25వ తేదీ నుంచి ఆలయం వద్ద ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈనెల 9వ తేది రాత్రి జరిగే జాతరకు సుమారు పది లక్షల మంది భక్తులు తరలివస్తారని అంచనా వేస్తున్నారు. ఆలయం వద్ద భారీ విద్యుత్ దీపాలంకరణలతో పాటు స్వాగత ద్వారాలు ఏర్పాటు చేశారు. 9 వ తేదీ రాత్రి అమ్మవారిని బండిపై ఉంచి గ్రామంలో తిప్పుతారు అనంతరం భక్తులు తమ మొక్కులు చెల్లించుకుంటారు.

## ఫ్రెండ్స్‌ను కలిసేందుకు వెళ్లి,

# కూర్చున్న చోటే కూర్చున్నట్టు కాలిపోయాడు

**అసలేం జరిగింది..!**

బెంగుళూరులో కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. భార్యా, పిల్లలను చూసుకునేందుకు ఇంటికి వచ్చాడు. సరదాగా స్నేహితులతో కలిసి ఆ రాత్రి ఊరి శివారులో మద్యం తాగాడు. అక్కడ ఏం జరిగిందో, ఎందుకు జరిగిందో తెలియదు.. తెల్లారేసరికి ఒళ్ళు కాలిపోయి కూర్చున్న చోటులోనే కూర్చున్నట్టు మృత్యువాత పడ్డాడు. కూర్చున్న స్థితిలో ఒళ్ళు గగుర్పొడిచేలా ఒళ్ళంతా కాలిపోయి ఉన్న యువకుడి మృతదేహాన్ని చూసిన స్థానికులు భయంతో పరుగులు పెట్టారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఏం జరిగిందో తెలుసుకునేందుకు, చనిపోయిన యువకుడి గురించి ఆరాతీస్తూ పెద్ద సంఖ్యలో ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు విచారణ చేపట్టారు. మృతుడితో ఆ రాత్రి ఎవరెవరు ఉన్నారో ఆరా తీస్తున్నారు. ప్రకాశం జిల్లాలో జరిగిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఒంగోలు సమీపంలోని ముక్తినూతలపాడు గ్రామానికి చెందిన 29 ఏళ్ళ బొడ్డపాటి ద్రోణాచలం అలియాస్ రాజా గ్రామ శివారులో అనుమానాస్పద స్థితిలో శవమై కనిపించాడు. బెంగుళూరులో కారు డ్రైవర్‌గా పనిచేస్తున్న ద్రోణాచలం నాలుగు రోజుల క్రితం భార్యాపిల్లలను చూసుకునేందుకు స్వగ్రామం వచ్చాడు. భార్య పుట్టిల్లు సత్తెనపల్లికి వెళ్ళి భార్య, ఏడునెలల కొడుకును చూసుకుని తిరిగి ముక్తి నూతలపాడు వచ్చాడు. సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్ళాడు. మద్యం తాగే అలవాటు ఉన్న ద్రోణాచలం ఎప్పటిలాగే స్నేహితులతో కలిసి గ్రామ శివారులోని ఓ రియల్ వెంచర్‌లో సిట్టింగ్ వేశారు. రాత్రి 10 గంటలైంది. ద్రోణాచలం ఇంటికి రాకపోవడంతో అతని సెల్‌ఫోన్‌కు తల్లిదండ్రులు ఫోన్ చేశారు. స్విచ్చాఫ్ వచ్చింది. తిరిగి సత్తెనపల్లిలో ఉన్న భార్య దగ్గరకు వెళ్ళి ఉంటాడన్న



అనుమానంతో అక్కడికి కూడా ఫోన్ చేశారు. సత్తెనపల్లికి కూడా రాలేదని భార్య చెప్పడంతో ఇక రాత్రంతా ద్రోణాచలం ఆచూకీ కోసం కుటుంబసభ్యులు అతనికి ఫోన్ చేస్తూనే ఉన్నారు. ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్విచ్ ఆఫ్ వస్తోంది. తెల్లారినా అదే పరిస్థితి ఉండటంతో బంధువులతో కలిసి ద్రోణాచలం కోసం తల్లిదండ్రులు గాలించారు. మరుసటి రోజు సాయంత్రానికి గ్రామస్థులు ఫోన్ చేసి ద్రోణాచలం మృతదేహం గ్రామ శివారులో లభ్యమైందని చెప్పడంతో తల్లిదండ్రులు కుప్పకూలిపోయారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. తమ బిడ్డకు గ్రామంలో ఎవరితో విభేదాలు లేవని, అప్పడప్పుడు మద్యం తాగుతాడని తల్లిదండ్రులు చెబుతున్నారు. భార్య, చంటిబడ్డలు అనాథలయ్యారంటూ భోరున విలపిస్తున్నారు.

**అసలేం జరిగింది.. కలిసి మద్యం తాగిన స్నేహితులెక్కడ..?**

ముక్తినూతలపాడు శివారులో కాలిపోయిన స్థితిలో మృతదేహం పడి ఉందని సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు కూర్చున్న చోటే కూర్చుని ఉండగానే చనిపోయిన స్థితిలో ఉన్నట్టు గుర్తించారు. మృతదేహం ముక్తినూతలపాడు గ్రామానికి చెందిన కారు డ్రైవర్ బోడపాటి ద్రోణాచలం అలియాస్ రాజాదిగా గుర్తించారు. మృతుని ఒంటి నిండా కాలిన గాయాలు ఉన్నాయి. ఘటనా స్థలంలో పాక్షికంగా కాలిన సెల్‌ఫోన్, ఆ పక్కన మందు బాటిళ్ళు కనిపించాయి. అంతే కాకుండా మృతుడి చేతి వేళ్ళు తెగిపడి కొద్దదూరంలో కనిపించాయి. ఒంటిపై ఉన్న దుస్తులు కూడా కాలిపోయాయి. కాళ్ళకు ఉన్న బూట్లు మాత్రం అలాగే ఉన్నాయి. రాత్రి మద్యం తాగిన స్నేహితుల మధ్య గొడవ జరిగి అతడిని చంపేసి, ఒంటిపై పెట్రోల్ పోసి తగుల బెట్టారా..? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ద్రోణాచలంతో ఆ రాత్రి మద్యం సేవించిన వారి వివరాల కోసం పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఈ ఘటనపై హత్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని, త్వరలోనే నిందితులను పట్టుకుంటామని ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు తెలిపారు.

# బ్లాక్ బర్లీ రైతులకు వర్రీ.. గిట్టుబాటు ధరలేక ఆందోళన


ఏపీలో పొగాకు రైతుల ఆందోళనలు కొనసాగుతున్నాయి. బ్లాక్ బర్లీ సాగు చేసిన రైతులు పంటకు గిట్టుబాటు ధర లేదంటున్నారు. ఎంతోకొంతకు అమ్ముకుందామని వెళ్తే..గ్రేడింగ్ పేరుతో పొగాకు బేళ్లను వెనక్కి పంపుతున్నారని ఆవేదన చెందుతున్నారు. గిట్టుబాటు ధరకు పొగాకు కొనుగోళ్లు జరగడం లేదంటూ.. రైతు సంఘాల నేతలు కూడా మార్కెట్ యార్డుల్లో ఆందోళనలు చేస్తున్నారు. ప్రభుత్వం ఏడు కేంద్రాల్లో కొనుగోళ్లు జరుపుతామన్నా.. పూర్తిస్థాయిలో కొనుగోళ్లు జరగడం లేదని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో పొగాకు రైతులను పరామర్శించేందుకు సిద్ధమయ్యారు మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్. ఈ నెల 11న ప్రకాశం జిల్లా పొదిలి మార్కెట్ యార్డుకు జగన్ వెళ్తారు. రైతుల సమస్యలు తెలుసుకుంటారు. పొగాకు కొనుగోళ్లపై ఇప్పటికే రివ్యూ చేసిన సీఎం



చంద్రబాబు.. మార్క్ ఫెడ్‌కు 350 కోట్లు కేటాయించారు. సీఎం రివ్యూపై బ్రీఫింగ్ ఇచ్చిన మంత్రి అచ్చెన్నాయుడు.. రాష్ట్రవ్యాప్తంగా 80వేల మెట్రిక్ టన్నులకు పైగా పొగాకు పండిందన్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా పొగాకు కొనాలనీ సీఎం ఆదేశించారని చెప్పారు. పొగాకు రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. 12వేలకు ధర తగ్గకుండా.. చివరి పొగా బేళ్ల వరకు ప్రభుత్వం కొంటుందని భరోసా ఇచ్చారు మంత్రి అచ్చెన్నాయుడు. పొగాకు రైతుల పరిస్థితి ఏపీలో అరణ్య రోదనగా మారిందన్నారు మాజీమంత్రి కారుమూరి నాగేశ్వరరావు. జగన్ వస్తున్నారనే మొన్న ప్రెస్ మీట్ పెట్టి హడావుడి చేశారని, తర్వాత.. కొనుగోళ్లు జరగలేదని విమర్శించారు. కంపెనీలు సిండికేట్‌గా మారి.. రైతుల్ని మోసగిస్తున్నాయని చెప్పారు కారుమూరి. అంచనాలకు మించి నల్లబర్లీ పంటను పండించడంతోనే పొగాకు కొనుగోళ్లలో ఇబ్బందులు ఏర్పడ్డాయని ప్రభుత్వం చెబుతోంది. రైతులు ప్రత్యామ్నాయ పంటలవైపు దృష్టి సారించాలని సూచనలు చేస్తుంది.

# యూజీసీ నెట్ (జూన్) షెడ్యూల్ వచ్చేసింది

**హైదరాబాద్, జూన్ 8:** యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ 2025 జూన్ సెషన్ (యూజీసీ- నెట్) పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసింది. తాజా షెడ్యూల్ ప్రకారం జూన్ 25 నుంచి 29వ తేదీ వరకు రోజుకు రెండు షిఫ్టుల్లో ఈ పరీక్షలు జరగనున్నాయి. ఆయా తేదీల్లో మొదటి సెషన్ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రెండో సెషన్ పరీక్షలు నిర్వహించనున్నారు. అయితే సరిగ్గా ఇదే తేదీల్లో తెలుగు రాష్ట్రాల్లో మెగా డీఎస్సీ, టెట్ పరీక్షలు జరగనున్నాయి. జూన్ 18, 19, 20, 23, 24, 27, 28, 29, 30 తేదీల్లో తెలంగాణ టెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఇటీవల విద్యాశాఖ వెల్లడించింది. మరోవైపు జూన్ 6 నుంచి జూన్ 30వ తేదీ వరకు ఏపీలో మెగా డీఎస్సీ పరీక్షలు జరుగుతున్నాయి. డీఎస్సీ పరీక్షలకు హైదరాబాద్‌తోపాటు ఏపీలో పరీక్ష కేంద్రాలను కేటాయించారు. టెట్, డీఎస్సీ పరీక్షలు ఒకే తేదీల్లో వచ్చాయని అభ్యర్ధులు తలలు పట్టుకుంటుంటే




ఇప్పుడు యూజీసీ నెట్ పరీక్షలు కూడా ఇవే తేదీల్లో రావడంతో అభ్యర్థులు గందరగోళ పడుతున్నారు. ఒక పరీక్షకు హాజరైతే మిగతా రెండు పరీక్షలు నష్టపోవల్సి ఉంటుంది. ఎంతో కష్టపడి నెలల తరబడి పరీక్షలకు హాజరైతే ఇలా.. ఒకే నెలలో, ఒకటే తేదీల్లో పరీక్షలు నిర్వహిస్తే ఎలా అంటూ అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా యూజీసీ నెట్ పరీక్ష దేశ వ్యాప్తంగా యేటా రెండు సార్లు నిర్వహిస్తారన్న సంగతి తెలిసిందే. ఇందులో ప్రతిభకనబరచిన వారికి జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ అవార్డు, విశ్వవిద్యాలయాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు, పీహెచ్‌డీ ప్రవేశాలకు అర్హత వస్తుంది. ఈ పరీక్షను మొత్తం 85 సబ్జెక్టుల్లో ఆన్‌లైన్ విధానంలో నిర్వహిస్తారు. పరీక్ష కేంద్రానికి సంబంధించిన వివరాలను తెలిపే సిటీ ఇంటిమేషన్ స్లిప్పులు పరీక్షకు పది రోజుల ముందు అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామని ఎన్‌టీఏ ప్రకటించింది.

# తెలుగు రాష్ట్రాలకు వర్షం అలర్ట్

**-ఓ వైపు చిటపట చినుకులు**
**-మరోవైపు భగభగ..!**

**హైదరాబాద్, జూన్ 8:** ఓవైపు ఎండలు.. మరోవైపు వానలు.. తెలుగు రాష్ట్రాల్లో చిత్ర విచిత్ర వాతావరణ పరిస్థితులు కనిపిస్తున్నాయి. దక్షిణ మధ్య మహారాష్ట్ర నుండి ఉత్తర అంతరగత కర్ణాటక, తెలంగాణ మీదుగా కోస్తా ఆంధ్రప్రదేశ్ వరకు సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తులో ద్రోణి బలహీనపడింది. దీని ప్రభావంతో తెలంగాణలో పశ్చిమ, వాయువ్య దిశల గాలులు వీస్తున్నాయి. ఈ రోజు తెలంగాణలోని ఆదిలాబాద్, కొమరంభీం, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగు లాంబ గద్వాల్ జిల్లాలలో అక్కడక్కడ గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన మోస్తారు



వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఇక రాగాల రెండు రోజులలో స్వల్పంగా ఉష్ణోగ్రతలు పెరగు న్నట్లు తెలిపింది. ఈ రోజు గరిష్టంగా ఖమ్మంలో 41, కనిష్టంగా మహబూబ్ నగర్‌లో 36 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.

**ఏపీలో ఓవైపు ఎండలు.. మరోవైపు వానలు..**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రాగల రెండు రోజుల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ శాఖ తెలిపింది. ద్రోణి ప్రభావంతో ఆదివారం అల్లూరి సీతారామరాజు, కాకినాడ, ప్రకాశం, పల్నాడు, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగతా జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 40-50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. వేడి, తేమతో కూడిన అసౌకర్యమైన వాతావరణం ఏర్పడే అవకా శం ఉందని వాతావరన కేంద్రం తెలిపింది. నేడు ఉక్కపోతతో పాటు గరిష్టంగా 40-41డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు రికార్డ్ అయ్యే అవకాశం ఉంది. శనివారం కావలిలో అత్యధికంగా 41.1, గన్నవరంలో 41 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కాగా.. నెల్లూరులో 40.8, బాపట్లలో 40.5, ఒంగోలులో 40.3 ఉష్ణోగ్రతలు నమోదైనాయి. కర్నూలులో 11మి.మీ, తిరుపతిలో 3, ఒంగోలులో 3, విజయవాడ, తునిలో 2, కాకినాడలో 1.మి.మీ చొప్పున వర్షపాతం నమోదు..

# అబ్బబ్బ.! ఎంత చల్లని కబురు చెప్పారండి

**ఏపీలో వచ్చే 3 రోజుల వాతావరణం ఇలా**

దక్షిణ మధ్య మహారాష్ట్ర నుంచి ఉత్తర అంతరగత కర్ణాటక, తెలంగాణ మీదుగా కోస్తా ఆంధ్రప్రదేశ్ వరకు సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తులో ద్రోణి బలహీనపడింది. ఆంధ్రప్రదేశ్, యానాలో దిగువ ట్రోపో ఆవరణంలో నైరుతి, పశ్చిమ గాలులు వీస్తున్నాయి. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు ఇలా ఉండనున్నాయని వాతావరణ శాఖ తెలిపింది.

ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం:-

ఈరోజు:-తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 40-50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. వేడి, తేమ, అసౌకర్యమైన వాతావరణం ఏర్పడే అవకాశముంది.

**రేపు:**-తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

ఎల్లుండి:-తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది.

**తెలంగాణ వర్షాలు..**

ఈరోజు(ఆదివారం) తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. రేపు(సోమవారం), ఎల్లుండి(మంగళవారం) రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు కొన్నిచోట్ల కురుస్తాయని తెలిపింది వాతావరణ శాఖ. అటు వచ్చే 3 రోజుల్లో కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. ఈరోజు, రేపు, ఎల్లుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగం కలిగిన ఈదురు గాలులు వీస్తాయి.

## ఇంటికొక ఛత్రపతి శివాజీ తయారుకావాలి

- ఎమ్మెల్యే ధన్ పాల్
- బోర్గాంలో శివాజీ మహరాజ్ విగ్రహ ఆవిష్కరణ



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 8 (నినాదం న్యూస్) :** ఇంటికొక ఛత్రపతి శివాజీ తయారు కావాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. హిందూ సామ్రాజ్య దినోత్సవం సందర్భంగా శివాజీ మహరాజ్ సేవ సమితి ఆధ్వర్యంలో బోర్గాంలో ఏర్పాటు చేసిన శివాజీ మహరాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. శివాజీ పట్టాభిషేక్తులైన రోజు, హిందూ సామ్రాజ్య దినోత్సవం రోజున బోర్గాంలో శివాజీ విగ్రహ ఆవిష్కరణ జరుపుకోవడం శుభపరిణామం అన్నారు. హిందూ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతు, హిందూ ధర్మాన్ని సంరక్షిస్తూ హిందూ సమాజాన్ని చైతన్యం చేసిన హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీ వీరత్వం కలిగిన యువత దేశానికి కావాలన్నారు. హిందూ సమాజం పైన జరుగుతున్నా దాడులను, హిందూ ఆడబిడ్డలను లవ్ జిహాద్ పేరిట జరుగుతున్నా అన్యాయాలను ప్రతిఘటించాలన్నారు. ఛత్రపతి శివాజీని గొప్ప వీరుడిగా తీర్చిదిద్దిన తల్లి జిజీయా భాయ్ నేటి మహిళలకు ఆదర్శం అన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హిందూ మందిరాలపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో శివాజీ మహరాజ్ సేవా సమితి ఇందూర్ జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు ముజే లక్ష్మణరావు, కార్యదర్శి రవి, కోశాధికారి జగన్, ఉపాధ్యక్షులు దుర్గాప్రసాద్, రాజేశ్వర్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎండలు బాబోయ్ ఎండలు

- మండిపోతున్న భూతలం
- మృగశిర రోజే రోళ్లు పగిలే ఎండలు
- మణుగూరులో 45 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదు
- సింగరేణి ఉపరితల గనుల్లో అత్యధిక ఉష్ణోగ్రత





**మణుగూరు, జూన్ 8 (నినాదం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో ఎండలు బగ్గు మని మండిపోతున్నాయి. మృగశిర కార్తె ఆరంభంలో రోడ్డు పగిలి ఎండలతో మణుగూరులో 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అవుతుంది. దీంతో సింగరేణి కాలరీస్ ఉపరితల గనుల్లో బొగ్గు మండి వేడిగాలులతో వాతావరణంలో అతలాకుతలం చేస్తుంది. దీంతో మణుగూరు చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్రజలు ఉక్కుపోత ఎండలు వడగాలులతో అల్లాడిపోతున్నారు. ఒకపక్క గోదావరి నది జలాలు ఎండిపోవడంతో మరోపక్క సింగరేణి ఉపరితల గనుల్లో అగ్నికి బొగ్గు ఆహుతిఅయి బొగ్గు గనుల్లో మంటలతో కూడిన వేడిగాలులు ఆకాశం వైపు వెదజల్లుతున్నాయి. దీంతో బయట తిరిగే ప్రజానీకమే ఎండలు తో అతలాకుతునమవుతున్నారు. ఇక సింగరేణి కాలరీస్ లో పనిచేసే కార్మికుల భవిష్యత్తు ఆగ మగోచరంగా తయారైపోయింది. అత్యధిక ఉష్ణోగ్రతకు తట్టుకోలేని కార్మికులు డ్యూటీల కు డుమ్మి కొట్టి ఇంటి వద్దనే శ్వేత తీర్చుకుంటున్నారు. మరోపక్క చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న అడవులు అగ్నికి ఆహుతి అయ్యి నాలుగు వైపుల నుంచి వేడిగాలు చిమ్మికొట్టడంతో మానవ సంచారమే నిర్వీరామమైపోతుంది. మధ్యాహ్నం వేళలో ప్రధాన రహదారులన్నీ వెలవెల బోతున్నాయి. దీంతోపాటు అనేక రోగాల బారిన పడ్డ ప్రజలు షుగర్ వ్యాధి ఉన్నవాళ్లు బ్లడ్ ప్రెషర్ ఉన్నవాళ్లు బయటికి వచ్చే పరిస్థితి కూడా కనిపించడం లేదు. అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవడంతో గాలిలో తేమ లేకపోవడంతో ప్రజలు దాహార్తి తీర్చుకునేందుకు చలివేంద్రాలు ఐస్ క్రీములు వైపు ఆసక్తి చూపుతున్నారు. అత్యధిక ఉష్ణోగ్రత వల్ల ఇప్పటికే చాలామందికి వాంతులు విరోచనాలు వడదెబ్బ తగిలిన వాళ్ళు అనేక తీవ్రమైన సమస్యలతో ప్రజలు అతలాకుతులమవుతున్నారు. మధ్యాహ్నం వేళల్లో ప్రజలు రోడ్డుపైకి రావద్దని ఇళ్లల్లో ఉండే స్వాధీర్చుకోవాలని ప్రభుత్వ అధికారులు ప్రకటనలు జారీ చేస్తున్నారు. అడవిలో ఉండే వన్యమృగాలు త్రాగునీటి లభించక గ్రామాలలో సంచరిస్తున్నాయి. దీంతో ప్రజలు అడవి జంతువులు గ్రామాల్లో కిరావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడమే కాక భయాందోళన గురవుతున్నారు. మరోపక్క గోదావరి పూర్తిగా ఎండిపోయింది. ఇసుక బకాసురులు తోడేల్లాగా ఇసుకను తోడేసుకుని అక్రమంగా తరలిస్తున్నారు. దీంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న భూగర్భ జలాలని పూర్తిగా స్తంభించిపోయాయి. బోర్లు వేసిన బోర్లు నీళ్లు కూడా ఎండిపోవడంతో ప్రజలు తీవ్రమైన నీటి ఎద్దడితో అతలాకుతలమవుతున్నారు. కొన్ని కొన్ని ప్రాంతాల్లో మిషన్ భగీరథ పైపులు కూడా నీరు సరఫరా లేక సంబంధిత అధికారులు చేతులెత్తేయడంతో త్రాగునీరు లభించక అనేక గ్రామాలు అవస్థలు పడుతున్నారు. పరిస్థితిని ముందే అంచనా వేసిన రాష్ట్ర ప్రభుత్వం ఇంకుడు గుంతలు తీసుకోవాలని భూగర్భ జలాలను ఉద్భవించ విధంగా ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు తీసుకోవాలని ప్రభుత్వము ఆదేశాలు జారీ చేసినప్పటికిని. అనుకున్నంత ఫలితాలు లేకపోవడం తీవ్రమైన ఎండలు దీంతో తీవ్రమైన నీటి సమస్య ఏర్పడుతుంది. మణుగూరు ప్రాంతంలో ఉదయం ఆరున్నర గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు అత్యధిక ఉష్ణోగ్రత నమోదు కావడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ముఖ్యంగా వృద్ధులు పిల్లలు అత్యధిక ఉష్ణోగ్రతతో తాపానికి తట్టుకోలేక నానా అవస్థలు పడుతున్నారు. ఇదే పరిస్థితి మరికొంత కాలం కొనసాగితే ప్రాణాలు కూడా పోయే పరిస్థితి ఏర్పడుతుందని భావిస్తున్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం





**ఖమ్మం, జూన్ 8 (నినాదం న్యూస్):** కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన జిల్లా ఎస్.టి నాయకులు, మాజీ సర్పంచ్ నరసింహ నాయక్,- కస్తూరిబాయ్ ఇలా కుమారుడు వినయ్-ఇందు (కామేపల్లి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన ధారావత్ కృష్ణ, లక్ష్మి ల కుమార్తె ) న వివాహం స్థానిక కళ్యాణమండపంలో వైభవంగా జరిగింది. వివాహం సందర్భంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, చిలకల వెంకట నరసయ్య, చిత్తారు సింహాద్రి యాదవ్ పాల్గొని నూతన వధూవరులను కలకాలం సుఖ దాంపత్యంతో కలిసి మెలిసి జీవించగలరని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అక్కడికి చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కొద్దిసేపు ముచ్చటించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రతి పథకం దశలవారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేటట్లుగా జరుగుతుందని, ఇప్పుడు ప్రవేశపెట్టిన భూభారతి చట్టమును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, దీనివల్ల రైతులకు కౌలుదారులకు, వారసత్వ హక్కు ఉన్నవారికి శాశ్వత ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గింజల నర్సిరెడ్డి, మద్దినేనిరమేష్ బా బు, గుంటుపల్లి శోభన్ బాబు మాగం వెంకటేశ్వర్లు, మేకల మల్లికార్జునరావు, మేకపోతుల మహేష్, బండి ఉపేందర్ బండి లక్ష్మీనర్సు, ఎస్.కె పాషా, తొండల ముత్తయ్య, పరిమిశెట్టి సాంబయ్య బాదావత్ నాగరాజు, భూక్య నాగేంద్రబాబు, శీలం పుల్లయ్య జక్కంపూడి వెంకటేశ్వర్లు, పల్లె వెంకట రాములు, చింతల వెంకయ్య, తురక బిక్షం, గుగులోతు రవి, మొగిలి శ్రీను, చల్ల మల్లయ్య, పైడిపల్లి రాములు వల్లంకొండ బ్రహ్మం అంబడిపూడి సత్యం సామినేని మోహన్ రావు, బొమ్మగా అనిపిచ్చయ్య అనంతుల శ్రీను దేరంగుల తిరపయ్య మరియు బంధుమిత్రులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీఎత్తున పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది

- పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** బీఆర్ఎస్ సీనియర్ నేత, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మరణం పొందడం బాధాకరమని ఆయన మృతి పట్ల పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో కష్టపడి రాజకీయాల్లో అంచలంచెలుగా ఎదిగిన గోపీనాథ్ ఎంతో సౌమ్యుడుగా ప్రజానేతగా పేరు సంపాదించారని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా నిత్యం ప్రజలకు అందుబాటులో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ మంచి నాయకుడిగా మాగంటి తనదైన స్థానాన్ని సంపాదించుకున్నారని అన్నారు. ఆయన లేని లోటు తీరనిదని, మాగంటి కుటుంబ సభ్యులకు, శ్రేయభిలాషులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నానని అన్నారు. మృదు స్వభావి, సౌమ్యుడు, రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదుగుతూ వచ్చిన వారి జీవితం ఎంతో మందికి ఆదర్శమని, మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి నిత్యం ఎనలేని కృషి చేసారని అన్నారు. వారి కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ముందుకు సాగాలని.. వారికి భగవంతుడు ధైర్యాన్ని, శక్తిని ఇవ్వాలని కోరుకున్నారు. ఆయన ఆత్మకు సద్గతులు కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను గాంధీ తెలియచేసారు.

## మాజీ ఎమ్మెల్యే చిత్రపటానికి నివాళులు



**ఖమ్మం,జూన్ 8(నినాదం న్యూస్):** ఖమ్మం జిల్లా వైరా మాజీ శాసన సభ్యులు బాణోత్ మదన్ లాల్ గారి దశ దిన కర్మలో పాల్గొని వారి కుటుంబ సభ్యులని పరామర్శించి మదన్ లాల్ గారి చిత్రపటానికి పూలమాల.వేసి ఘన నివాళి అర్పించిన అఖిల భారత యాదవ మహాసభ ఖమంజిల్లా అధ్యక్షులు చిలుకల వెంకట నర్సయ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, కార్పొరేటర్ జ్యోతి రెడ్డి, బండారి ప్రభాకర్ యాదవ్, పల్లపాటి ఉపేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 8 (నినాదం న్యూస్) :** ఆధ్యాత్మిక సేవ రంగాలలో,సంపద సృష్టించడంలో ముందంజలో ఉన్న ఆర్యవైశ్యులు రాజకీయంగా కూడా ఎదగాలని నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. ఆదివారం సీతారాంనగర్, ఆనంద్ నగర్ ఆర్యవైశ్య హౌస్ ఒనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవానికి ముఖ్యఅతిథులుగా హాజరైన నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ సమక్షంలో గుజరాతి భవన్లో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సూచించారు. కేంద్రప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కింద అగ్రవర్ణ పేదలకు ఒక వరంల మారిందని అన్నారు విద్యా, ఉపాధి రంగాలలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులానికో కార్పొరేషన్ పెట్టి కాంగ్రెస్ నాయకులకు చైర్మన్ పదవులు ఇచ్చి ఉపాధి కల్పించారు తప్పితే అభివృద్ధి శున్యం అని ఏద్దేవా చేసారు అందులో వైశ్య కార్పొరేషన్ అభివృద్ధికి కేటాయించిన నిధులు శున్యం అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆర్యవైశ్యుల పైన ఉన్న కపట ప్రేమకు నిదర్శనం అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన నాటినుండి ఇప్పటివరకు ప్రభుత్వం నియోజకవర్గం అభివృద్ధికి ఒక్క రూపాయి నిధులు కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేసారు.ఆర్యవైశ్యులు రాజకీయాలకు అతీతంగా ఒకటి కావాలన్నారు, అసోసియేషన్ వివిధ సంఘాల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో కట్కం చిరంజీవి,మురికి రాజేందర్,పబ్బ రాజు ,అయిత శ్రీనివాస్ ,చింత సత్యనారాయణ ,ధనపాల్ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రివర్గంలో జిల్లాకు మొండిచేయి



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 8 (నినాదం న్యూస్) :** సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి, మచ్చలేని నాయకుడు పి.సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవిలో చోటు లేకపోవడం ఉమ్మడి జిల్లాకు అన్యాయం చేసినట్లేనని పెన్షనర్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ నాయకులు అన్నారు. పెన్షనర్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎలాంటి అవినీతి మరక లేకుండా ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేస్తున్న వారికి మొండి చేయి చూపించటం దారుణమని అన్నారు. అదేవిధంగా ముస్లిం మైనారిటీలకు కూడా మంత్రివర్గంలో భాగస్వామ్యం లేకపోవడం వివక్షతతో కూడినటువంటిదని ఆరోపించారు. మైనారిటీల కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ కార్యక్రమాలు అమలుకు మైనారిటీ మంత్రి ఉండటం ఎంతో అవసరం అని పేర్కొన్నారు. సామాజిక సమీకరణాల పేరుతో ఉమ్మడి నిజాంబాద్ జిల్లాకు తీరని అన్యాయం చేస్తున్నారని, అ సమీకరణాల లో భాగంగా ముస్లిం మైనారిటీలకు ఎందుకు ఇవ్వలేదని వారు ప్రశ్నించారు. పత్రికా విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కే. రామ్మోహన్రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఈవిల్ నారాయణ, జిల్లా నాయకులు ఎండి హమీదద్దీన్, సాంబశివరావు, నరేందర్, బాలదుర్గయ్య, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యంగా కలిసి నడిస్తేనే గుర్తింపు





- బీసీ కులగణనతో ముదిరాజ్‌లు రాజకీయంగా ఎదుగుదల
- నీలం మధు ముదిరాజ్
- బీరంగూడలో ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన

**పటాన్‌చెరు, జూన్ 8 (నినాదం న్యూస్):** ఐక్యమత్యంతో కలిసి ముందుకు నడిస్తేనే సమాజంలో గుర్తింపు గౌరవం దక్కుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమీన్ పూర్ లో ముదిరాజ్ సంఘం భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం చేసిన బీసీ కులగణన తో మన వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే అధిక జనాభా కలిగిన ముదిరాజ్ లు రాజకీయంగా రాణించాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజులంతా రాజకీయంగా బలపడాలని సూచించారు.

ముదిరాజుల రాజకీయంగా ఎదిగేందుకు తన సంపూర్ణ సహకారం అందిస్తానని స్పష్టం చేశారు.రాజకీయంగా అన్ని వర్గాలు రాణించినప్పుడే సమాజ పురోగతి సాధ్యమవుతుందన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కొల్లూరి మల్లేష్, చంద్రకళ గోపాల్, సాధువు మల్లేష్, నాయకులు తలారి రాములు, యాదగిరి, మన్నే రవీందర్,రత్నాల దశరథ్, జ్ఞానేశ్వర్, జిత్తయ్య,శ్రీశైలం, మల్లేష్, పాండు, శివ, కిషోర్, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## తలసేమియా చిన్నారుల కోసం సంకల్పంతో కలిసి నడుస్తాం

- బాలాజీ ఎస్టేట్స్ తరుపున తలసేమియా చిన్నారులను విమానం ఎక్కిస్తాం
- మందుల పంపిణీ కార్యక్రమంలో బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి
- చిన్నారుల్లో మానసికస్థైర్యం పెరగాలి
- టీజీఎస్ ఆర్టీసీ కరీంనగర్ జోనల్ వైద్యాధికారి డాక్టర్ గిరి సింహరావు





**ఖమ్మం,జూన్ 8(నినాదం న్యూస్):** తలసేమియా చిన్నారుల బాదలను చెప్తుంటే విన్నామని, కాని వారిని చూస్తే మనసు చలించిపోతుందని బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి అన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో ఆదివారం సంస్థ కార్యాలయం వద్ద తలసేమియా చిన్నారులకు ఉచిత మందులను పంపిణీ చేశారు. బాలాజీ ఎస్టేట్ అధినేత వత్సవాయి రవి, టీజీఎస్ ఆర్టీసీ కరీంనగర్ జోనల్ వైద్యాధికారి డాక్టర్ గిరి సింహారావు పాల్గొని చిన్నారులకు మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వత్సవాయి రవి మాట్లాడుతూ ఇటీవల తమ సంస్థ ఆధ్వర్యంలో రక్తదానం చేసిన సమయంలో ఒక్కసారి సూది గుచ్చి రక్తం తీస్తుంటే ఎంతో బాదవేసిందని, రక్తదాతలు సూది గుచ్చించుకునేందుకు ఎంతో ఇబ్బంది పడ్డారన్నారు. అదే రక్తం ఎక్కించుకునేందుకు చిన్నారులు నెలకు రెండుమూడు సార్లు సూదులు గుచ్చించుకునేందుకు ఎంత నరకయాతన అనుభవిస్తున్నారో తనకు అర్థమవుతందన్నారు. ఆ భగవంతుడు తలసేమియా చిన్నారులకు ఆరోగ్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు. ఇక నుండి తలసేమియా చిన్నారులకు అండగా ఉండేందుకు సంకల్ప సంస్థతో కలిసి నడుస్తామని అన్నారు. చిన్నారుల కోసం ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదాన శిబిరం ఏర్పాటు చేయిస్తామన్నారు. చిన్నారుల్లో ఆనందం చూసేందుకు సంకల్ప సంస్థ పదవ తరగతి పాస్ అయిన వారిని విమానం ఎక్కిస్తుందని విన్నామని, ఈ సారి తమ బాలాజీ ఎస్టేట్ తరుపున 50 మంది తలసేమియా చిన్నారులను విమానం ఎక్కించి వారి సంతోషంలో పాలుపంచుకుంటామని తెలిపారు. ఆర్టీసీ కరీంనగర్ జోనల్ వైద్యాధికారి గిరి సింహరావు మాట్లాడుతూ తలసేమియా చిన్నారులు, తల్లిదండ్రులు ఆత్మస్థైర్యంతో ధైర్యంగా ఉండాలని అన్నారు. వ్యాది వలన చిన్నారులకు వచ్చిన ప్రమాదం లేదని, ఆ వ్యాదిని తలుచుకొని బాదపడడం వలన త్వరగా అనారోగ్యాలకు పాలై జీవితాలను కోల్పోతారని అన్నారు.

చిన్నారులు సాధారణ జీవితం గడిపేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. క్రమం తప్పకుండా రక్తం ఎక్కించుకుంటూ, మందులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంకల్ప సంస్థ ఫౌండర్ పి.అనిత, ఉపాధ్యక్షురాలు పి.పావని, కోశాధికారి పి.రవిచందర్, ఉదయ్ భాస్కర్, వంశీకిరీటి, ఉపేందర్, మధు, ప్రముఖ మీడియా ప్రతినిధి అడప నాగేందర్, డాక్టర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ వినియోగదారులకు అవగాహన సదస్సు



**దమ్మపేట, జూన్ 7(నినాదం న్యూస్):** మండల పరిధిలోని అల్లిపల్లి, రెడ్యాలపాడు గ్రామాలలో శ్రీ సాయి భారత్ గ్యాస్ అశ్వారావుపేట వారి ఆధ్వర్యంలో ఆదివారం గ్యాస్ వినియోగదారులకు గ్యాస్ వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వంట గ్యాస్ ఏ విధంగా వాడలో వంట గదిలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా సిలిండర్ కంటే 6 ఇంచుల ఎత్తులో స్టవ్ ఉండాలన్నారు. దీని ద్వారా గ్యాస్ ఆదా అవుతుందని తెలిపారు. ఐఎస్ఐ మార్క్ గల సురక్ష ట్యూబ్ నే ఉపయోగించాలని సూచించారు. గ్యాస్ లీకేజ్ అవుతున్న సమయంలో ఎటువంటి సొంత ప్రయోగాలు చేయకుండా వెంటనే 1906 నెంబర్ కు ఫోన్ చేసి పిర్యాదు చేయాలన్నారు. లేదంటే సంబంధిత డిస్ట్రిబ్యూటర్ కార్యాలయానికి సమాచారం అందించాలని సూచించారు. అదేవిదంగా గ్యాస్ ఎక్కువ రోజులు రావాలి అంటే దానిని సంబందించిన చిట్కాలను మహిళలకు వివరించారు. ఈ క్రమంలో ఇప్పటివరకు ఈ కేవైసీ చేయించుకొని ఎవరైనా ఉంటే త్వరగా గ్యాస్ ఆఫీస్ వద్దకు వచ్చి చేయించుకోవాలని లేదంటే బీపీసీఎల్ సంస్థ ఆదేశాల మేరకు గ్యాస్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే గ్యాస్ వినియోదారులు ఫోన్ ద్వారా గ్యాస్ బుక్ చేసుకోని డెలివరీ బాయ్స్ కి ఓటిపి చెప్పి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్యాస్ డెలివరీ బాయ్స్ ఉపేంద్ర, నాని, మహేష్, నాగేశ్వరరావు గ్యాస్ వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## మదన్‌లాల్‌కు నివాళులర్పించిన బహుజన నాయకుదు బద్రునాయక్



**ఖమ్మం, జున్ 08 (నినాదం న్యూస్):** బంజారా జాతీ ఓ మంచి నాయకుడ్ని కోల్పోయి ందని, ఆయన లేని లోటు ఎవరూ తీర్చలేనిదని ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాణోత్ భద్రునాయక్ అన్నారు. ఆదివారం రఘునాథపాలెం మండలం ఈర్లపూడిలో ఆదివారం జరిగిన మదన్ లాల్ సంస్మరణ సభకు పలువురు నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా భద్రు నాయక్ మాట్లాడుతూ.. ఎప్పుడు నవ్వుతూ.. అందరిని పలకరించే మదన్ అన్న బంజారా జాతి ప్రయోజనాల కోసం పనిచేశారని గుర్తు చేశారు. కింది స్థాయి నుంచి ఎమ్మెల్యే స్థాయికి ఎదిగారని, ఆయన హఠాన్మరణం యావత్ బంజారా జాతికి తీరని లోటు అని భద్రు అన్నారు. గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి బోడా వీరన్న నాయక్, వీరనారీమణుల ఆశయసాధన సమితి జిల్లా అధ్యక్షురాలు ఉపేంద్ర బాయి, బహుజన జేఏసీ కన్వీనర్ షేక్.నాజీమా, కో కన్వీనర్ నకరెకంటి సంజీవరావు, ఎల్ హెచ్ పీఎస్ నాయకులు వీరన్న నాయక్, రవీందర్ నాయక్, శ్రీనివాస్ నాయక్, రవి, రమేష్, నాగరాజు, వీరానారీమణుల నాయకురాళ్లు త్రివేణి, జ్యోతి, విజయ, భవాని, లక్ష్మీ, లత బహుజన జేఏసీ యూత్ అధ్యక్షుడు అఖిల్, సురేష్, నరేష్ నాయక్ తదితరులు నివాళులర్పించారు.

## రెండో విడతలో నిజామాబాద్ ఉమ్మడి జిల్లాకు దక్కని అమాత్య పదవి

- సామాజిక వర్గాల కూర్పు నేపథ్యంలో రాని అవకాశం
- మూడో విడత మంత్రివర్గ విస్తరణపైనే ఆశలు

**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 8 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ ఉమ్మడి జిల్లాకు మలి విడత మంత్రి వర్గ విస్తరణ లో నిరాశ మిగిలింది. ఆదివారం జరుగనున్న మంత్రి వర్గం లో ఆశవాహులకు ఉమ్మడి ఇందుర్ జిల్లా నుంచి ఎవరి పేరు లేదు. మంత్రివర్గ విస్తరణ లో ఉమ్మడి ఆదిలాబాద్ నుంచి చెన్నూరు ఎమ్మెల్యే డా గడ్డం వివేక్ వెంకటస్వామి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిలు మంత్రి పదవులు ద క్కించుకున్నారు. ఉమ్మడి జిల్లా చెందిన కీలక నేతలు మొదటి విడత మంత్రివర్గ విస్తరణ నుంచి మంత్రి పదవి వస్తుందని ఆశపడుతున్న నిరాశ తప్పడం లేదు. స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కోసం అధిష్టానం వద్ద ఒత్తిడి తెస్తున్నప్పటికీ సామాజిక సమీకరణాల నేపథ్యంలో ఆయనకు రెండోసారి కూడా నిరాశ తప్పలేదు. ఉమ్మడి జిల్లాలో సీనియర్ నాయకుడిగా మాజీ మంత్రిగా పనిచేసిన అనుభవంతో సీఎం రేవంత్ రెడ్డితో ఉన్న బంధుత్వం నేపథ్యంలో సుదర్శన్ రెడ్డికి రెండో విడతలో మంత్రి పదవి ఖాయం అనుకున్న ఆయన అనుచరులకు కూడా నిరాశ తప్పలేదు. సుదర్శన్ రెడ్డి శనివారం ఢిల్లీకి ప్రయాణం కావడంతో ఆయన పేరు క్యాబినెట్ విస్తరణలో ఉంటుందని అనుకున్నప్పటికీ జాబితాలో పేరు లేక పోవడంతోని ఆయన హస్తినకు పయనమయ్యారని వాదనలు ఉన్నాయి. ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్ ఈసారి ఖచ్చితంగా మంత్రివర్గ విస్తరణలో తనకు అవకాశం ఉంటుందని వెలమ సామాజిక వర్గానికి కచ్చితంగా అవకాశం ఉంటుందని ఆశపడ్డారు. మాజీ మంత్రి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ తనకు మైనార్టీ కోటాలో మంత్రి పదవి వస్తుందని గత రెండు పర్యాయాలుగా ఎదురుచూస్తున్నారు. ఎమ్మెల్యేగా ఓటమి చెందడంతో ఆయనకు ప్రభుత్వ సలహాదారు పదవి ఇచ్చిన కాంగ్రెస్ అధిష్టానం ఆ విషయంలో ఇతరుల వైపు ఆసక్తిగా ఉందని ప్రచారం జరుగుతుంది. ఉమ్మడి జిల్లా మంత్రివర్గ విస్తరణలో అవకాశం లేకపోవడంతో ఇంచార్జి మంత్రిపాలన మరికొన్ని రోజులు తప్పదని చెప్పాలి. రెండో విడత మంత్రివర్గ విస్తరణలో ఉమ్మడి జిల్లాకు మంత్రి పదవి తగ్గకపోవడానికి రెడ్డిలలో, వెలమ సామాజిక వర్గంలో ఆశవాహుల మధ్య గట్టి పోటీ ఉండటం కారణంగా చెబుతున్నారు. మొదటి విడత మంత్రివర్గంలో పనిచేస్తున్న ఇద్దరిని తొలగిస్తారని వారి స్థానంలో కొత్తవారికి అవకాశం ఉంటుందని ప్రచారం జరిగిన దానిని ఏఐసీసీ వర్గాలు కొట్టి పారేశాయి. ప్రస్తుత మంత్రివర్గంలో అసంతృప్తి లేదని అందరూ ఐక్యంగా ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్లో కలిసి పని చేస్తున్నారని రాష్ట్ర ఇంచార్జ్ నివేదిక ఇచ్చినట్టు తెలుస్తోంది.

## మృతుల కుటుంబాలకు పరామర్శ



**మహాదేవపూర్ జూన్ 8 (నినాదం న్యూస్):** మేడిగడ్డ బ్యారేజీ లో మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు. ఆదివారం మహాదేవపూర్ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన ఆయన మృతదేహాల వద్ద శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అన్ని విధాల అండగా ఉంటానని వారికి భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు స్వప్న, అలీం ఖాన్, ఆన్కారి ప్రకాష్, వంశి వర్ధన్ రావు తో పాటు పలువురు పాల్గొన్నారు.

## అత్యాధునిక హంగులతో సిద్ధమైన ఎల్‌ఏ గార్డెన్

- ప్రత్యేకపూజలు నిర్వహించిన కుటుంబసభ్యులు



**వరంగల్, జూన్ 8 (నినాదం న్యూస్):** వరంగల్ జిల్లా ఖానాపురం మండలం ధర్మరావుపేట గ్రామంలో అత్యాధునిక హంగులతో పూర్తి చేసుకున్న లక్ష్మి ఆంజనేయ గార్డెన్ (ఎల్ .ఏ గార్డెన్ ) ప్రొ.జంపుల అంజనేయులు – భాగ్యలక్ష్మి ,దయాకర్ శిరీష ,తాళ్ళ శిల్ప– రజినీకాంత్ (యుఎస్ ఏ ) ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రొ : జంపుల అంజనేయులు మాట్లాడుతూ వివాహాది శుభకార్యాలు, పుట్టిన రోజు వేడుకలు తదితర అన్ని రకాల శుభకార్యాలకు అనుకూలంగా విశాలమైన ప్రత్యేక గదులతో నిర్మించడం జరిగిందన్నారు. ఖానాపురం మండలంలోని ధర్మరావుపేటతో పాటు పలు గ్రామాలకు అందుబాటులో సువిశాల స్థలంలో నిర్మితమైన నూతన ఫంక్షన్ హాల్ ను సద్వినియోగించుకోవాలని పూర్తి వివరాలకు 94403 62981నెంబర్ కు ఫోన్ చేసి సంప్రదించగలరని తెలిపారు.

# ప్రతి జర్నలిస్టుకు బీమా చేయిస్తా..

- జర్నలిస్టులందరూ నాకు ఆత్మీయులే
- నిజాలను నిర్భయంగా రాయడమే నిజమైన జర్నలిజం వృత్తి
- గ్రామ స్థాయి నుంచి వచ్చిన నాకు జర్నలిస్టుల సమస్యలు తెలుసు
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





**వనపర్తి ప్రతినిధి, జూన్ 8 (నినాదం న్యూస్):** వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ప్రతి జర్నలిస్టుకు తానే స్వయంగా బీమా చేయిస్తానని అందుకు సంబంధించిన చర్యలు చేపట్టాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో నిర్వహించిన వనపర్తి నియోజకవర్గం స్థాయి జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలు తనకు ఇచ్చిన అవకాశాన్ని ఒక సామాన్య వ్యక్తి గా ప్రజలతో మమేకమై నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. నియంత్రుత్వ పోకడాతో కాకుండా స్నేహపూర్వకంగా ఎవరి ఆత్మగౌరవం దెబ్బతీయకుండా స్వేచ్ఛ వాతావరణంలో పరిపాలన అందిస్తానన్నారు.ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులుగా ఉన్న జర్నలిస్టులు నిజాలను, సమస్యలను నిర్భయంగా వ్రాయాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో సామాన్య ప్రజలకు నిత్యావసరాలను సమాకుర్చడం, రైతులకు, వ్యాపారస్తులకు మౌలిక వసతులు, సాగు నీరు, విద్యుత్ సౌకర్యాలు కల్పించడంలో విఫలమైదన్నారు. నిర్లక్ష్యానికి, నిస్పృహ కు లోనైనా ప్రతి రంగాలను కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధికి తార్కణం నిలిచేలా చేసి చూపిస్తాన్నారు. చాలా ఏండ్లుగా అసంపూర్తిగా మిగిలిపోయినా వనపర్తి జిల్లా, మండలాల ప్రెస్ క్లబ్ స్థలం, భవన నిర్మాణం, అర్హులైన ప్రతి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపు, రాజీవ్ యువశక్తి పథకం వర్తింపు ప్రక్రియ పూర్తి చేసేందుకు తాను బాధ్యత తీసుకుంటాని జర్నలిస్టులకు భరోసా కల్పించారు. జర్నలిస్టుల కుటుంబాలకు విద్యా, వైద్య రంగాలలో రాయితీలను కల్పించేలా నియోజకవర్గంలోని ప్రతి జర్నలిస్టుకు భీమా సౌకర్యం తాను చేయిస్తానన్నారు.

జర్నలిస్టులకు భవిష్యత్తులో ప్రభుత్వం తరఫున ఎటువంటి సహాయం చేసేందుకు ఏళ్ల వేళల అందుబాటులో ఉంటానని భరోసా కల్పించారు. జర్నలిస్టులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## యశోద జీవితం స్ఫూర్తిదాయకం



**నూతనకల్, జూన్ 8, నినాదం న్యూస్:** మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామానికి చెందిన బత్తుల యశోద జీవితం ఆదర్శనీయమని ఆదివారం ఆమె సంస్మరణ సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి పాల్గొని మాట్లాడుతూ అనేక పోరాటా త్యాగాలకు సామాన్య కళ్ళు గీత కార్మిక కుటుంబంలో జన్మించి యశోద జీవితం నమ్మిన ఎర్రజెండా సిద్ధాంతల కోసం పనిచేసిన గొప్ప నాయకురాలని కొనియాడారు. మహిళా సంఘల కోసం, ప్రజల హృదయాలో చెరగని ముద్ర వేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు రమణ, జిల్లా కార్యవర్గ సభ్యుడు సైదులు, గోపి,కందాల శంకర్ రెడ్డి ,శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, బిక్షం, అంజి బాబు, ఉప్పలయ్య ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం విఫలం

- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



**మహాదేవపూర్ జూన్ 8, ( నినాదం న్యూస్):** మేడిగడ్డ బ్యారేజీలో జరిగిన సంఘటనకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని మంథని మాజీ శాసనసభ్యులు పుట్ట మధుకర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో బాధిత కుటుంబాలను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మేడిగడ్డ ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగానే పక్కన పెట్టిందని అక్కడ వరద ప్రవాహం పెరుగుతుందని తెలిసిన ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టలేదని విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే అభం శుభం తెలియని ఆరుగురు పిల్లలు ప్రాణాలు కోల్పోయారని అందుకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించి ఒక్కో బాధిత కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని అన్ని విధాల ఆ కుటుంబాలను ఆదుకోవాలని ఆయన అన్నారు. అంతేకాకుండా మేడిగడ్డ ప్రాజెక్టుకు పర్యాటకుల తాకిడి పెరిగే అవకాశం ఉందని దానికిప్రభుత్వం రక్షణ చర్యలు వెంటనే చేపట్టాలని తెలిపారు.

## సమ సమాజ స్థాపనకు సర్వాయి పాపన్న పోరాటం

- కోదాడ మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్



**కోదాడ(మోతే),జూన్ 8 (నినాదం న్యూస్):** సమ సమాజ స్థాపన కోసం పోరాటం చేసిన యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ అని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.మెతే మండలం ఉర్లుకొండ గ్రామంలో కంతమహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సర్దార్ సర్వాయ్ పాపన్న విగ్రహ ఆవిష్కరణ చేసి గౌడ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ.... 17వ శతాబ్దంలోనే బహుజన రాజుగా చరిత్ర పుటల్లో నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మనందరికీ ఆదర్శం అన్నారు.375 సంవత్సరాల క్రితమే కుల మత జాతి విభేదాలు లేకుండా సమ సమాజ స్థాపన కోసం గొప్ప పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు అని కొనియాడారు. కంతమహేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని ఆయన ఆకాంక్షించారు....ఈ కార్యక్రమంలో మాజీ గౌడ కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవి గౌడ్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు రాధాకృష్ణ, టిఆర్ఎస్ నాయకులు యుగంధర్ రెడ్డి, కట్ల నరసయ్య, పల్స్ మల్సూర్, బూర మన్సూర్, గౌడ సంఘం నాయకులు , టిఆర్ఎస్ పార్టీ నాయకులు, భక్తులు, గ్రామ పెద్దలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాలునాయక్‌కు మంత్రి పదవి ఇవ్వకపోవడం అన్యాయం



**చింతపల్లి, జూన్ 8( నినాదం న్యూస్):** దేవరకొండ నియోజకవర్గ సీనియర్ శాసనసభ్యుడు నేనావత్ బాలునాయక్ కు మంత్రి వర్గంలో చోటుకల్పించకపోడం కాంగ్రెస్ పార్టీ చేసిన చారిత్రాత్మక తప్పిదంగా భావించాలని, తెలంగాణ లంబాడా సామాజిక వర్గానికి తీరని అన్యాయం చేశారని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికారప్రతినిధి ముచ్చర్ల యాదగిరి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోనే పార్టీని పటిష్టపరిచిన గొప్ప చరిత్ర బాలు నాయకదన్నారు. సామాన్య కార్యకర్త నుంచి క్రియాశీలక రాజకీయాల్లో పాల్గొంటూ పార్టీ అభివృద్ధికి గ్రామస్థాయిలో అహర్నిశలు కృషి చేస్తూ, కేవలం పార్టీ పట్ల తన నిబద్ధత, క్రమశిక్షణ, అంకిత భావం , స్వయంకృషితో గతంలో జెడ్. పిటీసీగా , మార్కెట్ చైర్మెన్ గా,శాసనసభ్యుడిగా, జిల్లాపరిషత్ చైర్మెన్ గా , తిరిగి మొన్నటి2023 శాసనసభ ఎన్నికలలో భారీ మెజారిటీ తో గెలిచి నిత్యం పేద ప్రజల మధ్యన గడుపుతున్న వ్యక్తిని పార్టీ విస్మరించడం చాలా అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.వాస్తవంగా2023 లో జరిగిన ఎన్నికలలో తెలంగాణ వ్యాప్తంగా లంబాడా సామాజిక వర్గప్రజలు కాంగ్రెస్ పార్టీ కి వెన్నుదన్నుగా ఒకే త్రాటిపై నడిపించడానికి ఎంతో కృషిచేసి, పార్టీ అధికారంలోకి రావడానికి చేసిన కృషి ని పార్టీ విస్మరించడం దురదృష్టకరమని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరాలోచించి దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ కు మంత్రి పదవి ఇవ్వాలని ఆయన కోరారు.

## వేలంపాట వ్యవహారంలో ఎమ్మెల్యే, అధికారులు జోక్యం చేసుకోవాలి

- కోదాడ పబ్లిక్‌క్లబ్ శాశ్వతసభ్యులు కొల్లు వెంకటేశ్వరరావు

**కోదాడ,జూన్ 8(నినాదం న్యూస్):** అనంతగిరి మండల పరిధిలోని ఖానాపురం గ్రామ శివారులో గల కోదాడ నూతన పబ్లిక్ క్లబ్ భవనం వేలంపాట పేరుతో చేతులు మారుతున్న కోట్లాది రూపాయల వ్యవహారంలో స్థానిక ఎమ్మెల్యే, రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకోవాలని కోదాడ పబ్లిక్ క్లబ్ శాశ్వతసభ్యులు కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. కోదాడలో విలేకరులతో మాట్లాడుతూ.... క్లబ్ భవనం చుట్టూ నిర్మించిన ప్రహరీ లోపల పెద్ద చెరువు ఎఫ్టీఎల్, బఫర్ జోన్ భూమి ఉన్నదని, దాన్ని అమ్మకం, కొనుగోళ్లు చేయడం చట్టరీత్యా చెల్లుబాటు ఎలా అవుతుందని ప్రశ్నించారు. క్లబ్ నిర్వాహకులు 3కోట్ల 25లక్షలకు విక్రయించాలని నిర్ణయించుకోగా వేలంపాటలో పాల్గొన్న ఏకైక వ్యక్తి కేవలం ఒక్క లక్ష అదనంగా అంటే 3కోట్ల 26లక్షలకు కొనుగోలు చేశాడంటే ఇందులో ఏదో గూడుపుఠాని దాగి ఉన్నదన్న అనుమానాలు వ్యక్త మవుతున్నాయని ఆరోపించారు. కొన్న వ్యక్తి సర్వే నంబర్లు, నాలా పర్మిషన్ తదితర విషయాలపై స్పష్టత ఇవ్వకపోవడం గమనించాలని చెప్పారు. పైకి వేలంపాట అని చెబుతున్నప్పటికీ లోపల మరేదో ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నట్లు అనుమానాలు ఉన్నందున అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను పబ్లిక్ క్లబ్ సభ్యులు, ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేసారు.

## మాజీ ఎమ్మెల్యే పట్నంతో నర్మద కిష్టప్ప భేటీ



**కొడంగల్,జూన్ 08 (నినాదం న్యూస్) :** కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డితో బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు కుర్వ నర్మద కిష్టప్ప మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. హైదరాబాద్ లోని పట్నంనరేందర్ నరేందర్ నివాసంలో కలిసి,ఆయనకు పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించారు, అనంతరం నర్మద కిష్టప్ప తో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం కోసం కష్టపడి పని చేయాలని సూచించారు, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు, ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ ఎస్ శ్రేణులు అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని, అధిక మొత్తంలో బిఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించుకునేందుకు కృషి చేయాలన్నారు.

## దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

- గోవర్ధన్ రెడ్డి



**పటాన్‌చెరు, జూన్ 8 (నినాదం న్యూస్):** దేవాలయాలు మానవ జీవితంలో మానసిక ప్రశాంతతకు నిలయాలుగా నిలుస్తాయని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని చర్చి గాగిల్లాపూర్ లో నిర్మాణంలో ఉన్న శ్రీ గంగా పార్వతీ సమేత ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... దేవాలయాల నిర్మాణం సాంప్రదాయాల పరిరక్షణకు, భక్తుల ఆధ్యాత్మిక అభివృద్ధికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి శివాలయాలు సామాజిక సమగ్రతకు, సానుకూల వాతావరణం నెలకొనడానికి తోడ్పడతాయని చెప్పారు. యువత కూడా ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొని తమ జీవితంలో మానసిక స్థైర్యం పెంచుకోవాలన్నారు. కౌన్సిలర్లు జోస్మిన్ సుధాకర్ రెడ్డి, శంకర్ చౌహాన్, అరుణ నాగరాజు, నాయకులు మద్ది వీరారెడ్డి వాసుదేవ రెడ్డి సూర్యనారాయణ చంద్రారెడ్డి నరేష్, గ్రామ పెద్దలు, భక్తజనులు, పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## యువత క్రీడల్లో రాణించాలి




**సూర్యాపేట ప్రతినిధి జూన్ 8 ( నినాదం న్యూస్):** గ్రామీణ స్థాయిలో యువకులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచాలని ఆర్కా ఎస్ ఎస్ కె క్రికెట్ క్లబ్ జనరల్ సెక్రటరీ పగిడోజు వెంకటరమణ అన్నారు. ఆదివారం సూర్యాపేట మండలం పెద్దగారేకుంట తండా లో పిజికేటి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని గెలుపు ఓటమి లను సమానంగా స్వీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి వెంకటేష్ ,ఆర్గనైజర్లు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటోడ్రైవర్ల సంక్షేమానికి కృషి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్‌చెరు, జూన్ 8 (నినాదం న్యూస్):** నియోజకవర్గం పరిధిలోని ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ యునైటెడ్ ఆటో ఓనర్స్ మరియు డ్రైవర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీలో పటాన్ చెరు పట్టణానికి చెందిన జిఎంఆర్ ఆటో యూనియన్ అధ్యక్షులు దస్తగిరికి ఉపాధ్యక్షుడిగా నిర్మించిన సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే జిఎంఆర్ ను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ఆటో డ్రైవర్లకు తగు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు.. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలోనూ సముచిత ఇల్లు కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీని కలిసిన జాతీయ మానవ హక్కుల సంఘం సభ్యులు



**కాప్రా, జూన్ 8 (నినాదం న్యూస్):** భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీని కాప్రా నేతాజీ నగర్ కు చెందిన జాతీయ మానవ హక్కుల సంఘం సభ్యులు విజయభారతి ఆమె కుటుంబసభ్యులు న్యూ ఢిల్లీ లో ప్రధాని అధికారిక నివాసంలో కలిశారు. విజయభారతి కుమారుడు, స్థానిక దంతవైద్యులు డా అరవింద్ కోడలు డాక్టర్ ఆశా కలిశారు. ప్రధాని మోదీ కి జాతీయ మానవ హక్కుల సంఘం సభ్యులు విజయభారతి సభ్యులను మోడీకి పరిచయం చేశారు. అనంతరం పిఎం మోడీ అందరి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్ గ తాము ఓ రాయల్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా అనే ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి తెలియచేసారు. దేశంలో సామాన్య ప్రజానీకానికి దంతవైద్యాన్ని అందుబాటులో తీసుకురావాలని, అందుకు అనుగుణంగా దంతవైద్యానికి పూర్తి స్థాయిలో ఇన్సూరెన్సు సౌకర్యం కల్పించాలని ఓ రాయల్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా తరఫున వినతి పత్రాన్ని అంద చేశారు.. దానికి ప్రధాని సానుకూలంగా స్పందించారని డాక్టర్ అరవింద్ తెలియచేశారు.

## ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం




**మల్హర్, జూన్ 8 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడి కార్యక్రమాన్ని మల్హర్ మండల్ మల్లారం గ్రామంలోవినూత్నంగా నిర్వహించారు. ఆదివారం బడిబాట కార్యక్రమంలోభాగంగా గ్రామంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రధాన వీధుల గుండా ర్యాలీగా వెళ్తూప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న వసతుల గురించి వివరిస్తూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గోనే శ్రీనివాస్ రావు మరియు మాజీ వార్డు మెంబర్ మేకల రాజయ్య ,ఎస్ ఎం సి చైర్మన్ శ్యామల గంగాధారి సమ్మయ్య లింగన్నపేట శ్రీనివాస్ ప్రధానోపాధ్యాయుడు నరసింహా రావు, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు తిరుపతి,రాజేంద్రప్రసాద్, శ్రీధర్, శ్రీనివాస్, మురళి, మనోహర్ రావు, యోగానంద స్వామి,సుజాత, వాసవి, అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.


## మచ్చలేని నాయకుడు వివేక్ వెంకటస్వామి

- మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి డా.దేవి భూమయ్య



**మల్హర్ జూన్ 08 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి మల్హర్ మండల్ కేంద్ర కొయ్యూర్ ,మచ్చలేని నాయకుడు, పేద బడుగు బలహీన వర్గాల కోసం పని చేసే నాయకుడు వివేక్ వెంకటస్వామి అని మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి డా. దేవి భూమయ్య అన్నారు. చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మంత్రిగా ప్రమాణస్వీకారం చేయడంతో మల్హర్ కాంగ్రెస్ శ్రేణులు, కాకా ఫ్యామిలీ అభిమానులు ఆదివారం సంబరాలు చేసుకుంటున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం కొయ్యూరు చౌరస్తాలో టపాకులు కాల్చి, కేక్ కట్ చేసి కాంగ్రెస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. మంత్రివర్గంలో గడ్డం వివేక్ వెంకటస్వామికి చోటు కల్పించినందుకు కాంగ్రెస్ అధిష్టానానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివేక్ వెంకటస్వామి అభిమానులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి డా. దేవి భూమయ్య, వేల్పుల వెంకటేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి కలీముద్దీన్, కాంగ్రెస్ యువ నాయకులు గడ్డం ప్రేమ్ కుమార్, నవీన్, వేల్పుల శంకర్, వివేక్ అభిమానులు పాల్గొన్నారు.

## బలహీనవర్గాల బంధువు సర్వాయి పాపన్న



**కోదాడ(రూరల్),జూన్ 8 (నినాదం న్యూస్):** పీడిత అణగారిన వర్గాలకు బాసటగా నిలిచి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహా యోధుడు సర్వాయి పాపన్న అని రాష్ట్ర గీత సహకార కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ అన్నారు. ఆదివారం కోదాడ మండలంలోని ఎర్రవరం గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని సందర్శించి మాట్లాడారు. గేరిల్లా దళం సహాయంతో గోల్కొండ కోటను కైవసం చేసుకున్న పాపన్న తన పాలనతో ప్రజలను మెప్పించాడని అన్నారు. గ్రామ గ్రామాల్లో సర్వాయి పాపన్న విగ్రహాలను గౌడ కులస్తులు ఏర్పాటు చేస్తున్నారని, వారి ఐక్యతకు ఇదే నిదర్శనమని చెప్పారు. కార్యక్రమంలో జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బూర మల్సూర్ గౌడ్,, రాష్ట్ర గౌడ సంఘ నాయకులు బొడ్డు గోపాల్ గౌడ్, గ్రామ గౌడ పెద్దలు పాల్గొన్నారు.

## నాగారం మున్సిపల్ పరిధిలో ఎజే ఇంటీరియల్ బ్రాంచ్ ప్రారంభోత్సవం

- ముఖ్యఅతిథిగా మాజీ చైర్మన్ మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి



**కీసర ప్రతినిధి, జూన్ 08, (నినాదం న్యూస్):** మేడ్చల్ జిల్లా, కీసర మండలం, నాగారం మున్సిపల్ పరిధిలో ప్రముఖ గృహ ఇంటీరియల్ డిజైన్ ఎజే ఇంటీరియల్ బ్రాంచ్ని సత్యనారాయణ కాలనీ రోడ్ నెంబర్12లో నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలు ప్రభుత్వం మీద ఆధారపడకుండా తన స్వయం కృషితో తాను మరో పదిమందికి ఉపాధి కల్పించాలి అనే ఆలోచనతో చక్కటి డిజైనర్ వృత్తిని ఎంచుకుని యువతకు మార్గదర్శకులుగా నిలిచాన. డి ఆంజనేయులు వారి సోదరుడు డి కృష్ణ అభినందిస్తూ యువతకి మార్గదర్శకంగా నిలిచినందుకు వారిని అభినందించడం జరిగింది. ఉన్నత విద్య పూర్తి చేసుకున్న వారు వివిధ వృత్తి రంగాలలో నైపుణ్యం సాధించి తమ కాళ్ళ మీద నిలబడే శక్తిని పెంపొందించుకోవాలని యువతుకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బిజీ శ్రీనివాస్ గౌడ్, బిజెపి నాయకులు రామక్కపేట రవీందర్ రెడ్డి, వోల్లాల శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్ బి, సురేందర్ రెడ్డి, ఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం
ఉమ్మడి రంగారెడ్డి-హైదరాబాద్-మెదక్
సోమవారం, తెలంగాణ
09 జూన్ 2025
www.ninadam.co.in

# ఒకేసారి మూడు నెలల సన్నబియ్యం

- జాతీయ ఉత్పత్తి పంపిణీ దుకాణం ముందు
- బారులుతీరుతున్న లబ్ధిదారులు
- మొరాయిస్తున్న సర్వర్లు



**అల్వాల్, జూన్ 8( నినాదం న్యూస్):** వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని మూడు నెలల రేషన్ బియ్యం ఒకే సారీ పంపిణీ చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలు జారీ చేయడంతో రేషన్ బియ్యంపంపిణీ మొదలు కావడంతో నియోజకవర్గంలోని రేషన్ దుకాణాల వద్ద సందడి నేలు కుంది.కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జూన్. జూలై. ఆగస్టు నెలలకు సంబంధించి సన్న బియ్యం పంపిణీ నిర్వహిస్తున్నారు. రేషన్ షాపుల వద్ద ప్రజలు బారులు తీరుతున్నారు. గంటలకు కొద్ది నిరీక్షిస్తూ బియ్యం తీసుకెళ్తున్నారు. రద్దీ కారణంగా ఆది. సోమవారం రోజులలో మల్కాజ్గిరి. అల్వాల్ సర్కిల్ పరిధిలో 15% వరకు బియ్యం పంపిణీ చేశారు. ప్రతి నెల, 1 నుండి 15 వరకు సాధారణంగా బియ్యం పంపిణీ చేశారు. ఈసారి నెల మొత్తం పంపిణీ చేసే విధంగా అధికారులు ఏర్పాటు చేశారు . ఉదయం 8 నుండి మధ్యాహ్నం 12 వరకు సాయంత్రం 4 నుండి రాత్రి 8 గంటల వరకు దుకాణాలు తెరిచి ఉండే విధంగా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ప్రతినెల దుకాణంలో 100% మంది లబ్దిదారులు బియ్యాన్ని పొందెల చర్యలు తీసుకుంటున్నారు. షాపుల వద్ద గంటల కొద్ది నిరీక్షణ, మూడు నెలల రేషన్ ఒకసారి పొందేలా రేషన్ దుకాణాలలో ఈ పాసు మిషన్లను కొత్త స్టాప్ వేర్ ఇన్ స్టాల్ చేశారు. కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే సబ్సిడీ బియ్యం వివరాలు వేరుగా ఈపాస్ యంత్రాలలో నమోదు చేసి బియ్యం తూకం వేసి పంపిణీ చేయాలి వస్తుంది. దీనికోసం మూడుసార్లు. కొంతమందికి ఆరుసార్లు వెళ్లి ముద్రలు తీసుకోవాల్సి వస్తుంది. ఈ క్రమంలో తరచూ సర్వార్ కూడా మురాయిస్తుండడంతో ఒక్కొక్క లబ్ధిదారుడికి బియ్యం పంపిణీ పూర్తి చేయాలంటే 20 నిమిషాల నుండి అరగంట సమయం పడుతుంది. ఈ జాప్యం కారణంగా సరుకులు కోసం వస్తున్న లబ్బిదారుడు గంటలకు తరబడి నిరీక్షణ చేయవలసి వస్తుంది.

డీలర్లకు పని భారం పడుతుంది. కొంతమంది డీలర్లు నిరసన వ్యక్తం చేస్తున్నారు. క్యూ లైన్లో ఉన్న లబ్ధిదారులందరికీ ఇవ్వలేక అలసిపోయి మరుసటి రోజు వాయిదా వేస్తున్నారు. మల్కాజ్గిరి నియోజకవర్గంలో రేషన్ దుకాణాలు 105, ఆహార భద్రత కార్డు లు 74.470, అంత్యదయ కార్డులు 75,994 కార్డు దారులు ఉన్నారు.

## కాలనీల సమగ్ర అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- నెమలి అనిల్ కుమార్



**నాచారం, జూన్ 8 (నినాదం న్యూస్) :** బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ డివిజన్ అన్నపూర్ణ కాలనీలో గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పర్యటించడం జరిగింది. ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారం తో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి,అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ కాలనీలో ప్రధానంగా ఉన్న సమస్యల గురించి ఆరా తీసి త్వరలోనే సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, అన్నపూర్ణ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు భానుచందర్ రెడ్డి, చౌదరి, మన్నన్, రషీద్, విలయత్ ఖాన్, హనన్, శ్రీశైలం, శ్రీనివాస్, సత్యనారాయణ, సంజయ్, రాము, వెంకన్న, శ్రీనివాస్, పవన్ పాల్గొన్నారు.

## సామాజిక దృక్పథంతో ఆసుపత్రులు నిర్వహించాలి

- నూతన కృష్ణ లైఫ్ సెక్యూర్ హాస్పిటల్‌ను ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, జూన్ 8 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం 129 డివిజన్ షాపూర్ పరిధిలో మాజీ కార్పొరేటర్ బట్ట పాలకృష్ణ కుమారుడు బట్ట కృష్ణ నూతనంగా ఏర్పాటు చేసిన కృష్ణ లైఫ్ సెక్యూర్ హాస్పిటల్ ను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రులు ధనార్జనధ్యేయంగా కాకుండా సామాజిక దృక్పథంతో ఆసుపత్రులను నిర్వహించాలని సూచించారు. అత్యవసర పరిస్థితులలో ఆసుపత్రికి వచ్చిన ప్రతి రోగిని కాపాడాలనీ డబ్బులు చెల్లిస్తేనే వైద్యం అందిస్తామనే ఆలోచనను మానుకొని మానవత్వాన్ని చాటాలని ఆయన ఆస్పత్రి యాజమాన్యం కు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గాదె వినోద్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు బి . వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**అల్వాల్, జూన్ 8 (నినాదం న్యూస్):** పేద ప్రజలు ఉచిత వైద్య శిబిరం ను సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ తమిళ సంఘం. లైఫ్ లైన్ తులసిఆసుపత్రి ఆధ్వర్యంలో కొత్త బస్తి అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటుచేసిన వైద్య శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు విశాల్, రాకేష్, అరవింద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సమస్యలపై టీడబ్ల్యూజేఎఫ్ పోరాటం

- ఉప్పల్ నియోజక వర్గంలో యూనియన్ సభ్యత్వం
- ప్రారంభించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య



**మేడ్చల్ మల్కాజిగిరి, జూన్08(నినాదం న్యూస్):** జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడేది టీడబ్ల్యూజేఎఫ్ సంఘం మాత్రమేనని ఆ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బి.బసవపున్నయ్య అన్నారు. ఆదివారం ఉప్పల్ నియోజకవర్గం లో టిడబ్ల్యూ జెఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రధాన కార్యదర్శి బి బసవపునయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా బసవపున్నయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల కనీస సమస్యలను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. కొత్త సంవత్సరం వచ్చి ఆరు నెలలు కావస్తున్న అక్రిడిటేషన్ కార్డులకు ఇంకా స్టికర్లు వేస్తూ కాలం వెళ్ళదీస్తున్నారని అన్నారు. పేరుకు హెల్త్ కార్డులు ఇచ్చారని, అవి పనిచేయడం లేదని చెప్పారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు తదితర సమస్యలపై సంఘం అవిశ్రాంత ఉద్యమాలు చేస్తున్నదని గుర్తు చేశారు. ప్రస్తుతం జర్నలిస్టులు దయనీయ పరిస్థితుల్లో ఉన్నారని అభిప్రాయపడ్డారు. అలాగే చిన్న పత్రికల పరిస్థితి మరీ దారుణంగా ఉందని వివరాయించారు. సంఘ సభ్యుల%శీ%దరూ కూడా ఐక్యమత్యంగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, దీర్ఘకాళికంగా పెండింగ్ లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని బి బసవ పున్నయ్య డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా.. జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ, సమస్యల పై సమిష్టి పోరాటానికి జర్నలిస్టులు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎంపల్లి పద్మా రెడ్డి, టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి హరిప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పటేల్ నరసింహులు, జిల్లా ఉపాధ్యక్షులు రోజా రాణి, ఉప్పల్ కార్యదర్శి వి రామచంద్రమూర్తి, నాయకులు డి శ్రీనివాసరావు, డి కిరణ్ కుమార్ రావు, వెంకట్, కీర్తి శ్రీనివాస్, ఎన్ శ్రీనివాస్ రెడ్డి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారు మైసమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న కొలను హనుమంత రెడ్డి

**కుత్బుల్లాపూర్, జూన్ 8 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం 129 డివిజన్ సూరారం విలేజ్ పరిధిలోని అయ్యప్ప కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు నిర్వహించిన శ్రీ బంగారు మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ కొలను హనుమంత రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ సుఖ:సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కె.జంగారెడ్డి, కె. హనుమంత్ రెడ్డి, కె . హనుమంతరావు, మల్లికార్జున్, నిఖిల్ రెడ్డి, అంజి రెడ్డి, శివకుమార్ మరియు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాబన్, నదీమ్ , సురేందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, అయ్యప్ప కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్‌లో చేరికలు


**కొడంగల్, జూన్ 08 (నినాదం న్యూస్):** అధికార కాంగ్రెస్ పార్టీ లో తమకు సరైన ప్రాధాన్యత లభించడం లేదని, దుద్యాల మండలం లోని కుదురుమళ్ళ గ్రామానికి చెందిన 15 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బిఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ వర్కింగ్ ప్రసిడెంట్ మడిగె శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిఆర్ ఎస్ పార్టీ లో చేరారు.కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ ఎస్ లోకి చేరిన వారికి కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నంనరేందర్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి తమ పార్టీ లోకి ఆహ్వానించారు.బిఆర్ ఎస్ పార్టీలో చేరిన వారిలో నరసింహ రెడ్డి, గడ్డమీది వెంకటప్ప, జూలేపల్లి శివరాజ్, కొత్తపల్లి వెంకటప్ప, కొంరెడ్డిపల్లి వెంకటప్ప, సున్నపు వెంకటేష్, బాబు, పెద్ద లక్ష్మణ్, నరసింహ, గంగంపల్లి రాఘవేందర్, కొత్త గోపాల్, గోవిందు,లతోపాటు మరికొందరు ఉన్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, తాము కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని చాలా ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నామనీ,ఇటీవల కాంగ్రెస్ లో చేరిన వారికి ప్రాధాన్యత ఇస్తూ, తమను పట్టించుకోవడం లేదని వారు అసహనం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ మహిళా నాయకురాలు నర్మదకిష్టప్ప, బొజ్జప్ప,



వెంకట్, రాములు,ఇమ్రాన్, నరేష్ గౌడ్, నర్సింహులు, కురువ సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## మల్లిఖార్జుననగర్‌లో మల్లన్న ఆలయం

- నిర్మాణానికి భూమి పూజ చేసిన మందముల పరమేశ్వర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజిగిరి,జూన్08,(నినాదం న్యూస్):** ఉప్పల్ డివిజన్ మల్లికార్జున నగర్ కాలనీ లో నిర్మించతలపెట్టిన మల్లన్న దేవాలయం భూమి పూజ కార్యక్రమం లో ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. మల్లికార్జునగర్ కాలనీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధికి ఎల్లపుడు అండగా ఉంటానని పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జునగర్ కాలనీ అధ్యక్షులు సత్తి రెడ్డి ,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,నాగేష్,గాలయ్య ఓబుల్ రెడ్డి, నారాయణ రెడ్డి నరసింహారెడ్డి, సమ్మయ్య,దీపక్,ప్రణయ్ బన్నీ, వేణు, గోపి పాల్గొన్నారు.

## హిందూ స్మశానవాటికలో అక్రమడంపింగ్ యార్డ్ ఎత్తివేయాలి

- 50 కాలనీవాసుల నిరసన

**అల్వాల్, జూన్ 8 (నినాదం న్యూస్):** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారంలోని హిందూ స్మశానవాటికలో అక్రమ డంపింగ్ యార్డ్ ఎత్తివేయాలని జరుగుతున్న ఉద్యమానికి మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ లు మద్దతు తెలిపినప్పటికీ, 50 కాలనీ వాసులు సుమారు 200 మంది నుండి నిరసన వ్యక్తం అయినప్పటికీ, అధికారులు డంపింగ్ యార్డ్ ఎత్తివేయకపోగా దానిలో అక్రమంగా కట్టడాలు శరవేగంగా జరుగుతున్నాయని ఆదివారం డంపింగ్ యార్డ్ వద్ద ఆందోళన చేపట్టారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి తహసిల్దార్ రిపోర్ట్ ఇచ్చినట్టుగా ఇది హిందూ స్మశాన వాటిక, స్మశాన వాటికలో అక్రమ డంపింగ్ అక్రమ నిర్మాణాలను అధికారులు ఆపాలని డిమాండ్ చేశారు. కాలనీలో ర్యాలీ, మానవహారం నిర్వహించి నిరసన తెలిపారు.

## మరకత లక్ష్మీ గణపతికి ప్రత్యేకపూజలు



**అల్వాల్, జూన్ 8 (నినాదం న్యూస్):** కానాజీ గూడా డైరీ ఫార్మ్ రోడ్లో వెలసిన శ్రీ మరకత శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి. ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి దేవాలయ విస్తరణ అన్న ప్రసాద భవనం కళ్యాణ మండపం గోశాల వేద పాఠశాల మొదలగు వాటికి స్థల సేకరణలో భాగంగా 200 చదరపు గజాలు స్థలాన్ని కొనుగోలు చేసుకునేందుకు అడ్వాన్స్ గా 70 లక్షల రూపాయలు ఈరోజు అనగా 8 జూన్ 20 25 రోజున చెల్లింపు జరుగుతుందని దేవుని కృప వల్ల ముందుకు సాగే అదృష్టం కలి గే భాగ్యం దక్కుతుందని దానికోసం భక్తులు ఆలయ అభివృద్ధికి భూదాన యజ్ఞంలో భాగస్వాములు కావాలని భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మంత్రి వర్గంలో ముస్లింలకు చోటు దక్కకపోవడం అవమానం

- ఎస్ ఎం గౌసన్



**కొడంగల్, జూన్ 08 (నినాదం న్యూస్):** రాష్ట్ర మంత్రి వర్గంలో ముస్లిం నాయకులకు చోటు దక్కకపోవడం రాష్ట్ర ముస్లిం, మైనారిటీ ప్రజలను కలచివేసిందనీ కొడంగల్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎస్ ఎం గౌసన్ అసంతృప్తి వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ ఒక్క ముస్లిం నాయకుడిని కూడా పార్లమెంట్ కు పంపలేదనీ,కేబినెట్ విస్తరణలో కూడా ముస్లిం మైనారిటీలకు చోటు దక్కకపోవడం తమకు అవమానంగా భావిస్తున్నామన్నారు.ఎమ్మెల్సీ గా కొనసాగుతున్న అమీర్ అలీఖాన్ సాబ్ ను మంత్రి వర్గంలోకి తీసుకుంటే బాగుండేదని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## చదువుకు అంగవైకల్యం అడ్డుకాదు

- టివివి రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్



**కొడంగల్, జూన్, 08 (నినాదం న్యూస్):** చదువుకు అంగవైకల్యం అడ్డుకాదనీ, వైకల్యం నెపంతో చదువును మధ్యలో ఆపేయడం సరికాదని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి కె.రవీందర్ గౌడ్ అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం దుద్యాల మండలం లోని లగచర్ల గ్రామంలో అంగవైకల్యం కలిగిన విద్యార్థిని చదువు మానేయడంతో దుద్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కె.రవీందర్ గౌడ్, రాములు, రవి నాయక్ లు విద్యార్థిని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అంగవైకల్యం తో చదువు ఆగిపోవడం సరికాదని, రాకపోకలకు అమ్మాయి కి సిడబ్ల్యూఎస్ ద్వారా ట్రైసైకిల్ అందించేందుకు కృషి చేస్తామని మనో ధైర్యాన్ని చెప్పారు. బడి ఈడు గల పిల్లలందరూ బడికి వెళ్ళి చదువుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలు, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రమాణాలు కల్గిన విద్యను అందిస్తున్నాయని, ప్రభుత్వ బడులు నాణ్యమైన విద్యాకేంద్రాలు అని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు అభయ కుమార్, పూర్వ విద్యార్థులు మనోహర్ రెడ్డి, పూజ, సంతోష, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్పీడ్ స్కేటింగ్ అకాడమీ ఆధ్వర్యంలో పోటీలు

**అల్వాల్, జూన్ 8( నినాదం న్యూస్):** యాప్రాల్ లో కార అకాడమీలో సమ్మర్ స్కేటింగ్ క్యాంప్ ను స్పీడ్ స్కేటింగ్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నా గౌడ్ పోటీలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆత్మరక్షణ, శరీర దృఢత్వానికి, మానసిక వికాసానికి స్కేటింగ్ ఎంతో ముఖ్యమని అన్నారు. చిన్నప్పటినుండి స్కేటింగ్, కరాటే ను ప్రధానంగా వివిధ స్కూళ్లలో విద్యార్థులకు ఆత్మ రక్షణ కోసం నేర్పించడం బాగుంటుందన్నారు. టీనసిటీ, క్వాడ్, రెగ్యులర్ ఇన్ లైన్ పోటీలు నిర్వహించారు. ఈ టోర్నమెంట్ కు అత్యధికంగా 100 మంది పైగా పోటీదారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైభవ్ గౌడ్, శ్రీకాంత్, దేవేందర్ గౌడ్, నవీన్, జాన్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## ముదిరాజుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం





- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- అమీన్‌పూర్ ముదిరాజ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

**పటాన్‌చెరు, జూన్ 8 (నినాదం న్యూస్):** నియోజకవర్గ పరిధిలోని ముదిరాజుల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని నవ్య రోడ్డులో నూతనంగా నిర్మించ తలపెట్టిన ముదిరాజ్ భవనం పనులకు ఆయన ఆదివారం ఉదయం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సేవా దృక్పథం.. ధైర్యానికి మారుపేరైన ముదిరాజులు తెలంగాణ సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో ముదిరాజుల కోసం సొంత నిధులచే సంక్షేమ సంఘ భవనాలు నిర్మించడం జరుగుతుందని తెలిపారు. పటాన్చెరులోని ముదిరాజ్ భవన్ ను రెండు కోట్ల రూపాయల సొంత నిధులతో ఆధునీకరించడం జరిగిందని గుర్తు చేశారు. అమీన్ పూర్ లో నిర్మిస్తున్న ముదిరాజ్ భవన్ నిర్మాణానికి సైతం త్వరలోనే నిధులు అందజేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలోనూ. ముదిరాజులకు తగు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గము నుండి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందడంలో ముదిరాజులు అందించిన సహకారం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్లు చంద్రకళ గోపాల్, కొల్లూరి మల్లేష్, బాలరాజు, ఉపేందర్, కృష్ణ, బిజిలీ రాజు, చదువుల మల్లేష్, రాములు, బాశెట్టి అశోక్, రాజేష్, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులు సేవా దృక్పథాన్ని ప్రదర్శించాలి

- కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, జూన్ 8 (నినాదం న్యూస్):** అత్యవసర పరిస్థితులలో ఆసుపత్రుల యాజమాన్యాలు ధనార్జన ధ్యేయంగా కాకుండా సేవా దృక్పథాన్ని ప్రదర్శించాలని ముందుగా రోగిని కాపాడాలని అదే అసలైన వైద్య వృత్తి అని బిజెపి నేత జాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ మాజీ కార్పొరేటర్ బట్ట పాల కృష్ణ కుమారుడు డాక్టర్ బట్ట రాకేష్(ఆర్థోపెడిషియన్) కోడలు డాక్టర్ బట్ట నవీన (గైనకాలజిస్ట్) కృష్ణ లైఫ్ క్యూర్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెకె శేఖర్ యాదవ్, బట్ట నరసింహ, బట్ట పాల వెంకటేష్ , పరుష శ్రీనివాస్ యాదవ్, గడ్డమీది భరత్ కుమార్ , బట్ట శివ కుమార్ , బౌరంపేట్ హరీ కృష్ణారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ప్రణవ్



**జమ్మికుంట, జూన్ 8 (నినాదం న్యూస్):** ఆదివారం జరిగిన మంత్రివర్గ విస్తరణలో మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన ధర్మపురి శాసన సభ్యుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్..కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల వారికి సమన్యాయం పాటిస్తూ మంత్రివర్గ విస్తరణ చేసిందని,రాష్ట్రంలోనైనా దేశంలోనైనా కాంగ్రెస్ పార్టీ ద్వారానే అన్ని వర్గాల వారికి సమన్యాయం చేస్తుందని మరొకసారి రుజువైందని వారు అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సరైన సమయంలో గుర్తింపు లభిస్తుందని పార్టీ కోసం పని చేసే వాళ్లకు తప్పకుండా అధిష్టానం వారిని గుర్తించి పదవులను అందిస్తారని తెలిపారు.

## భక్తులతో కిటకిటలాడిన బిజిగిరి షరీఫ్ దర్గా

- వెల్లి విరిసిన భక్తి భావం
- ఘనంగా సందల్ షరీఫ్
- అన్ని దారులు బిజిగిరి దర్గా వైపే





**జమ్మికుంట, జూన్ 8 (నినాదం న్యూస్):** మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన బిజిగిర్ షరీఫ్ గ్రామంలోని హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహమతుల్లాఅలై,హజ్రత్ సయ్యద్ అజ్మత్ షావలి రహమతుల్లాఅలై,హజ్రత్ సయ్యద్ అక్బర్ షావలి రహమతుల్లాఅలై,హజ్రత్ సయ్యద్ ముర్తుజా షావలి రహమతుల్లాఅలై దర్గాలోని సమాధులకు వేలాదిమంది భక్తులు భక్తిశ్రద్ధలతో దర్శించుకోగా ఆదివారం తెల్లవారుజామున మూడు గంటలకు సంథల్ షరీఫ్ (గ్రంథ లేపణం) ఉత్సవం భక్తిపారవశ్యంతో జరిగింది. వేలాది మంది భక్తులు ఆనందోత్సాహాలతో ఉత్సవంలో పాల్గొని సంథల్ షరీఫ్ ( గ్రంథ లేపణం) మొల్లాపల్లి,పెద్ద బిజిగీర్ షరీఫ్ నుండి మేళా తాళాల మధ్య దర్గాకు తీసుకొని వచ్చారు సంథల్ ను దర్గాలోని సమాధులకు అలరింపచేశారు. ముస్లిం మత గురువు మౌలానా యాసీన్ గారు ప్రత్యేక ప్రార్థనలు చేసినారు. దర్గా ముజావర్లు హైదరాబాద్ నుండి తెచ్చిన ప్రత్యేక చాదార్లు దర్గాలోని సమాధులకు సమర్పించినారు. భక్తులు క్యూలో నిలబడి దర్గాలోని సమాధులకు దర్శనం చేసుకొని తమ మొక్కులు తీర్చుకున్నారు. కొత్తగూడెం వాస్తవ్యుడు కీర్తిశేషులు శ్రీ గాజి గోవర్ధన్ గారి మిత్రబృందం మూడువేల మంది భక్తులకు అన్నదానం చేసినారు. జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హుజురాబాద్ ఏసిపి శ్రీమతి వి.మాధవి గారు, జమ్మికుంట పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.రామకృష్ణ గౌడ్ జమ్మికుంట సబ్ ఇన్స్పెక్టర్ శేఖర్ రెడ్డి ఇతర పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించినారు. సందల్ షరీఫ్ కార్యక్రమం విజయవంతం కావడంతో దర్గా ముతవల్లి మహమ్మద్ అక్బర్ అలీ, దర్గా కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఇక్బాల్ మరియు కార్యవర్గ సభ్యులు ప్రజలకు పోలీస్ సిబ్బందికి,వైద్య ఆరోగ్య సిబ్బందికి,విద్యుత్ అధికారులకు, వక్ఫ బోర్డ్ అధికారులకు, మీడియా జర్నలి స్టులకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపినారు.

## రామోజీరావు మాకు స్ఫూర్తిదాయకం



**కరీంనగర్, జూన్ 8(నినాదం న్యూస్):** ఈనాడు గ్రూపు సంస్థల అధినేత, పద్మవిభూషణ్ రామోజీరావులోని క్రమశిక్షణ, పట్టుదల, నిజాయితీ ఎప్పటికీ స్ఫూర్తిదాయ కమని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. చంద్రయాన్ సందర్భంగా వారితో గడిపిన క్షణాలను ఎప్పటికీ మర్చిపోలేనని చెప్పారు. రామోజీరావు వర్ధంతి సందర్భంగా బండి సంజయ్ కుమార్ సిరిసిల్లలో రామోజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామోజీతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈనాడు గ్రూపు సంస్థల అధినేత, పద్మవిభూషణ్ రామోజీరావుతో ఉన్న అనుబంధాన్ని మరువలేం. చంద్రయాన్ ను విజయవంతంగా ప్రయోగించిన రోజు రామోజీ ఫిల్మ్ సిటీలోని రామోజీరావును దాదాపు 3 గంటలపాటు గడిపిన క్షణాలు ఇంకా నా కళ్ల ముందే మెదులుతున్నాయి. ఆయనను కలిసిన ప్రతిసారి జరిగే చర్చలు ఎంతగా ఆసక్తిగా ఉండేవి. ఆయనలోని నిజాయితీ, క్రమశిక్షణ, దూరదృష్టి, అనుకున్నది సాధించే వరకు మొండి పట్టుదలతో వ్యవహరించే తీరు నాకెప్పటికీ స్ఫూర్తిదాయకం. రామోజీరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళి అర్పిస్తున్నా. రామోజీ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన ఆశయాల సాధనలో ఈనాడు గ్రూపు సంస్థల మరింత ముందుండాలని కోరుకుంటున్నా. రామోజీ మనమధ్య లేకపోయినా ఆయన స్మృతులు, ఆశయాలు సజీవంగా ఉన్నాయి అన్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జడ్జిలకు సన్మానం



**జమ్మికుంట, జూన్ 8 (నినాదం న్యూస్):** పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన మ్యాకం రమ్య, బత్తుల మానస ఈ ఇద్దరు ఇటీవల సివిల్ జడ్జిలుగా నియమితులై న సందర్భాన్ని పురస్కరిం చుకొని చెల్పూర్ పద్మశాలి సంఘం గ్రామ కమిటీ గౌరవ అధ్యక్షులు మార్త రవీందర్, గుండెటి మహ దేవ్ల ఆధ్వర్యంలో చెల్పూర్ గ్రామ పద్మశాలి కుల బాంధవులు అందరూ కలిసి పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన పద్మశాలి ఆడపడుచులైన మ్యా కం రమ్య, బత్తుల మానస లను శాలువాలతో సత్కరించి మెమెంటో బహుక రించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఆడెపు సమ్మయ్య గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షులు వ్యవహరించినారు. ప్రత్యేక ఆహ్వానితులుగా రాష్ట్ర చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు పెండెమ్ సర్వేశ్వర్ , రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సంగెం సత్యనారాయణ,రాష్ట్ర కార్యదర్శి చిలుకమారి శ్రీనివాస్, బొబ్బల సదాశివరెడ్డి, చెల్పూర్ మాజీ సర్పంచ్ పొలంపల్లి శ్రీనివాస్ రెడ్డి, పూజారి బస్మంగీ శంకరయ్య , రాజగోపాల్, ఉమేష్, లింగమూర్తి మరియు పద్మశాలి కుల బంధువులు పాల్గొన్నారు.

## మంత్రులకు శుభాకాంక్షలు తెలిపిన బ్యాంక్ చైర్మన్ విలాస్ రెడ్డి

**కరీంనగర్, జూన్ 8(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన వివేక్ వెంకటస్వామి ,అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి శుభాకాంక్షలు. తెలిపిన అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్యాబినెట్లో అన్ని వర్గాలకు సముచిత న్యాయం కల్పించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ముఖ్యంగా ఆదివారం రోజున ప్రకటించిన మంత్రి వర్గ కూర్పు విషయంలో కాంగ్రెస్ అధిష్టానం సముచిత నిర్ణయం తీసుకున్నదని నా అభిప్రాయం అన్నారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణకు సంబం ధించి నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధి లోని ధర్మపురి నుండి అడ్లూరు లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం నుండి వివేక్ వెంకటస్వామి, తీసుకోవడం వల్ల ఇటు అదిలా బాద్, నిజామాబాద్ నియోజక వర్గాలకు సముచిత స్థానం లభించింది. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ నుండి పొన్నం ప్రభాకర్ ఇది వరకే మంత్రి వర్గంలో చోటు లభించిందని,ఈ మంత్రివర్గ కూర్పు చేసినటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ అధిష్టానానికి కరీంనగర్ జిల్లా పక్షాన కరీంనగర్ అర్బన్ బ్యాంక్ పక్షాన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

- దళారుల మాటలు నమ్మి లబ్ధిదారులు మోసపోవద్దు
- లబ్ధిదారుల వద్ద ఇండ్ల కోసం డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు
- మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం



**జమ్మికుంట, జూన్ 7 (నినాదం న్యూస్):** జమ్మికుంట మండలం నాగారం గ్రామానికి తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఏనామిది ఇండ్ల నిర్మాణ కార్యక్రమంలో భాగంగా నాగారం గ్రామానికి చెందిన కోల వెంకటేష్ కోల రవి కాంత్ లకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఆదివారం రోజున జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ముఖ్యఅతిథిగా హాజరై ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి ముగ్గు పోసి ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ జమ్మికుంట మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని ఫస్ట్ విడతలో రానివారు ఎవరు కూడా అధర్య పడవద్దని ఫస్ట్ విడతలో రాణి వారికి సెకండ్ విడతలో అవకాశం ఉంటదని సెకండ్ విడ్తలో రానివారికి మూడో విడతలో అవకాశం ఉంటుందని ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఇండ్ల ఇచ్చే కార్యక్రమం నిరంతరం ప్రక్రియ గా కొనసాగుతుందని రెండో విడత మూడో విడతల్లో జమ్మికుంట మండలానికి మరిన్ని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించేందుకు రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు ల దృష్టికి తీసుకువెళ్లి కృషి చేస్తానని అన్నారు ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో పారదర్శకంగా జరుగుతుందని లబ్ధిదారులు ఎవరు కూడా దళారులకు డబ్బులు ఇచ్చి మోసపోద్దని ఇందిరమ్మ ఇండ్ల విషయంలో లబ్ధిదారుల వద్ద డబ్బులు వసూలు చేస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని దళారులు తమ పద్ధతిని మార్చుకోక పోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సంద ర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం హెచ్చరిం చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాగారం గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర కుమార్ గ్రామ ఉప సర్పంచ్ కటకం ప్రదీప్ శ్రీపతి రాములు బాసాని సదానందం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ లబ్ధిదారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## కపిల్ విద్యా వారధి అర్హత పరీక్షకు హాజరైన విద్యార్థులు



**కరీంనగర్, జూన్ 8(నినాదం న్యూస్):** పదవ తరగతి లో 470 సాధించిన విద్యార్థులు , నిరుపేద , తల్లి దండ్రులు లేని విద్యార్థుల పై చదువుల నిమిత్తం సంక్షేమ చారిటబుల్ ట్రస్ట్, కపిల్ విద్య వారధి ద్వారా ఆర్థిక చేయూత నివ్వాలనే సంకల్పంతో అర్హత కలిగిన విద్యార్థుల కోసం ఆదివారం రోజున కరీంనగర్లో నిర్వహించిన అర్హత పరీక్ష కు 226 మంది విద్యార్థిని , విద్యార్థులు హాజర య్యారు. ముఖ్యంగా అర్హత పరీక్ష లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుందని , ఎంపికైన వారు ఏ కోర్సు చేసిన, జీవితంలో వారికి నచ్చిన ఏ వృత్తిలోనైనా స్థిరపడే వరకు సంస్థ ద్వారా ఆర్థిక సహాయం చేస్తుందని సంక్షేమ ట్రస్ట్ చారిటబుల్ ట్రస్ట్ బాధ్యులు ఈ సందర్భంగా తెలియజేశారు.

## అల్ఫోర్స్‌లో కృత్రిమ మేధస్సు పై అవగాహన

### అల్ఫోర్స్ విద్య సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి




**కరీంనగర్, జూన్ 8(నినాదం న్యూస్):** నేటి విద్యా విధానంలో కృత్రిమ మేధస్సుకు ప్రత్యేకమైన స్థానం ఉన్నదని ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృత్రిమ మేధస్సు పట్ల విస్తృతమైన అవగాహన కలిగి ఉండాలని విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. సీబీఎస్ఇ నిపుణులైన బి.రవి కిరణ్, చారు దింగ్ర కలిసి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో నిర్వహించిన తరగతి గదిలో కృత్రిమ మేధస్సు వాడకంపై అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని వేడుకగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృత్రిమ మేధస్సు పట్ల విస్తృతమైన అవగాహన కలిగి ఉండాలని వాటిలోని విషయాలను సమగ్రంగా విశ్లేషించినట్లయితే నేటి పోటీ ప్రపంచంలో అత్యుత్తమ స్థానంలో ఉండడమే కాకుండా పై చేయి సాధించిన వారవుతారని అభిప్రాయపడ్డారు. అగ్ర దేశాలైన స్వీడన్, స్విజర్లాండ్, అమెరికా, బ్రిటన్ లో కృతిమ మేధస్సు పట్ల విశ్లేషణ జరుగుతున్నదని దానిని వాడడం జరుగుతుందని చెప్పారు. అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో కృతిమ మేధస్సు అమలుపరచడం పట్ల ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని సమాజంలో వెలువడుతున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులకు నాణ్యతమైన విద్యను అందించడం జరుగుతుందని చెప్పారు. అవగాహన సదస్సులో భాగంగా ఉపాధ్యాయులు ప్రదర్శించినటువంటి పలు చిత్రమాలికలు ఆకర్షణీయంగా నిలిచాయి పలువురు ఉపాధ్యాయులు మరి ఆలోచనల ద్వారా సభికులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## స్పాట్ ఎడ్యుకేషన్ ఫెయిర్‌ను ప్రారంభించినఎమ్మెల్సీ ప్రసన్న హరిక్రిష్ణ



**కరీంనగర్, జూన్ 8(నినాదం న్యూస్):** తెలంగాణ విద్యా సమితి , టెక్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలో అస్త్ర కన్వెన్షన్ సెంటర్, పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు నిర్వహించిన స్పాట్ ఎడ్యుకేషన్ ఫెయిర్ ను కాంటెస్టెడ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ డాక్టర్ ప్రసన్న హరిక్రిష్ణ ముఖ్య అతిథిగా హాజరై ఎడ్యుకేషన్ ఫెయిర్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. అనంతరం వివిధ రాష్ట్రాలు, మన రాష్ట్రం నుంచి విచ్చేసిన యూనివర్సిటీ, కాలేజీలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించి వివిధ కోర్సులలో అడ్మిషన్ తీసుకుంటున్న విద్యార్థులకు , తల్లిదండ్రులకు అమూల్యమైన సలహాలు, సూచనలు చెప్పటం జరిగింది,ఈ సందర్భంగా మాట్లాడుతూ, కరీంనగర్లో మొదటిసారి స్పాట్ అడ్మిషన్ ఫెయిర్ నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. తెలంగాణ విద్యా సమితి నిర్వాహకులను అభినందించడం జరిగింది, ఈ అవకాశాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం తెలంగాణ విద్యా సమితి ఆధ్వర్యంలో వారిని ఘనంగా సత్కరించారు. స్పాట్ అడ్మిషన్ ఫెయిర్ 2025-26 లో 30 పైగా స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే దేశంలోని ప్రముఖ కాలేజీలు, యూనివర్సి టీలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలోతెలంగాణా విద్యా సమితి రాష్ట్ర అధ్యక్షుడు పెండెం తారక్ గౌడ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ ఆరెల్లి, వారి టీం సభ్యులు పాల్గొనడం జరిగింది.

## పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం



**జమ్మికుంట, జూన్ 8 (నినాదం న్యూస్) :** దశాబ్ద కాలంగా రాష్ట్రంలోని అర్హులైన ఎంతోమంది నిరుపేదలు సొంత గూటి కోసం ఎదురుచూస్తూ ఉన్నారని వారి కష్టాలను గమనించిన కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి మొదటి విడతలు కొంతమందికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి వారి కలను నిజం చేసిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య అన్నారు. ఆదివారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి తో కలిసి ఇందిరమ్మ ఇండ్లు పొందిన లబ్ధిదారుల నిర్మాణ కార్యక్రమానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో దరఖాస్తులు తీసుకొని ఒక్క నిరుపేదలకు కూడా ఇంటిని మంజూరు చేయలేదని సొంతింటిపై ఆశలు వదులుకున్న లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు సహకారంతో అర్హులైన వారికి ఇండ్లను మంజూరు చేసి వారి కళ్ళల్లో ఆనందం చూశారని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీలతోపాటు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని రాజకీయాలకు అతీతంగా పార్టీలకు సంబంధం లేకుండా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజలు మెచ్చే విధంగా ప్రజాపాలన కొనసాగిస్తున్నారని వారు అన్నారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను తీసుకుంటున్న ప్రజలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని అప్పుడే మరింత అభివృద్ధి చెందుతుందని వారు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని పేదల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలను తీసుకు వస్తున్నారని అన్నారు. లబ్ధిదారుల ఎంపిక విషయంలో ప్రణవ్ బాబు పారదర్శకంగా నిర్ణయాలు తీసుకుంటున్నాడని చివరికి అన్యాయం జరగకుండా అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే సంక్షేమ పథకాలు అందిస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ నాయకులు గుల్లి ప్రతాప్ పాతకాల ప్రవీణ్ చిలువేరు రాజమౌళి మొలుగూరి రమేష్ ఇలవేన అనిల్ తంగేళ్ల సందీప్ ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

**మా కలలు సకారం చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు..**


ఆదివారం మున్సిపల్ పరిధిలోని 22వ వార్డులో ఇందిరమ్మ ఇంటి పట్టాను పొందిన ఇదునూరి రమా రాజు దంపతులు మాట్లాడుతూ దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్న మా సొంత ఇంటి కలను నెరవేరుస్తున్న ప్రభుత్వానికి నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా ప్రభుత్వంలో మైనారిటీలకు ప్రాధాన్యత లేదా



**కరీంనగర్, జూన్ 8(నినాదం న్యూస్):** ఆదివారం రోజున ప్రకటించిన క్యాబినెట్లో ముగ్గురు మంత్రులకు అవకాశం కల్పించిన రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు కానీ ముస్లిం మైనారిటీలకు క్యాబినెట్ల అవకాశం ఎందుకు కల్పిస్తలేరు.. అని ఒక ముస్లిం మైనారిటీ కార్యకర్తగా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా చాలా బాధగా కలిగిస్తుందని మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్ అన్నారు. ఒక ప్రకటన లో మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ప్రజలు ఓటు వేసి ప్రభుత్వ ఏర్పాటు కావడానికి మైనార్టీల పాత్ర ఉంది, మైనార్టీలు ఎంత కృషి చేశారు కాని ముస్లిం మైనార్టీలను కాంగ్రెస్ పార్టీలో చిన్నచూపు చూస్తున్నారని అబ్దుల్ రెహమాన్ చెప్పడం జరిగింది. ఎందుకంటే ఎమ్మెల్సీ పదవి ఇచ్చి సియాసత్ పేపర్ చీఫ్ ఆమీర్ అలీ ఖాన్ ను మంత్రి పదవి ఇస్తే చాలా బాగుంటుందని చెప్పడం జరిగింది కనీసం కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇద్దరు మైనార్టీలను క్యాబినెట్ల అవకాశం కల్పించాలని ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ప్రియతమ నాయకురాలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కరీంనగర్ ముస్లిం మైనార్టీ పక్షాన అలాగే కాంగ్రెస్ పార్టీ లో మైనార్టీ కార్యకర్తగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తగా మిమ్మల్ని విజ్ఞప్తి చేస్తున్నా త్వరలోనే ఒక ఇద్దరు మైనారిటీలను క్యాబినెట్లో అవకాశం కల్పించాలని కరీంనగర్ ప్రజల పక్షాన కాంగ్రెస్ మైనార్టీల పక్షాన విజ్ఞప్తి చేశారు.

## అడ్లూరిని వరించిన మంత్రి పదవి



**వెల్గటూర్,జూన్08(నినాదం న్యూస్):** ధర్మపురి ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు రాష్ట్ర నూతన మంత్రి వర్గంలో చోటు దక్కింది. 2023 ఎన్నికల్లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పై భారీ మెజారిటీతో గెలిచి ప్రభుత్వ విప్ గా సేవలందిస్తున్న అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు తాజాగా మంత్రి పదవి దక్కింది. అడ్లూరికి మంత్రి పదవి దక్కడంతో ధర్మపురి నియోజక వర్గ వ్యాప్తంగా అభి మానులు, కార్యకర్తల్లో సంబరాలు నెలకొన్నాయి. గత పదేళ్లుగా కాంగ్రెస్ అధికారంలో లేకున్నా పార్టీ విధేయుడుగా పనిచేస్తూ.. ప్రజా సమస్యల పై అలు పెరుగని ఉద్యమాలు చేసిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు కాంగ్రెస్ అధిష్ఠానం మంత్రి వర్గంలో చోటు కల్పిస్తూ.. సుముచిత స్థానం కల్పించింది. ఆదివారం మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడంతో నియోజక వర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలియజేయడానికి హైదరాబాద్ కు పయనమయ్యారు. అడ్లూరి కి మంత్రి పదవి దక్కడంతో మండల వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.

## రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక




**కరీంనగర్, జూన్ 8(నినాదం న్యూస్):** ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాక్సింగ్ జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్ సెలక్షన్స్ ను ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూన్ 8 ఆదివారం రోజున డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్టేడియం లో ఎంపిక చేసినారు. ఇందులో ప్రతిభ చూపిన క్రీడాకారు లు జి హరి హర ,కే నరేష్ సైనిక్ స్కూల్ కరీంనగర్, పి సుకుమార్ కరీంనగర్, జి సాకేత్ కరీంనగర్ ,సిమ్రిత రెడ్డి కరీంనగర్ ఎస్ శ్రీకర్ జగిత్యాల్, పి సాకేత్ జగిత్యాల్, సిహెచ్ వరుణ్ జగిత్యాల్, వి హేమ హాసిని జగిత్యాల్ ,కే పవిత్ర జగిత్యాల్ , సిహెచ్ వరుణ్ జగిత్యాల్ బాక్సర్లు ఎన్నికైనారు. వీరు జూన్ 10, 11 తేదీల్లో నిజామాబాద్ లో రాష్ట్రస్థాయి బాక్సింగ్ జూనియర్ ఛాంపియన్షిప్ కు ఎంపిక అయినారు. వీరిని కరీంనగర్ డివైస్ ఓ శ్రీనివాస్ గౌడ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి సత్యనా రాయణ, కొత్తకొండ సంపత్ కుమార్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ తాసిల్దారు మడిపల్లి కాలి చరణ్ ,సీనియర్ బాక్సింగ్ క్రీడాకారులు ఎంపీఓ ఎం ప్రవీణ్ ,జగిత్యాల్ బాక్సింగ్ అసోసియేషన్ సెక్రెటరీ జి శ్రీనివాస్, కోచ్ రామకృష్ణ అభినందించడం జరిగింది. బాక్సింగ్ క్రీడాకారులు, పేరెంట్స్ పాల్గొన్నారు.

# సపోటా ఇలా తింటే నమ్మలేని ఆరోగ్య ప్రయోజనాలు..



సపోటా ఇమ్యూనిటీ వ్యవస్థను బలపరు స్తుంది. కంటి ఆరోగ్యానికి కూడా తోడ్పడుతుంది. సపోటా పండ్లలోని విటమిన్ ఎ,సి కంటికి మేలు చేస్తాయి. మంచి దృష్టిని రక్షిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీరంలోని విషవ్యర్థా లను తొలగించి గుండెను రక్షించడంలో ఇది మేలు చేస్తుంది. శక్తిని ఇస్తుంది. రక్తపోటును కూడా అదుపులో ఉంచుతుంది. జీర్ణ ఆరోగ్యానికి కూడా తోడ్పడుతుంది. ఇది కడుపు సంబంధిత సమస్యలకు తక్షణ ఉపశమనం కలిగిస్తుంది. సపోటాలో ఫైబర్, విటమిన్ బితోపాటు యాంటీ ఆక్సిడెంట్లు అధి కంగా ఉంటాయి. ఇవి క్యాన్సర్ వంటి వ్యాధులను నివారిస్తాయి.

సపోటాలలో సుక్రోజ్ ఎక్కువగా ఉంటుంది. ఇది తక్షణ శక్తిని ఇస్తుంది. పని చేసి అలసి పోయిన వారు ఈ పండ్లను తింటే ఫుల్ ఎనర్జీ వస్తుంది. సపోటా రెగ్యు లర్‌గా తినడం వల్ల చర్మం కూడా ఆరో గ్యంగా ఉంటుంది. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. సపోటా స్ట్రెస్‌ను కూడా సమర్థ వం తంగా పనిచేస్తుంది. పోటాలో వుండే యాంటీఆక్సిడెంట్లు, టానిన్లు వాపు-నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి. సపోటాలో ఉండే విటమిన్ ఎ,బి,ఇ చర్మ ఛాయను మెరుగుపరుస్తాయి. సపోటా నేరుగా తినవచ్చు లేదా జ్యూస్ కూడా తీసుకోవచ్చు.



ఎముకలకు మేలు చేసే కాల్షియం, ఫాస్పరస్, ఐరన్ వంటి పోషకాలు సపోటాలో ఉన్నాయి. ఇవి ఎముకలను బలోపేతం చేస్తాయి. రోజూ సపోటా తింటే వృద్ధాప్యంలో ఎక్కువ మందులు వాడాల్సిన అవసరం ఉండదని నిపుణులు చెబుతున్నారు.. సపోటాలలోని ఫోలేట్, క్యాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, జింక్, కాపర్, ఫాస్పరస్, సెలీనియం ఎముక లను దృఢపరుస్తుంది. గర్భిణీ స్త్రీలు ఉదయాన్నే సపోటా తింటే చాలా మంచి దని నిపుణులు చెబుతున్నారు.

# లీచి పండు తినవచ్చా..?



లిచీ పండు ఒక పోషకమైన పండు, పోషకాలు లభిస్తాయి. ఇందులో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు, పొటాషియం, ఫైబర్ ఉంటాయి. ఎర్రని తొక్కతో లోపల తెల్లని జెల్లీ లాంటి గుజ్జుతో కనిపించే ఈ లిచీ పండు కేవలం వేసవిలోనే దొరుకుతుంది. వీటిని చూడగానే నోరూరుతుంది. అందుకే ఎక్కువమంది వీటిని తినడానికి ఇష్టపడతారు. అయితే, లిచీ కేవలం రుచిలోనే మాత్రమే కాదు..ఈ పండ్లలో పోషకాలు కూడా ఎక్కువే అంటున్నారు ఆరోగ్యనిపుణులు. లిచీ తినడం వల్ల శరీరానికి అధిక లాభాలు ఉన్నాయి. అయితే, డయాబెటీస్ ఉన్నవారు లిచీ పండ్లు తింటే ఏమౌతుందో తెలుసా..? నిపుణులు ఏం చెబుతున్నారంటే..

ఆరోగ్య ప్రయోజనాలు పుష్కలంగా ఉన్న లిచీ పండ్లు సహజంగానే తీపి చక్కెరను కలిగి ఉంటాయి. వీటిని అధికంగా తినడం వల్ల త్వంగా ఊబకాయం బారిన పడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అలాగే దంత క్షయం ఏర్పడే అవకాశం కూడా ఉందంటున్నారు. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు ఈ పండ్లకు దూరంగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు.

ఖాళీ కడుపుతో లేదా రాత్రి పడుకునే ముందు లిచీ తినవద్దు. లిచీ పండులో 15 గ్రా. సహజ చక్కెర ఇందులో ఉంటుంది. అంతేకాదు లిచీ పండులో గ్లైసెమిక్ సూచీ కూడా 50 కంటే ఎక్కువగా ఉంది. అయితే, ఎక్కువ మొత్తం తినడం వల్ల రక్తంలో చక్కెర వేగంగా పెరుగు తుంది. ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలతో లిచీని తీసుకోండి. టెట్రాప్యాక్‌ల్లో అమ్మేటువంటి లిచీ లేదా లిచీ జ్యూస్ తాగడం మానుకోండి.

అంతేకాదు.. అధిక రక్తపోటు ఉన్నవారు రోజుకు రెండు మూడు లిచీ పండ్లను తినడం వల్ల ఉపయోగం ఉంటుంది. కానీ, అధికంగా తింటే మాత్రం బీపీ లెవల్స్ బాగా తగ్గిపోయే



ప్రమాదం ఉంటుందని చెబుతున్నారు. దీంతో నీరసం, మూర్ఛ, అలసట వంటివి వస్తాయి. సాధారణం గానే లిచీ పండ్లను ఎక్కువగా తినడం వల్ల అనేక అలర్జీలు కలిగే అవకాశం కూడా ఉందని నిపుణులు చెబుతున్నారు. దురద, వాపు, ఎరు పుగా మారడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పడాల్సి వస్తుందని చెబుతున్నారు.

# ఇది పండు కాదు.. పోషకాలకు పవర్ హౌస్..!

## రోజూ గుప్పెడు తింటే వారంలో మ్యాజిక్ చూస్తారు..



బ్లూబెర్రీస్ రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయ పడతాయి. దీంతో గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి. కడుపు చుట్టూ ఉన్న కొవ్వును, బెల్లీ ఫ్యాట్ కరిగించడానికి చక్కటి ఔషధంగా బ్లూబెర్రీస్ దోహదం చేస్తాయి. బ్లూబెర్రీస్ మూత్ర విసర్జనలో సమస్యలను తగ్గిస్తాయి. మూత్రపిండాల నుంచి విషాన్ని బయటకు పంపేందుకు దోహదం చేస్తుంది.

డయాబెటీస్‌తో బాధపడుతున్నవారు బ్లూబెర్రీస్ హ్యాపీగా తినొచ్చు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఇది వారిలో ఇన్సూలిన్ నిరోధకతను మెరుగు చేస్తుంది. బ్లూబెర్రీస్‌లో ఉండే అధిక ఆల్కలాయిడ్ కంటెంట్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది టైప్ 2 దయాబెటీస్‌తో బాధపడేవారు తప్పక తీసుకోవాలని అంటున్నారు.

ఈ పండ్లలో సమృద్ధిగా లభించే ఫైబర్ జీర్ణక్రియను సులభతరం చేస్తుంది. జీర్ణ సమస్యలను నయం చేస్తుంది. కీళ్లనొప్పులు, ఆస్తమా, కడుపునొప్పి, వాంతులు వంటి సమస్యలకు కూడా బ్లూబెర్రీ చక్కటి ఔషధంగా ఉపయోగపడుతుంది. బ్లూబెర్రీస్ కండరాలను బలోపేతం చేయడానికి.. మెదడు కార్యకలాపాలను ప్రేరేపిస్తాయి. మెదడు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అంతేకాదు.. వెయిట్ లాస్ జర్నీలో ఉన్నవారు బ్లూబెర్రీస్ తినటంవల్ల మంచి ఫలితం ఉంటుంది. పైగా, ఇది శరీరానికి మంచి హైడ్రేషన్ అందిస్తుంది. బ్లూబెర్రీస్‌లోని విటమిన్ సీ, ఈ కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయపడతాయి. ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి మెరిసే.. ఆరోగ్యకరమైన చర్మాన్ని అందిస్తాయి.

బ్లూ బెర్రీస్ మధుమేహాన్ని నివారించడమే కాకుండా చర్మాన్ని అందంగా ఉంచుతుంది. ఇందులో ఆంథోనిసైనిన్స్ అనే పవర్‌ఫుల్ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది ఫ్రీ ర్యాడికల్ డ్యామేజ్ కాకుండా కాపాడతాయి. అలాగే, కంటి చూపును కూడా మెరుగు చేస్తాయి.

# షుగర్ సమస్యతో బాధపడుతున్నారా?..

## ఇన్సులిన్ న్యాచురల్‌గా లభించే 11 మార్గాలివి..

దీనికి గుడుచి అని కూడా పేరు. ఇది చేదు రుచి కలిగి ఉంటుంది. తిప్పతీగ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఆస్తమా, జలుబు, రక్తహీనత, కామెర్లు వంటి అనేక వ్యాధులకు అమృతంలా పని చేస్తుంది. దీనిలో ఉండే హైపర్ గ్లైసెమిక్ వ్యతిరేక లక్షణాలు రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. అందువల్ల, ఇది చక్కెర జబ్బు ఉన్నవారికి ప్రయోజనకరం.

**ఉసిరికాయ:**



ఆరోగ్యానికి చాలా మంచిది. చక్కెర జబ్బును నియంత్రించడంలో ఉసిరి సహాయ పడుతుంది. ఉసిరిలో క్రోమియం అనే ఖనిజం ఉంటుంది. ఇది కార్బోహైడ్రేట్ల జీర్ణక్రియకు సహాయపడటమే కాకుండా, శరీరాన్ని ఇన్సు లిన్‌కు మరింత సున్నితంగా మారుస్తుంది. చక్కర స్థాయిలను సహజంగా నియంత్రించడానికి సురక్షితమైన మార్గం.

**పసుపు:**



చక్కెర జబ్బును నియంత్రించడంలో పసుపు సహాయపడు తుంది. పసుపులో కర్కుమిన్ అనే పదార్థం ఉంటుంది. ఇది గ్లైసీమియాను తగ్గిస్తుంది. ఇందుకోసం, చక్కెర జబ్బు ఉన్నవారు ప్రతిరోజూ ఉదయం అల్పాహారంతో పాటు పసుపు పాలు తాగాలి.

**మునగ ఆకులు :**



మునగ ఆకులలో క్వెర్సెటిన్ అనే యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది రక్త చక్కెరను తగ్గించడంలో సహాయపడు తుంది. మునగ ఆకులలో ఉండే క్లోరోజెనిక్ ఆమ్లం శరీరం చక్కెరను మెరుగ్గా ప్రాసెస్ చేయడంలో సహాయపడటమే కాకుండా, ఇన్సులిన్‌ను ప్రభావితం చేస్తుంది.

**త్రికటు:**

ఇది మిరియాలు, పిప్పళ్ళు, పొడి అల్లం అనే మూడు మూలికలను సమాన నిష్పత్తిలో కలిపి తయారు చేస్తారు. ఈ మసాలా దినుసులలో చక్కెర జబ్బు వ్యతిరేక లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి జీవక్రియను కూడా మెరుగుపరుస్తాయి. త్రికటు చూర్ణం చక్కెర జబ్బుకు, ముఖ్యంగా టైప్ 2 జబ్బుకు ప్రయోజనకరం. త్రికటును గోరువెచ్చని నీటిలో కలిపి తాగడం వల్ల కడుపు ఆరోగ్యం బాగుంటుంది. రక్త చక్కెర నియంత్రణలో ఉంటుంది. మంచి ప్రయోజనాల కోసం, త్రికటును గోరువెచ్చని నీటిలో కలిపి రోజుకు రెండు సార్లు ఉదయం ఖాళీ కడుపుతో, రాత్రి పడుకునే ముందు తాగాలి.

**వేప:**



వేప ఒక ఔషధ వృక్షం. పాము విషం, చక్కెర జబ్బు నివారణతో సహా అనేక వ్యాధులలో దీని ఔషధ గుణాలు ప్రయోజనకరం. వేపలో రక్త చక్కెరను నియంత్రించడంలో సహాయపడే యాంటీ-హైపర్ గ్లైసెమిక్ లక్షణాలు ఉన్నాయి.

**మణిష్ఠ:**

ఇది మణిత్ అనే మొక్క వేరు. ఇది వైరస్ వ్యతిరేక, క్యాన్సర్ వ్యతిరేక, వాపు వ్యతిరేక లక్షణాలను కలిగి ఉంది. మణిష్ఠను తీసుకోవడం వల్ల గుండె జబ్బులు, చక్కెర జబ్బు, బరువు తగ్గడం, క్యాన్సర్ వంటివి నయం కావడానికి



సహాయపడు తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, మణిష్ఠలో చక్కెర జబ్బు వ్యతిరేక లక్షణాలు ఉన్నాయి. ఇవి రక్త చక్కెరను తగ్గించడంలో ప్రభావవంతంగా ఉంటాయి. దీనితో పాటు, మణిష్ఠ ట్రైగ్లిజరైడ్, సీరం కొలెస్ట్రాల్‌ను కూడా నియంత్రి స్తుంది. ఇది చక్కెర జబ్బును తగ్గించడంలో సహాయపడుతుంది.

**బెల్ పత్రి (మారేడు):**



మారేడు ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ సి, రిబోఫ్లేవిన్, కాల్షియం, పొటాషి యం, ఫైబర్, విటమిన్ బి1, బి6, బి12 వంటి ముఖ్యమైన పదార్థాలు ఉన్నాయి. ఇవి అనేక రకాల వ్యాధులకు అద్భుత ఔషధం. ఇది తగినంత ఇన్సులిన్ ఉత్పత్తి చేయడానికి సహాయపడుతుంది. దీనివల్ల రక్త చక్కెరను నియంత్రిస్తుంది.

**అశ్వగంధ:**



అశ్వగంధ చక్కెర జబ్బు ఉన్నవారికి ఇన్సులిన్ ఉత్పత్తిని, ఇన్సులిన్ సున్నితత్వాన్ని ప్రభావితం చేయడం ద్వారా సహాయపడుతుంది. అశ్వగంధ రసం రక్త ప్రవాహంలో ఇన్సు లిన్ స్రావాన్ని ప్రేరేపించడమే కాకుండా, చక్కెర స్థాయిలను కూడా తగ్గిస్తుంది. ఇది టైప్ 2 చక్కెర జబ్బు ఉన్నవారికి చాలా ప్రయోజనకరం.

**త్రిఫల:**



త్రిఫల అనేది మూడు పండ్లు లేదా మూలికలను సమాన నిష్పత్తిలో కలిపి తయారు చేసేది. ఇది ఉసిరి, బహేడ, హరాత్ కలయిక. బరువు తగ్గడం నుండి చక్కెర జబ్బు వరకు అనేక వ్యాధులకు ఇది సహాయకారి. త్రిఫల, మణిష్ఠ, గోక్షుర కాలేయం, మూత్రపిండాలకు అద్భుతమైన డిటాక్సిఫైయింగ్ మూలికలు.

**దాల్చినచెక్క:**



దాల్చినచెక్క ఇన్సులిన్ సున్నితత్వాన్ని పెంచడం ద్వారా రక్త చక్కెరను తగ్గించడంలో, కణాలలోకి గ్లూకోజ్‌ను తరలించడంలో ఇన్సులిన్‌ను మరింత సమర్థవంతంగా చేయడంలో ఇది సహాయపడుతుంది.

# అదానీ వార్షిక వేతనం రూ.10.41 కోట్లు..

## సొంత ఎగ్జిక్యూటివ్‌ల కంటే తక్కువ!

నినాదం మార్కెట్



దేశంలోని అత్యంత సంపన్నుల్లో రెండో స్థానంలో ఉన్న అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.10.41 కోట్ల వేతనం అందుకున్నారు. అయితే, దేశంలోని తోటి పారిశ్రామికవేత్తలు, తన గ్రూప్ కంపెనీల్లో పని చేస్తున్న కొంత మంది ఎగ్జిక్యూటివ్‌ల కంటే తక్కువ కావడం గమనార్హం. ఓడరేవులు, ఇంధన రంగాల్లో విస్తరించిన తొమ్మిది లిస్టెడ్ కంపెనీల్లో కేవలం రెండింటి నుంచి మాత్రమే ఆయన వేతనం తీసుకున్నారు. 2023-24లో రూ.9.26 కోట్లుగా ఉన్న ఈ మొత్తం 2024-25లో 12 శాతం పెరిగింది.

గ్రూప్‌లో ప్రధాన సంస్థ అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ (AEL) నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.2.26 కోట్లు అందుకున్నారు. ఇతర అలవెన్సులు, ప్రయోజనాల రూపంలో మరో రూ.28 లక్షలు ఆయనకు లభించాయి. దీంతో ఆయన మొత్తం రూ.2.54 కోట్లు తీసుకున్నాయి. ఇది అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో తీసుకున్న రూ.2.46 కోట్ల కంటే కొంచెం ఎక్కువ. మరో కంపెనీ అదానీ పోర్ట్స్ అండ్ స్పెషనల్ ఎకనమిక్ జోన్ (APSEZ) నుంచి రూ.1.8 కోట్ల వేతనం, రూ.6.07 కోట్ల కమిషన్ (లాభాల్లో వాటా) తో కలిపి రూ.7.87 కోట్లు అందుకున్నారు. అంతకు ముందు ఏడాది ఈ మొత్తం రూ.6.8 కోట్లుగా ఉంది.

**గూగుల్ నెక్స్ట్ సీఈఓ ఎవరు.. సుందర్ పిచాయ్ సమాధానమిదే!**

దేశంలోనే అత్యంత సంపన్నుడైన ముకేశ్ అంబానీ (Mukesh Ambani) వార్షిక వేతనం రూ.15కోట్లుగా ఉండేది. అయితే, కొవిడ్ తర్వాత ఆయన వేతనాన్ని తీసుకోవడం లేదు. ఇక భారతీ ఎంటర్‌ప్రైజెస్ అధినేత సునీత్ మిత్తల్ (2023-24లో రూ.32.27 కోట్లు), రాజీవ్ బజాజ్ (రూ.53.75 కోట్లు), పవన్ ముంజాల్ (రూ.109 కోట్లు), ఎల్‌అండ్‌టీ ఛైర్మన్ ఎస్.ఎన్. సుబ్రమణ్యం (76.25 కోట్లు), ఇన్ఫోసిస్ సీఈవో సలీల్ పరేఖ్ (రూ.80.62కోట్లు) వేతనాలు అదానీ కంటే అధికంగా ఉన్నాయి.

అదానీ గ్రూప్‌లోని కొందరు ఎగ్జిక్యూటివ్‌ల జీతాలు కూడా గౌతమ్ కంటే ఎక్కువ. ఏఈఎల్ సీఈఓ వినయ్ ప్రకాశ్ రూ.69.34 కోట్లు, అదానీ గ్రీన్ ఎనర్జీ సీఈఓ వినీత్ ఎస్.జైన్ రూ.11.23 కోట్లు అందుకున్నారు. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్ ఇండెక్స్ ప్రకారం.. అదానీ సంపద విలువ 82.5 బిలియన్ డాలర్లు. హిండెన్‌బర్గ్ నివేదిక వల్ల ఆయన ఆస్తుల విలువ సుమారు 150 బిలియన్ డాలర్ల మేరకు తగ్గింది. అయినప్పటికీ గతేడాదిలో రెండు సార్లు ఆసియా అత్యంత ధనవంతుడిగా నిలిచారు. ఇక.. ప్రపంచంలోని సంపన్నుల జాబితాలో ముకేశ్ అంబానీ 104 బిలియన్ డాలర్ల సంపదతో 17వ స్థానంలో, అదానీ 20వ స్థానంలో ఉన్నారు.

# లలితా జువెలరీ రూ.1700 కోట్ల ఐపీఓ!



**హైదరాబాద్:** ఆభరణాల విక్రయ సంస్థ లలితా జువెలరీ మార్ట్ త్వరలో తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)కు రాబోతోంది. ఈ ఇష్యూ ద్వారా దాదాపు రూ.1700 కోట్లు సమీకరించాల ను కుంటున్న సంస్థ, ఇందుకు అనుమతి కోరుతూ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ప్రాథమిక పత్రాలు దాఖలు చేసింది. దీని ప్రకారం ఈ సంస్థ కొత్తగా రూ.1200 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లు జారీ చేస్తుంది. ఇదే కాకుండా ఓఎఫ్ఎస్ (ఆఫర్ ఫర్ సేల్) కింద సంస్థ ప్రమోటర్ అయిన కిరణ్ కుమార్ జైన్ రూ.500 కోట్ల విలువైన తన షేర్లు విక్రయించనున్నారు.

**56 విక్రయశాలలు:**

లలితా జువెలరీ చెన్నై కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తోంది. ఈ సంస్థకు దక్షిణాది రాష్ట్రాల్లోని వివిధ నగరాల్లో 56 రిటెయిల్ స్టోర్లు ఉన్నాయి. 2022- 24 మధ్య ఈ సంస్థ ఆదాయాల్లో ఏటా 43.62% వృద్ధి నమోదైంది. సంస్థకు కొంత రుణ భారం కూడా ఉంది.


ఇష్యూ ద్వారా సమీకరించే నిధులను కొత్తగా 12 స్టోర్లు ఏర్పాటు చేయడానికి, ఇతర కార్పొరేట్ అవసరాలకు కేటాయిస్తారు. ఇష్యూ తర్వాత ఈక్విటీ షేర్లను ఎన్ఎస్ఈ, బీఎస్ఈల్లో నమోదు చేస్తారు. ఆనంద్ రాఠీ అడ్వైజర్స్, ఈక్విరస్ కేపిటల్ ఈ ఐపీఓకు లీడ్ మేనేజర్లుగా, ఎంయూఎఫ్‌జీ ఇన్‌టైమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రిజిస్ట్రార్‌గా వ్యవహరిస్తాయి.

**ఇప్పటికీ ఈ సంస్థలన్నీ:**

ఇప్పటికే మన స్టాక్ మార్కెట్లో నమోదైన ఆభరణ వర్తక సంస్థల్లో టైటన్ ఇండియా, కళ్యాణ్ జువెలర్స్, పీసీ జువెలర్స్, పీఎన్ గాడ్గిల్ జువెలర్స్, తంగమయిల్, టీబీజడ్

# రుణాలపై వడ్డీ రేట్లను సవరించిన వివిధ బ్యాంకులు

గతవారం భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) కీలక రెపో రేటును 50 బేసిస్ పాయింట్లు తగ్గించిన సంగతి తెలిసిందే. దీనికి అనుగుణంగా పలు బ్యాంకు వడ్డీ రేట్లను సవరించడం ప్రారంభిం చాయి. తాజాగా పంజాబ్ నేషనల్ బ్యాంక్(పీఎన్‌బీ), బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూకో బ్యాంకులు ఆర్‌బీఐ ప్రకటన ఆధారంగా రుణాలపై వడ్డీని తగ్గించాయి. పంజాబ్ నేషనల్ బ్యాంక్ తన రెపో-లింక్డ్ లెండింగ్ రేటు(ఆర్‌ఎల్‌ఎల్‌ఆర్)ను 8.85 శాతం నుంచి 8.35 శాతానికి తగ్గించింది. అయితే, బ్యాంక్ తన బేస్ రేటు మరియు మార్జినల్ కాస్ట్ ఆఫ్ లెండింగ్ రేటు (ఎంసీఎల్ ఆర్)ను మార్చ లేదు. బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా ఇదే ధోరణిని అనుసరించింది. దాని రెపో-ఆధారిత లెండింగ్ రేటును 8.85 శాతం నుండి 8.35 శాతానికి తగ్గించింది. యూకో బ్యాంక్ అన్ని కాలపరిమితులపై దాని ఎంసీఎల్ ఆర్‌ను 10 బేసిస్ పాయింట్లు తగ్గించింది. సవరించిన వడ్డీ రేట్లు జూన్ 10 నుంచి అమలులోకి వస్తాయని




బ్యాంకు తెలిపింది. కస్టమర్లు తీసుకున్న గృహ, వాహన, వ్యక్తిగత రుణాలపై ప్రభావం చూపే ఏడాది కాలవ్యవధి కలిగిన ఎంసీఎల్ఆర్‌పై యూకో బ్యాంకు వడ్డీని 8.8 శాతం నుంచి 9 శాతానికి తగ్గించింది.

## డిజిటల్ మోసాల కట్టడికి 40 బ్యాంకులు, ఆర్‌బీఐ, ఎన్‌పీసీఐకి ఎయిర్‌టెల్ లేఖ

డిజిటల్ మోసాలను అరికట్టేందుకు, సంయుక్తంగా పోరాడేందుకు కలిసి పని చేయాలని కోరుతూ ప్రైవేట్ టెలికాం దిగ్గజం భారతీ ఎయిర్‌టెల్ కీలక ముందడుగు వేసింది. దీనికోసం ఎయిర్‌టెల్ 40కి పైగా బ్యాంకులతో పాటు ఆర్‌బీఐ, ఎన్‌పీసీఐలకు లేఖ రాసింది. అందరూ కలిసి మోసపూరిత ఆన్‌లైన్ మోసాలకు సంబంధించిన సమాచారాన్ని పంచుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకుందామని సూచించింది. హానికరమైన, మోసపూరిత సైట్‌లను ముందుగానే గుర్తించి నియంత్రించేందుకు, డిజిటల్ మోసాలను ఎదుర్కొనేందుకు మల్టీ-లేయర్ డిఫెన్సివ్ సిస్టమ్‌ను




నిర్మించేందుకు సహకారం కావాలని ఆర్‌బీఐ, ఎన్‌పీసీఐకి రాసిన లేఖలో ఎయిర్‌టెల్ కోరింది. అదేవిధంగా ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సహా ఇతర ప్రధాన బ్యాంకులకు కూడా ఇలాంటి ప్రతిపాదనలే పంపింది. ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లను కస్టమర్ల భద్రతకు జవాబుదారీగా ఉంచే ఫ్రేమ్‌వర్క్ నిర్మించాలనే ఆర్‌బీఐ ఆలోచనకు మద్దతిచ్చింది. డిజిటల్ మోసాల్లో వస్తున్న కొత్త విధానాలు, సురక్షితంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన పెంచేందుకు జాయింట్ పబ్లిక్ క్యాంపెయిన్ నిర్వహించాలని ప్రతిపాదించింది. దేశ డిజిటల్ చెల్లింపుల భద్రతను మరింత బలోపేతం చేయడానికి భాగస్వామ్యం అవసరమని ఎన్‌పీసీఐకి రాసిన ప్రత్యేక లేఖలో పేర్కొంది.

# మంత్రి సోదరుడి కనుసన్నల్లోనే అక్రమ దందాలు

- చెరువు మట్టి తవ్వకాల్లో మంథనికి కొత్త రుల్సా
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్




**మంథని జూన్ 8( నినాదం న్యూస్):** మంథని ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు సోదరుడి కనుసన్నల్లోనే అక్రమ దందాలు కొనసాగుతున్నాయని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. మంథనిలోని రాజగృహలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డబ్బు సంపాదనే లక్ష్యంగా మంత్రి సోదరుడు నియోజకవర్గంలో అక్రమ ఇసుక, మట్టి దందాలను ప్రొత్సహిస్తున్నారనీ అన్నారు.ఎన్నికల సమయంలో నోట్ల కట్టలతో వచ్చి ప్రజలను మభ్య పెట్టి ఓట్లు దండుకొని అధికారం చేజిక్కించుకోవడం అధికారంలోకి వచ్చిన ఇలా అక్రమ దందాలను ప్రొత్సహిస్తూ డబ్బు సంపాదనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారన్నారు. ఈ అక్రమ దందాలపై తాను ఆధారాలతో సహా ఎన్ని సార్లు రుజువు చేస్తున్నప్పటికీ ఎన్నికల సమయంలో నియోజకవర్గ ప్రజలు వాళ్లనే నమ్మడం నిజంగా బాధకరమన్నారు. మంథని ఎమ్మెల్యే, ఆయన సోదరుడి అన్యాయాలు, అక్రమాలను భయట పెడుతూ ప్రజల దృష్టికి తీసుకెళ్తామన్నారు. జిల్లా కేంద్రమైన పెద్దపల్లిలో మట్టి, ఇసుక తవ్వకాలను బంద్ చేస్తుంటే మంథనిలో మాత్రం కొత్త రూల్స్?? అమలు చేస్తున్నారన్నారన్నారు. మంథనిలోని రెడ్డి చెరువుల్లో 7 ఇటుక బట్టీల పేరిట మట్టి తీసేందుకు అనుమతులు తీసుకొని మంత్రి తన సామాజిక వర్గానికి చెందిన వారికి అప్పగించారని, చెరువులో 90 లారీల మట్టిని తీసేందుకు పర్మిషన్లు పొంది 11 రోజుల పాటు రాత్రి, పగలు అనే తేడా లేకుండా మట్టిని తరలించారని అన్నారు. 5303అనే ఒక్క నెంబర్‌పైన రెండు, మూడు ఇటుక బట్టీలకు మట్టి తీసుకెళ్తున్నట్లు ఆర్డర్ కాపీ ఇచ్చారని, ఈ ఆర్డర్‌పై ఎవరి సంతకం ఉండాలి అనేది కూడా క్లారిటీ లేదన్నారు. జిల్లా మొత్తం ఒక రూల్ అయితే మంథనిలో మాత్రం కొత్త రూల్స్?? అమలు చేస్తున్నారన్నారు. దీనిపై సైతం తాము న్యాయపరంగా పోరాటం చేసేందుకు సిద్ధమవుతున్నామన్నారు. గత ఏడాది కూడ బిట్టుపల్లి చెరువులో కూడ ఇదే విధంగా మట్టి తవ్వకాలు చేపడితే తమ నాయకులు వెళ్లి అధికారులకు సమాచారం ఇచ్చినా కూడా ఎవరు పట్టించుకోలేదన్నారు. మంథని నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు, పోలీసులు మంత్రి కనుసనల్లో పని చేస్తున్నారని విమర్శించారు. అక్రమ దందాలను ప్రొత్సహించడమే తండ్రి ఆశయాల కోసం పని చేసినట్లా అని ఆయన ప్రశ్నించారు. మంత్రి, ఆయన సోదరుడు చేస్తున్న ఆగడాలన్నింటిని ప్రజలు గమనిస్తున్నారని, వారికి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారన్నారు. మంథని నియోజకవర్గంలో కొనసాగుతున్న అక్రమ దందాలను అరికట్టడటంతో పాటు ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందేందుకు నిరంతరం పోరాటం చేస్తున్నామన్నారు.

## ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి



**సుల్తానాబాద్, జూన్ 08, (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండలం చిన్న కల్వల గ్రామంలో ఆదివారం పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలం దరు భక్తి భావంతో మహిళలు పోచమ్మ తల్లికి బోనం మెత్తుకొని బైండ్ల వారి విన్యాసాలు డప్పుచప్పులతో పురవీధుల్లో తిరుగుతూ పోచమ్మతావుకు చేరుకొని నైవేద్యం సమర్పించి,మొక్కులు చెల్లించుకున్నారు. పోచ మ్మ తల్లి దీవెనలతో గ్రామంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో,పాడి పంటలతో ఉండాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమం లో గౌడ సంఘం అధ్యక్షుడు గుర్రం సత్తయ్య గౌడ్, ఉపాధ్యక్షులు ఏరుకొండ మొగిలి గౌడ్, కార్యవర్గ సభ్యులు బండి అంజయ్య గౌడ్, ఏరుకొండ రాజా వీరు గౌడ్, గుర్రం శ్రీనివాస్ గౌడ్,పూదరి శ్రీనివాస్ గౌడ్, గుర్రం శ్రీనివాస్ గౌడ్, బండి ఎల్లయ్య గౌడ్, బొంగోని చంద్రయ్య గౌడ్, మాజీ సర్పంచ్ రమేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గుర్రం సంపత్ గౌడ్, నాయ కులు బండి శరువయ్య గౌడ్, గుర్రం శంకర్ గౌడ్, మామిడి లింగయ్య గౌడ్, ఏరుకొండ మొండయ్య గౌడ్,బండి మల్లికార్జున్ గౌడ్,ఏరుకొండ లింగయ్య గౌడ్, గుర్రం మొండయ్య గౌడ్, బొంగోని కిష్టయ్య గౌడ్, బొంగోని కుమార్ గౌడ్, ఏరుకొండ తిరుపతి గౌడ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బొల్లంపల్లి సంతోష్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**మంథని జూన్ 8( నినాదం న్యూస్):** మంథని అంబేద్కర్ చౌరస్తా లో పోలీస్ స్టేషన్ కు అతి సమీపంలో శనివారం రాత్రి యువకుడి పై గుర్తుతెలియని దుండగులు బీరు సీసాతో దాడి చేసి హత్యాయత్నం చేసిన ఘటన పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన బొల్లంపల్లి సంతోష్ మూత్ర విసర్జన చేస్తున్న సమయంలో వెనుకనుంచి ఒక కారు లో వచ్చిన గుర్తుతెలియని దుండగులు తలపై బీరు సీసాలతో దాడి చేశారు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మొదట మంథని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం అక్కడి నుంచి గోదావరిఖని హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంతోష్ ను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.

# సమ్మర్ ఉచిత కరాటే శిబిరం సక్సెస్

**-నైపుణ్యత చాటిన విద్యార్థులకు ట్రోఫీ, మెడల్స్, బెల్టులు అందజేత**



**సుల్తానాబాద్, జూన్ 07(నినాదం న్యూస్):** సమ్మర్ ఉచిత కరాటే శిబిరం సక్సెస్ అయింది. ఆదివారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గత నెల రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత వేసవి కరాటే శిబిరం లో నైపుణ్యత చాటిన విద్యార్థిని విద్యార్థుల కు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఆయిల రమేష్ మంద శ్రీనివాస్ గౌడ్ లు ట్రోఫీ, మె డల్స్, బెల్టులు ప్రధానం చేశారు. విజేతలుగా నిలి చిన విద్యార్థినీ, విద్యార్థులు హర్షవర్ధన్ గ్రీన్ బెల్ట్, అభినయ్ ఆరెంజ్ బెల్ట్, విగ్నేష్ ఆరెంజ్ బెల్ట్, సమన్వయ అరేంజ్ బెల్ట్, చరిష్మా ఎల్లో బెల్ట్, మేఘన ఎల్లో బెల్ట్, మీనాక్షి ఎల్లో బెల్ట్, సమక్షిత ఎల్లో బెల్ట్, మెడల్స్ తో పాటు సర్టిఫికెట్లు అందుకున్నారు. ఈ సందర్భంగా మంకీ ఫిస్ట్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ జి సతీష్ ను వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలకు వాకర్స్ అసోసియేషన్ అండ గా నిలుస్తుందని, కరాటే మాస్టర్ కొనియాడారు. అనంతరం విద్యార్థిని విద్యార్థుల కరాటే విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ఉపాధ్యక్షుడు చొప్పరి సుమన్, కోశాధికారి వేణు, సలహాదారులు రాజేంద్రప్రసాద్,పాత్రికేయులు కొ మురవెల్లి భాస్కర్,సాదులసుగుణాకర్తోపాటు నిట్టూరి శ్రీనివాస్, తిరుపతి, కోలిపాక రవీందర్ ,విజయ్ కుమార్, కొమురయ్య, బైరగోని ప్రభాకర్ గౌడ్, పరుశురాం, కామని శ్రీకాంత్, వెంకన్న, కాశీం , స్వా మి, రమణ,తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పదవతరగతి విద్యార్థులకు కందుల ఆధ్వర్యంలో ఘన సత్కారం




**గోదావరిఖని జూన్ 08 (నినాదం న్యూస్):** రామగుండం నియోజకవర్గం పరిధిలో పదవ తరగతి లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, మరియు స్కూల్ కరస్పాండెట్స్ కి రామగుండం బిజెపి ఇన్చార్జ్ కందుల సంధ్యారాణిఆధ్వర్యంలో ఘన సత్కారాలను ఏర్పాటు చేయుటకు ఆహ్వానం పలుకుతున్నారు....ఈ నెల 9న గోదావరిఖనిలోని బృందావన్ గార్డెన్లో ఈ మహోత్కర కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు...అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యార్థులచే సన్మాన కార్యక్రమాలు అలాగే అమ్మ ఇచ్చిన జీవం నాన్న ఇచ్చిన ధైర్యం గురువుల ఇచ్చిన జ్ఞానం నా ఈ విజయం.... అమ్మ నాన్నకు ప్రేమతో సత్కారం చేయడం కోసం ఈ బృహత్తర కార్యక్రమాన్ని కందుల సంధ్యారాణి ఏర్పాటు చేశారు.. గతంలో కూడా వీరు అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు సత్కార కార్యక్రమాలు చేసి పలువురి చే అభినందనలు అందుకున్నారు ఈసారి కూడా తల్లిదండ్రులకు గురువులకు చదివిన పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థులను సన్మానించడం ఆ చదువుల తల్లిని సన్మానించినట్లుగానే భావిస్తున్నామని కందుల సంధ్యారాణి అభిప్రాయపడుతున్నారు ఈ నెల 9న ఉదయం 10:00 గంటలకి బృందావర్ గార్డెన్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి పకడ్బందీగా ఏర్పాటు చేసినామని అన్నారు. ఈ నియోజకవర్గం పరిధిలోని అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థులందరూ తల్లిదండ్రులను తీసుకొని రావాలని ,వారికి సన్మానాలను సత్కారాలను అందింపచేయాలని సంధ్యారాణి కోరారు..

## పేదలకు అండగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**మంథని జూన్ 8(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్ర మల, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని మండలం దుబ్బపల్లి గ్రామానికి చెందిన నడిపెల్లి విమలాదవి అనారోగ్యంతో బాధపడుతుండగా వైద్య చికిత్సకు సంబంధించి75,000 వేలు ఎల్ ఓ సి మంజూరు చేయిం చారు. విమల దేవి నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందు తున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలు పగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తము వీరికి 75 వేల రూపాయలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్ప త్రి సహాయకులు ఆదివారం వారికి ఎల్ ఓ సి మంజూరు కాపీని హైదరా బాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజే శారు. ఎల్ఎసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

# సామాజిక సేవలో తనకు లేరు సాటి ఎవరు



**గోదావరిఖని జూన్ 08 (నినాదం న్యూస్):** బామ్లు నాయక్ తండాలో మానవత్వానికి నిదర్శనంగా మాజీ సర్పంచ్ రాజన్న గారు నిలుస్తున్నారు గ్రామంలో ఏ ఒక్క ఆడపిల్ల పెళ్లి జరిగిన 10,000/- రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది.ఈరోజు గట్టయ్య జ్యోతి ల మొదటి కుమార్తె లహరి వెడ్స్ మహేష్ వివాహానికి హాజరై వారికి కూడా 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దంపతులు లక్ష్మీ రాజు నాయక్ పెళ్లికూతురు తల్లిదండ్రులు %డ%సరిత, మంజుల గ్రామ పెద్దలుసారయ్య, జుమ్కీలాల్ మాజీ వార్డు సభ్యులు జైపాల్, గ్రామ యువకులు రవి తదితరులు పాల్గొనడం జరిగింది.

# చెన్నూర్‌లో కాంగ్రెస్ నాయకుల సంబరాలు



**చెన్నూర్ జూన్ 8 ( నినాదం న్యూస్ ):** చెన్నూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు అంబరాన్నంటాయి రాష్ట్ర మంత్రిగా నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట కాంగ్రెస్ శ్రేణులు బాణాసంచా కాల్చి సంబరా లు జరుపుకున్నారు మంత్రి వివేక్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి పథంలో నడుస్తుందని కార్యకర్తలు ఆశభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వివేక్ కు మంత్రి పదవి రావడం తో కార్యకర్తల్లో నూతనోత్తేజం సదరించుకుందని పేర్కొన్నారు వివేక్ కు మంత్రి పదవి వచ్చినందుకు రేవంత్ రెడ్డి సర్కార్ కు పార్టీ కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు..

## మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వివేక్ వెంకటస్వామి






**-చెన్నూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుంటుంది: డా.వివేక్**

**చెన్నూర్ జూన్ 8 (నినాదం న్యూస్):** చెన్నూర్ శాసనసభ సభ్యులు డా. వివేక్ వెంకట స్వామి తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి సామాజిక వర్గానికి చెందిన ప్రముఖ నాయకుడిగా ఆయనకు మంత్రిగా అవకాశం లభించడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.లిడా. వివేక్ 2009 నుండి 2014 వరకు పెద్దపల్లి పార్లమెంటు సభ్యులుగా ప్రజాసేవలో ముందుండి నడిచారు. అనంతరం 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చెన్నూర్ నియోజకవర్గం నుంచి గెలుపొందడంతో ప్రజల మద్దతును మరోసారి చాటించారు ప్రజా సమస్యలపై విశాల దృష్టితో, నిరంతరంగా పోరాడుతూ సామాజిక న్యాయానికి వేదికగా మారారు.ప్రమాణ స్వీకారానికి ముందు డా. వివేక్ తన తండ్రి శ్రీ జి.వెంకటస్వామి విగ్రహానికి పూలమాలవేసి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహానికి కూడా పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఇది ఆయనకు ప్రజా సేవపై ఉన్న గౌరవం, మూల్యాలు, మరియు ఆదర్శాల పట్ల ఉన్న నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన నేతగా ఆయనకు ఈ మంత్రి పదవి లభించడం రాష్ట్ర ప్రజాస్వామ్య వ్యవస్థకు గౌరవాన్ని తీసుకొచ్చిందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడు శ్రీ మహేశ్ కుమార్ గౌడ్, మరియు పలువురు ప్రముఖ నాయకులు డా. వివేక్ గారికి హార్దిక అభినందనలు తెలిపారు.డా. వివేక్ తన తండ్రి లిలిశ్రీ జి.వెంకటస్వామి అడుగుజాడల్లో నడుచుతూ ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పని చస్తామని తెలిపారు...

# చేప ప్రసాదం అంటే ఏమిటో తెలుసా..?

**-మొదట్లో ఎక్కడ పంపిణీ చేసేవారంటే..**



**హైదరాబాద్, నినాదం న్యూస్ :** మృగశిర కార్తె.. జ్యోతిశాస్త్రం ప్రకారం సూర్యుడు మృగశిర నక్షత్రంలోకి ప్రవేశించే సమయాన్నే మృగశిర కార్తె అంటారు. తెలుగు ప్రజలు ఈ రోజును ప్రత్యేకంగా జరుపుకుంటారు.ఈ కాలంలో వర్షాలు మొదలై, వాతావరణం చల్లబడుతుంది. రైతులు ఈ సమయంలో పొలాలు దున్ని, పంటలు వేయడం ప్రారంభిస్తారు. అయితే మృగశిర కార్తె అనగానే చాలా మందికి హైదరాబాద్‌లో బత్తిన వంశస్థులు పంపిణీ చేసే చేప ప్రసాదం గుర్తుకువస్తుంది. చేప ప్రసాదం తినడం వల్ల ఆస్తమా, ఉబ్బసం వంటి రోగాలు నయమవుతాయని గత కొన్నేళ్లుగా ప్రజలు నమ్ముతూ వస్తున్నారు. అంతేకాదు.. ప్రతి ఏటా చేప మందు కోసం వచ్చే రోగుల సంఖ్య కూడా పెరుగుతూ వస్తోంది. దీంతో జీహెచ్ఎంసీ, స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి ఏర్పాట్లు, సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయి. చేప మందు కోసం వచ్చే వారికి కావాల్సిన అల్పాహారం, భోజనం, తాగునీరు సమకూరుస్తున్నాయి. తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు వస్తారు. రవాణా సమస్యలు రాకుండా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తారు. రోగులకు ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటారు. చేప మందు పంపిణీకి ప్రత్యేక సిబ్బందిని నియమిస్తారు.

**ఇంతకీ ఈ చేప ప్రసాదం అంటే ఏంటో తెలుసా..?**

చేప ప్రసాదం అనేది ప్రత్యేకంగా తయారు చేయబడిన ఒక మందు. ఆస్తమా, ఉబ్బసం, దగ్గుదమ్ము వంటి శ్వాసకోశ సమస్యలకు బత్తిని సోదరులు ప్రత్యేకంగా తయారు చేసి, ఉచితంగా బాధితులకు పంపిణీ చేస్తారు. ఇందులో కొర్రమీను చేపలు, బెల్లం, మూలికలు ఉంటాయని సమాచారం. 170 ఏళ్ల నుంచి ఈ సంప్రదాయం కొనసాగుతోంది. కాగా, మృగశిర కార్తె సందర్భంగా హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఈ ఏడాది జూన్ 8, 9 తేదీల్లో ఉచితంగా పంపిణీ చేస్తారు.అయితే, గతంలో హైదరాబాద్‌లోని పాతబస్తీలో మొదట్లో ఈ చేప మందు పంపిణీ చేసేవారట. భద్రతా కారణాల వల్ల దీనిని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌కు మార్చారు. రోగులు ఒకటి రెండు రోజుల ముందుగానే గ్రౌండ్‌కు చేరుకుంటారు. అక్కడ స్టాల్స్‌లో కొర్రమీను చేప పిల్లలను విక్రయిస్తారు. చేప ప్రసాదం కోసం డబ్బులిచ్చి చేప పిల్లలను కొనుగోలు చేస్తే సరిపోతుంది. ఈ ప్రసాదం ఆస్తమా, శ్వాసకోశ సమస్యలకు ఉపశమనం కలిగిస్తుందని నమ్ముతారు.

# ప్రేమ్‌సాగర్ రావుకు మొండిచేయి



**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 8(నినాదం న్యూస్):** మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు తప్పకుండా మంత్రి పదవి వస్తుందని ఆశించారు. మొదటి నుంచి వచ్చిన ఊహాగానాల్లో ఆయన పేరు ప్రముఖంగా వినిపించింది. కాని చివరకు అనూహ్యంగా కాంగ్రెస్ అధిష్టానం మొండి చేయి చూపింది. మంత్రి వర్గంలో చోటు లేకపోవడంతో కార్యకర్తలు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. అధికారంలో లేకపోయిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆయన పార్టీకి అండగా ఉన్నాడు. 2023 ఏప్రిల్ 14న మంచిర్యాలలో ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చరిత్రలో తొలిసారి జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖార్గె నేతృత్వంలో జరిగిన బహిరంగ సభ సక్సెస్ అయింది. దీంతో ఒక్కసారిగా తెలంగాణాలో జోష్ పెరిగింది. ఈ సభ ద్వారానే తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని పలువురు నేతలు చెప్పుకొచ్చారు. ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు పని చేస్తున్న ఆయనకు మొండి చేయి చూపించడం దారుణం అని పలువురు వాపోయారు. ప్రేమ్ సాగర్ రావు ఇటీవల మంచిర్యాలలో జరిగిన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉండగానే బహిరంగా నే మంత్రి పదవి రాకపోతే సహించేది లేదని తేల్చి చెప్పాడు. పదేళ్ల పాటు పార్టీని కాపాడుకుంటే ఇదేనా తమకిచ్చే గౌరవం అంటూ అధిష్టానాన్ని ప్రశ్నించాడు. ఆయనకు మంత్రి పదవి రాకపోవడంతో ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ హైదారాబాద్ లోని నివాసంలో కలిసి బుజ్జగించే ప్రయత్నం చేశారు. భవిష్యత్తులో మంచి అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చినట్టు తెలుస్తుంది. ప్రేమ్ సాగర్ రావు మాత్రం మంత్రి పదవి రాకపోవడంతో ఆయన ఎం చేస్తాడో వేచి చూడాల్సిందే.

# గడ్డం వివేక్ వెంకటస్వామి అనే నేను

- మంత్రిగా వివేక్ ప్రమాణ స్వీకారం





**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 8(నినాదం న్యూస్):** తెలంగాణ వ్యాప్తంగా గత కొంత కాలంగా చర్చనీయాంశంగా మారిన కేబినెట్ విస్తరణకు తెరపడింది. సుదీర్ఘ నిరీక్షణ తర్వాత తెలంగాణ మంత్రి వర్గ విస్తరణకు కాంగ్రెస్ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మంత్రివర్గ విస్తరణ ఆదివారం జరిగింది సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ ముగ్గురికి ఛాన్స్ దక్కింది. కొత్త మంత్రులుగా మాల సామాజిక వర్గం నుంచి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, మాదిగ సామాజిక వర్గం నుంచి దర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్, ముదిరాజ్ నుంచి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిలకు మంత్రి పదవి లభించింది. రాజ్ భవన్లో ఆదివారం మధ్యాహ్నం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కొత్త మంత్రులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం చేసిన ముగ్గురు మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డి శు భాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు శాసనసభలో ఉప సభాపతి బాధ్యతలు డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ స్వీకరించారు. దీంతో డిప్యూటీ స్పీకర్ పదవి బాధ్యతలు ఇవ్వడం హాట్ టాపిక్ అవుతోంది.

**తెలంగాణ కోసం పోరాటం.. మంత్రిగా గౌరవం**

చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి లబించింది. తెలంగాణ ఉద్యమంలో కాంగ్రెస్ ఎంపీలతో కలిసి కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి స్వరాష్ట్ర సాధనకు కృషి చేశాడు. తండ్రి గడ్డం వెంకటస్వామి(కాకా) బాటలో రాజకీయాల్లోకి వచ్చిన తెలంగాణ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్నాడు.

**2009లో రాజకీయ ప్రస్థానం.**

ప్రముఖ కాంగ్రెస్ నేత మాజీ ఎంపీ గడ్డం వెంకటస్వామి కళావతి దంపతుల చిన్న కుమారుడు వివేక్ వెంకటస్వామి. హైదారాబాద్ పబ్లిక్ స్కూల్లో పాఠశాల విద్యను పూర్తి చేశాడు. ఉస్మానియా మెడికల్ కాలేజిలో ఎంబీబీఎస్ పూర్తి చేశాడు. కాకా వెంకటస్వామి వారసుడిగా 2009లో రాజకీయ ప్రస్థానం ప్రారంభించాడు. పెద్దపల్లి ఎంపీగా గెలుపొందాడు. తెలంగాణ కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చాడు. అప్పడి సీఎం కిరణ్ కుమార్ రెడ్డిని ఎదురించాడు. ధర్నాలు, రైలురోకోలో పాల్గొన్నారు. తెలంగాణ ఏర్పాటుకు అప్పటి ప్రభుత్వం విముఖత చూపడంతో టీఆర్ఎస్ లో చేరాడు. తెలంగాణ ప్రకటించడంతో 2014లో సొంత గూటికి చేరాడు. అనంతరం బీజేపీలో చేరినప్పటికీ 2023లో కాంగ్రెస్ పార్టీలోకి చేరాడు. 2023 లో చెన్నూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఘన విజయం సాదించాడు. లిరాజకీయాల్లో వారిది ప్రముఖ పాత్ర.. కేంద్ర రాష్ట్ర రాజకీయాల్లో గడ్డం వెంకటస్వామి (కాకా)కుటుంబం ప్రముఖ పాత్ర వహిస్తుంది. కేంద్ర రాష్ట్ర రాజకీయాల్లో తమకంటూ ప్రత్యేక స్థానం ఉంది. కేంద్ర మంత్రిగా గడ్డం వెంకటస్వామి పనిచేయగా, ప్రస్తుత బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ గతంలో కార్మిక శాఖ మంత్రిగా పనిచేశాడు. నేడు వివేక్ వెంకటస్వామి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. వివేక్ కుమారుడు గడ్డం వంశీకృష్ణ పెద్దపెల్లి ఎంపీగా ఉన్నారు. లిడ్యాన్స్ చేసిన ఎంపీ వంశీకృష్ణ చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో ఆయన కుమారుడు పెద్దపెల్లి ఎంపీ వంశీకృష్ణ హైదరాబాదులోని తన నివాసంలో కార్యకర్తలతో డ్యాన్స్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతుంది. అంతేగాక వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి రావడంతో పలువురు నివాసానికి వెళ్లి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



## కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను కలిసిన బీజేపీ నాయకులు



**జమ్మికుంట, జూన్ 8 (నినాదం న్యూస్) :** కేంద్ర హెూంమంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్‌ను ఆదివారం ఉదయం కరీంనగర్‌లోని ఆయన నివాసంలో ఇల్లందకుంట మండలం కనగర్తి గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి ఆధ్వర్యంలో బండి సంజయ్ కుమార్ ను కలిసి ఇల్లందకుంట మండల కేంద్రంలోని పరిస్థితులు కనగర్తి గ్రామంలో లోని పలు అంశాలపై చర్చించగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ బండి రాజు బూత్ అధ్యక్షులు ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి,బండి సాంబరాజు, మాడిజోడి రవీందర్,దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్లూరి ప్రస్థానం.. ఇంతింతై వటుడింతై

- మంత్రిగా ప్రమాణ స్వీకారం
- నూతన ఉత్సాహంతో పార్టీ శ్రేణులు
- సంబరాలు జరుపుకుంటున్న అభిమానులు





**ధర్మారం, జూన్8 (నినాదం న్యూస్) :** ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంలో పార్టీ శ్రేణులు అభిమానులతో మండలమంతా కోలాహలంగా తయారైంది. పార్టీ అధిష్టానం దృష్టిలో నమ్మినబంటుగా పార్టీకి అన్ని విధాల సేవ చేసుకుంటూ ఇటు పార్టీని కార్యకర్తలను కాపాడుకుంటూ అధికారంలో లేకున్నా పార్టీ కార్యకర్త లకు నియోజకవర్గంలో గాని మండలంలో గాని కాంగ్రెస్ పక్షాన పోరాడుతూ తనదంటూ ఒక శైలిని ఏర్పరచుకొని కార్యకర్తలు గాని పార్టీ గాని అన్యాయం జరిగినప్పుడు నేనున్నానంటూ భరోసా నింపుతూ, సమాజంలో జరుగుతున్న అక్రమాలపై ఎప్పటికప్పుడు నిలదీస్తూ ధర్నాలు రాస్తారోకాలు ఎన్నో రకాలైనటువంటి కేసులను కూడా ఎదుర్కొని ఈరోజు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడానికి రేవంత్ రెడ్డి అవకాశం కల్పించారు.

**రాజకీయ ప్రస్థానం..**

అడ్లూరికి చిన్ననాటి నుండి రాజకీయంపై ఎక్కువ మక్కువ ఉండేదని ఆయన గోదావరిఖని జూనియర్ కాలేజీలో1982 ఇంటర్ చదువుతున్న రోజుల్లో ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ గా ఆయన రాజకీయ ప్రస్థానం మొదలైంది. తర్వాత ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎన్ఎస్ఈఐ ప్రధాన కార్యదర్శిగా అలాగే ఆంధ్రప్రదేశ్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పార్టీకి సేవలు అందించారు. మొట్టమొదటిసారిగా 1999 లో ఎమ్మెల్యేగా పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయారు. తర్వాత ధర్మారం జడ్పీటిసి గా పోటీ చేసి గెలిచారు అనంతరం జడ్పీ చైర్మన్గా ఆయన పోటీలో నిలువగా అధిష్టానం మోహన్ను జడ్పీ చైర్మన్ చేశారు ఆయనకు నిరాశే ఎదురయింది. తర్వాత 2010 నుండి 12 వరకు జడ్పీ చైర్మన్గా ఆయన ఎన్నికయ్యారు. తెలంగాణ ఏర్పడక ముందు నుండి ఇదే నియోజకవర్గ నుండి ఎమ్మెల్యేగా2009,10,14, పోటీ చేస్తూ ఓడిపోయారు. 2018లో మాత్రం స్వల్ప ఓట్ల తేడాతో ఓడి 2023లో ఎమ్మెల్యేగా గెలిచి ఈరోజు మంత్రి పదవి చేజిక్కించుకున్నారు.

NINADAM CINEMA

## 'కించపరచడానికి ధైర్యం చేయనివాడు నిజాయితీగా ఉండలేడు



పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ మాజీ భార్య రేణు దేశాయ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అక్కర్లేదు. ఈ నటి సినిమాల్లో నటించే క్రమంలోనే పవన్ కల్యాణ్‌తో ప్రేమలో పడి.. పెద్దల సమక్షంలో వివాహం చేసుకున్నారు. వీరి ప్రేమకు చిహ్నంగా అకీరా నందన్, ఆద్య జన్మించారు. తర్వాత ఏమైందో తెలియదు కానీ.. పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ అండ్ రేణు దేశాయ్ విడిపోయారు. అయినప్పటికీ పిల్లల్ని తండ్రి దగ్గరకు పంపిస్తూ.. అకీరా, ఆద్యల బాధ్యతలు చూసుకుంటోంది. ఇక రేణు రేణు దేశాయ్ వివాహనంతరం సినిమాలకు దూరమైన విషయం తెలిసిందే. పవన్ కల్యాణ్ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పెళ్లైనాక సినిమాలకు దూరమైన రేణు దేశాయ్ మాస్ మహారాజా కీలక పాత్రలో నటించిన టైగర్ నాగేశ్వరరావు చిత్రంలో లవణం పాత్రలో నటించి మంచి గుర్తింపు సంపాదించుకుంది. చాలా ఏళ్ల గ్యాప్ తర్వాత ఈ మూవీలో నటించింది. ఇకపోతే రేణు దేశాయ్ తరచూ సోషల్ మీడియాలో ఏదో ఒక పోస్ట్‌తో నెటిజన్లను పలకరిస్తుంటుంది. చాలా వరకు అయితే జంతువులకు సంబంధించిన పోస్టులు పెడుతుంటుంది. రేణు దేశాయ్ జంతు ప్రియురాలు అన్న విషయం తెలిసిందే. అయితే తాజాగా ఈమె ఇన్‌స్టా స్టోరీలో థామస్ పైన్ రాసిన ఓ మాట పంచుకుంది. "నిజాయితీగా ఉండాలంటే, కొంతమందినినొప్పించడానికైనా సిద్ధంగా ఉండాలి. ఎవరినైనా నొప్పించడానికి భయపడేవాడు నిజాయితీగా ఉండలేడు.". అంటూ రేణు పంచుకుంది.

## పింక్ శారీలో అషిక రంగనాథ్ వయ్యారాలు



కన్నడ బ్యూటీ అషికా రంగనాథ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. నందమూరి కళ్యాణ్ రామ్ నటించిన 'అమిగోస్ సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది ఈ బ్యూటీ. తన ఫస్ట్ మూవీతోనే మంచి గుర్తింపు సంపాదించుకున్నది. అలాగే తన అందం, అభినయంతో ఆకట్టుకుంది. దీంతో వరుస ఆఫర్లు క్యూ కట్టాయి. అలా కింగ్ నాగార్జున సరసన 'నా సామి రంగా' చిత్రంలో నటించింది. ఈ మూవీలో ఈ భామ, యాక్టింగ్‌కి ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఇక రీసెంట్‌గా కన్నడ స్టార్ హీరో సిద్ధార్థ్ సరసన 'మిస్ యూ' మూవీలో నటించింది. అయితే ఈ చిత్రం కోలీవుడ్‌లో హిట్ టాక్ తెచ్చుకున్నప్పటికీ తెలుగులో మాత్రం డిజాస్టర్‌గానే మిగిలింది. ప్రస్తుతం ఈ బ్యూటీ మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 'విశ్వంభర' సినిమాలో నటిస్తోంది. ఇదిలా ఉంటే.. నిత్యం సోషల్ మీడియాలో తన గ్లామర్ డోస్‌తో అమాంతం కుర్రకారును రెచ్చగొతున్న అషికా తాజాగా తన ఇన్‌స్టా వేదికగా కొన్ని ఫొటోలు షేర్ చేసింది. అందులో పింక్ శారీలో వయ్యారాలు వలకబోస్తున్న ఫొటోస్ షేర్ చేసింది. స్లీవ్‌లెస్ బ్లౌజ్‌లో ఉన్న పిక్స్‌కు క్యూట్ స్టిల్స్ ఇచ్చింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇక వాటిని చూసిన మేడం సార్ మేడం అంతే అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

## అడ్డంగా దొరికిపోయిన నటి సమంత..



టాలీవుడ్ హీరోయిన్ సమంత దూసుకుపోతోంది. హీరోయిన్ గా అదే సమయంలో నిర్మాతగా కూడా రాణిస్తోంది హీరోయిన్ సమంత. అయితే ఈ నేపథ్యంలోనే హీరోయిన్ సమంత గురించి ఓ సంచలన విషయం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. రూమర్ బాయ్ ఫ్రెండ్ రాజ్ నిడిమోర్ తో కలిసి హీరోయిన్ సమంత దుబాయ్ కి వెళ్ళినట్లు సోషల్ మీడియాలో తెగ ప్రచారం జరుగుతోంది. తాజాగా హీరోయిన్ సమంత సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తుందని అంటున్నారు. బ్లాక్ స్పెట్స్ పెట్టుకొని... హీరోయిన్ సమంత ఓ పోస్టు పెట్టింది. అయితే ఆమె స్పెట్స్ లో ఓ మగ వ్యక్తి నీడ స్పష్టంగా కనిపిస్తోంది. అది కచ్చితంగా ఆ ఫోటో తీసిన వ్యక్తి నీడనే. అందులో ఎలాంటి డౌట్ లేదు. కానీ ఆ ఫోటో తీసింది మాత్రం ఆమె రూమర్ బాయ్ ఫ్రెండ్ రాజ్... అంటూ ప్రచారం చేస్తున్నారు. గత కొన్ని నెలలుగా ఈ ఇద్దరు... రిలేషన్ షిప్ లో ఉన్నట్లు ప్రచారం జోరు అందుకుంది. దీనికి తగ్గట్లుగానే సమంత ప్రత్యేకంగా శ్రీకాళహస్తిలో పూజలు చేయడం కూడా.. మనం చూసాం. అతనితో పెళ్లి కావడం కోసమే ప్రత్యేకంగా సమంత పూజలు చేసిందని ప్రచారం చేశారు. ఇక ఇప్పుడు రాజ్ తో సమంత దుబాయ్ కి వెళ్లినట్లు కూడా ప్రచారం చేస్తున్నారు. ఇందులో ఎంత మేరకు వాస్తవం ఉందో తెలియదు కానీ.. సోషల్ మీడియాలో కోడై కూస్తున్నారు.

## మతిపోగొడుతున్న టాలీవుడ్ హీరోయిన్..



'ఊహలు గుసగుసలాడే సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ రాశి ఖన్నా మనందరికి సుపరిచితమే. తన ఫస్ట్ మూవీతోనే ఈ బ్యూటీ యూత్ క్రష్‌గా మారిపోయింది. తన అందం, అభినయంతో కుర్రాళ్లను ఫిదా చేసింది. దీంతో ఈ భామకు వరుస ఆఫర్లు క్యూ కట్టాయి. అలా వరుస సినిమాల్లో నటించి మంచి పాపులారిటీ సంపాదించుకున్నది. ప్రజెంట్ ఈ అమ్మడు తెలుగులో స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ సరసన 'తెలుసు కదా' మూవీలో నటిస్తోంది. అలాగే బాలీవుడ్‌లోనూ వెబ్ సిరీస్, ఐటెం సాంగ్స్‌లో చిందులేస్తూ ఉంది. ఓ పక్క సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ మరో పక్క నిత్యం సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉంటూ తన గ్లామర్‌తో హీట్ పుట్టించడంతో పాటు ఫ్యాన్స్ ఫాలోయింగ్ కూడా పెంచుకుంటుంది. ఈ క్రమంలో ఈ భామ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా రాశి ఖన్నా తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా కొన్ని ఫొటోలు షేర్ చేసింది. అందులో బ్లాక్ కలర్ డ్రెస్సులో దర్శనమిచ్చింది. కళ్లకు కాటుక పెట్టుకోవడంతో ఈ ముద్దుగుమ్మ మరింత అందంగా కనిపించింది. అలాగే వైట్ తెర వెనుక నిలబడి ఫొటోస్‌కి స్టిల్స్ ఇచ్చింది. అంతేకాకుండా వాటికి.. 'బయట అంతా మంచు, లెక్కించదగ్గ చోటంతా నిప్పు' అనే క్యాప్షన్ జోడించింది. దీంతో ఈ ఫొటోలు కాస్తా నెట్టింట వైరల్‌గా మారాయి. ఇక వాటిని చూసిన నెటిజన్లు వావ్ సూపర్ ఉన్నావు అని కామెంట్స్ చేస్తున్నారు.


## శివుడే నాతో ఈ సినిమా చేపించాడు : మంచు విష్ణు



కన్నప్ప సినిమాను కన్నబిడ్డలా చూసుకున్నామని హీరో మంచు విష్ణు అన్నారు. ఎన్నో సంవత్సరాలు కన్నప్పను బిడ్డలాగా చూసుకున్నామని, ఇప్పుడు ప్రేక్షకుల ముందు పెడుతున్నామని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఆదరిస్తారని ఆశిస్తున్నామన్నారు. కన్నప్ప సినిమా ఈవెంట్‌లో మంచు విష్ణు మాట్లాడారు. ఈ సినిమా జర్నీ వ్యక్తిగతంగా తనను ఎంతగానో మార్చేసిందని అన్నారు. దాదాపు 50 సంవత్సరాల తరవాత తెలుగులో మళ్లీ కన్నప్ప సినిమాను చిత్రీకరించామని చెప్పారు. 50 ఏళ్ల తరవాత ఈ తరానికి కన్నప్ప కథ మళ్లీ చెప్పరా అని తనను శివుడు ఎన్నుకున్నాడని అనిపిస్తుందన్నారు. అంతే కాకుండా ఈ చిత్రాన్ని ప్రభాస్ తాను చెప్పినందుకు ఒప్పుకోలేదని, తన తండ్రి మోహన్ బాబు అడగటంతో ఒప్పుకున్నాడని చెప్పారు. మోహన్ బాబు అడిగిన వెంటనే ఆయన పెద్దరికానికి గౌరవం ఇచ్చి ఒప్పుకున్నారని అన్నారు. ఆ తరవాతనే తనను చూసి ఒప్పుకున్నాడని తెలిపారు.

## ఇండస్ట్రీలో పనిగంటలపై చర్చ..

### - రానా దగ్గుబాటి కీలకవ్యాఖ్యలు



ఇటీవల పని గంటలపై జరుగుతున్న చర్చలు చిత్ర పరిశ్రమకు కూడా వ్యాపించాయి. 'స్పిరిట్' సినిమా నుంచి దీపికా పదుకొణె వైదొలగడంతో ఈ విషయం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ నేపథ్యంలో నటుడు రానా దగ్గుబాటి తనదైన శైలిలో స్పందించారు. పని సంస్కృతి, ఆర్థిక పరిస్థితులపై చర్చలు అనవసరమని, నిరంతర సాధన, కృషే పని జీవితానికి నిజమైన విలువని అన్నారు. భారత్ ఇంకా అభివృద్ధి చెందుతున్న దేశమని, అధిక సామర్థ్యం, ఎక్కువ పని గంటలు దేశ అభివృద్ధికి అవసరమని పేర్కొన్నారు. సినీ పరిశ్రమలో పని గంటలు ప్రాజెక్ట్‌ను బట్టి మారతాయని రానా వివరించారు. "భారత్ అభివృద్ధి చెందుతున్న దేశం. తలసరి ఆదాయంలో మన ఆర్థిక వ్యవస్థ 186వ స్థానంలో ఉంది. తెలుగు సినీ పరిశ్రమ మద్రాసు నుంచి హైదరాబాద్‌కు మారినప్పుడు వందలమంది కుటుంబాలతో వలస వచ్చారు. నా దృష్టిలో అది కేవలం పని కాదు, జీవనశైలి. ప్రతి ప్రాజెక్ట్‌కు, దానిలో పనిచేసే వ్యక్తులను బట్టి పని గంటలు మారతాయి" అని అన్నారు. మహారాష్ట్రలో 12 గంటల షిఫ్ట్ విధానం, తెలుగు పరిశ్రమలో 8 గంటల షిఫ్ట్ సాధారణమన్నారు. అయితే షూటింగ్ షెడ్యూల్‌లు లొకేషన్, సెట్, స్టూడియో వంటి అంశాలపై ఆధారపడతాయని రానా వివరించారు. "మహారాష్ట్రలో ఉదయం 9 గంటలకు షూటింగ్ మొదలవగా, తెలుగులో 7 గంటలకే ప్రారంభమవుతుంది. సెట్ సన్నద్ధత, లొకేషన్ ఎంపిక వంటివి సులభమైనవి కావు. దేశంలో మంది రోజువారీ సంపాదన వంద రూపాయలే. ఈ విషయాలను సూక్ష్మంగా చూడాలి" అని ఆయన అన్నారు. నటులు సెట్‌లో ఎక్కువ సమయం గడపడానికి బలవంతంగా ఒత్తిడి ఉంటుందనే వాదనపై రానా స్పందిస్తూ.. "ఎవరూ బలవంతంగా ఉండమని చెప్పరు. సినిమా ఒక వృత్తి. ఒత్తిడి చేయడం జరగదు. ఇందులో పనిచేయాలనుకుంటే చేయొచ్చు. అది వ్యక్తిగత ఎంపిక. కొంతమంది నటులు 4 గంటలు మాత్రమే పనిచేస్తారు, అది వారి విధానం" అని పేర్కొన్నారు.

s Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741